RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 57, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 30 - మే - 2026 , వెల రూ.5/-







# యూనిఫైడ్ కార్డ్ రూపొందించాలి

# సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు...

## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

★ నిజమైన అర్హులకు పథకాలు మరింత ఖచ్చితంగా చేరుతాయి

★ ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డ్ ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలి

★ అన్ని శాఖల నుంచి లబ్దిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి

★ ప్రత్యేక యునిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచన




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. త్వరలోనే యూనిఫైడ్ కార్డ్ రూపొందించాలని నిర్ణయించింది. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డ్ ద్వారా స్పష్టంగా తెలిసేలా ఈ కార్డును రూపొందించాలి అని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ మిగతా 2 లో




## హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు... 'ఈగిల్ టీమ్' పేరిట విధులు

- తెలంగాణలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వ ఉద్యోగాలు
- హైడ్రా సంస్థలో... కబ్జాల తొలగింపు విధుల్లో నియామకం
- 'హైడ్రా ఈగిల్ టీమ్' పేరుతో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ
- ఈ ఉద్యోగం తమకు గౌరవం, ఆత్మవిశ్వాసం ఇచ్చిందని వెల్లడి
- వారి పనితీరుపై అధికారుల ప్రశంసలు

## ఇరాన్‌తో ఒప్పందంపై పురోగతి.. ఇంకా తుది దశకు చేరలేదన్న అమెరికా




ఇరాన్‌తో అణు ఒప్పందం ఇంకా కుదరలేదన్న జేడీ వాన్స్

చర్చల్లో పురోగతి ఉందని వ్యాఖ్య

కీలక అంశాలపై రెండు దేశాలు దగ్గరవుతున్నాయని వెల్లడి

యురేనియంపై ప్రతిష్టంభన కొనసాగుతోందన్న ఉపాధ్యక్షుడు



## కర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు... రాహుల్ గాంధీతో షర్మిల భేటీ

- భేటీలో షర్మిల భర్త అనిల్ కుమార్, కేసీ వేణుగోపాల్
- కర్ణాటక నుంచి రాజ్యసభ సీటు కోరుతున్నట్లు కథనాలు
- వైఎస్ఆర్టీపీని విలీనం చేసిన సమయంలో రాజ్యసభ హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్ఠానం

అమరావతి: కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. మిగతా 2 లో



## కాలుష్య రహిత గోదావరి పుష్కరాలపై ప్రణాళిక 262 పంచాయతీలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

గ్రామాల్లో మ్యాజిక్ డ్రెయిన్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మాణం

గోదావరి నదిలో కాలుష్య కారక వ్యర్థాల విడుదలను నిలువరించేందుకు నిరంతర పర్యవేక్షణా వ్యవస్థలు ఏర్పాటు చేయాలి

వీబీ జీ రాం జీ, స్వచ్ఛాంధ్ర, కాలుష్య నియంత్రణ మండలి నిధులను కూడా వినియోగించుకోవాలి

ప్రతి రోజూ గోదావరిలో గ్రామీణ ప్రాంతాల మురుగు 8.38 మిలియన్ లీటర్లు కలుస్తున్నట్లు గుర్తించారు

అమరావతి: గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల పరిధిలో పుష్కరాల నిర్వహణ నిమిత్తం 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు. పుష్కరాల నిర్వహణ నిమిత్తం ఆరు జిల్లాల మిగతా 2 లో

# తడిసిన ధాన్యం సహా ప్రతి గింజనూ కొంటాం

▶ వరి ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై మంత్రి మీడియా సమావేశం

- ప్రతిపక్షాలు కావాలనే విమర్శలు చేస్తున్నాయని మండిపాటు
- 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా
- ఇప్పటికే 62 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించినట్లు వెల్లడి
- ఇప్పటికే రూ.13,050 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్న మంత్రి




హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్ల అంశంపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయ విమర్శలు చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ ఏడాది తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలు కోసం చేస్తున్నంత ఖర్చు భారతదేశ చరిత్రలో ఏనాడూ ఏ ప్రభుత్వమూ చేయలేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే మిగతా 2 లో



## తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై సుప్రీంలో విచారణ

ఢిల్లీ: తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై అమీర్ అలీఖాన్, అజారుద్దీన్ దాఖలు చేసిన ఇంటర్‌లోకేటరీ అప్లికేషన్లపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. కేసు విచారణ జులై 22న చేపట్టనున్నట్టు ఇప్పటికే ప్రకటించామని ధర్మాసనం తెలిపింది. గత విచారణలో కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చారని అజారుద్దీన్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. గతంలో గవర్నర్ తనపేరు సూచించి.. తర్వాత నిర్ణయం మార్చుకున్నారని అమీర్ ఖాన్ తెలిపారు. మంత్రివర్గ నిర్ణయం ప్రకారం జరిగిన దానికి గవర్నర్ ఏం చేస్తారని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. ఇరువురి అప్లికేషన్లను ప్రధాన కేసుతోనే విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. రెండు అప్లికేషన్లపై ప్రతివాదులకు నోటీసులు జారీసిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ జులై 22కి వాయిదా వేసింది.

## నెరవేరిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని హామీ




### 3,532 కి.మీ.లతో దక్షిణ కోస్తా జోన్

అమరావతి: విశాఖపట్నం కేంద్రంగా రాష్ట్రంలో రైల్వే పరిధి అంతా కలిపి ఏర్పాటైన దక్షిణ కోస్తా జోన్.. 3,532 కిలోమీటర్ల మేర మిగతా 2 లో

## 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే శ్రేణులు సిద్ధం కావాలి

### గొడ్డలి పార్టీకి అధికారం పోయినా.. అహంకారం తగ్గలేదని ధ్వజం

★ పెన్నా, బనకచర్లతో గోదావరి-కావేరి అనుసంధానం



అమరావతి: 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గొడ్డలి పార్టీకి అధికారం పోయినా, ప్రతిపక్ష హోదా కూడా దక్కకపోయినా అహంకారం మాత్రం తగ్గలేదని దుయ్యబట్టారు. రాజకీయాల్లో అదొక విలువల్లేని పార్టీ అని ధ్వజమెత్తారు. 'గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్.. ఎన్డీయే ఎగైన్ అండ్ ఎగైన్' అంటూ కార్యకర్తలతో నినాదాలు చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి సంతకం డీఎస్సీపై చేశాం. వైకాపా నేతలు కోర్టులో పిటిషన్లు వేసినా అడ్డంకులు తొలగించుకుని ఉద్యోగాలిచ్చాం. ఏడాది తర్వాత ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అసాక్షి పేపర్‌లో ఏదో రాస్తారు. తర్వాత ఆ పార్టీ నాయకులు మాట్లాడతారు. లేని సమస్య సృష్టించాలని చూస్తున్నారు. వైకాపా నైజమే అంత. వాళ్లు కరడుగట్టిన నేరస్థులు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. మిగతా 2 లో

## ట్రబుల్ షూటర్ నుంచి కింగ్ మేకర్.. ఇప్పుడు కింగ్.. డీకే ప్రస్థానం ఇదే

దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ సీఎం పీఠం ఎక్కనున్న డీకే శివకుమార్

ఒప్పందంలో భాగంగా ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా

విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి రాష్ట్ర అత్యున్నత పదవికి డీకే

ఈడీ కేసు, జైలు జీవితం వంటి ఎన్నో సవాళ్లను అధిగమించిన నేత

కాంగ్రెస్ ట్రబుల్ షూటర్‌గా, కనకపుర బండగా పేరుపొందిన శివకుమార్

కర్ణాటక: నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం.. ఎన్నో ఆటుపోట్లు, మరెన్నో విజయాలు.. పార్టీకి ట్రబుల్ షూటర్‌గా, ప్రత్యర్థులకు 'కనకపుర బండ'గా పేరుపొందిన ఒక క్షేత్రస్థాయి నాయకుడు ఇప్పుడు రాష్ట్ర అత్యున్నత పీఠాన్ని అధిరోహించబోతున్నారు. ఆయనే కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) అధ్యక్షుడు, ప్రస్తుత ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్. ముందుగా కుదిరిన అధికార మార్పిడి ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయడంతో, కర్ణాటక నూతన సారథిగా మిగతా 2 లో




## హైదరాబాద్ ఒక టెక్ మెట్రోపాలిస్

### డిజిటల్ పవర్‌హౌస్‌గా తెలంగాణ

ప్రభుత్వం తీసుకుంటున్న విధానపరమైన నిర్ణయాలతో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి

ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సెంటర్లలో దేశంలోనే అగ్రగామి

అసోచామ్-పీడబ్ల్యూసీ నివేదికలో వెల్లడి




హైదరాబాద్: దేశాన్ని ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా ముందుకు నడిపించడంలో తెలంగాణ డిజిటల్ పవర్‌హౌస్‌గా మారిందని అసోచామ్-పీడబ్ల్యూసీ నివేదిక తెలిపింది. మిగతా 2 లో

## సంక్షేమ పథకాలకు కూడా డిజిటల్ కరెన్సీ... ఆర్బీఐ యోచన

డిజిటల్ కరెన్సీ వినియోగాన్ని విస్తృతం చేయాలనుకుంటోన్న ఆర్బీఐ




డిజిటల్ కరెన్సీ పైలట్ ప్రాజెక్టును మరింత విస్తరించాలని నిర్ణయం

వార్షిక నివేదికలో పొందుపరిచిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ఇరాన్‌తో ఒప్పందంపై పురోగతి..
# ఇంకా తుది దశకు చేరలేదన్న అమెరికా

ఢిల్లీ: ఇరాన్‌తో అణు కార్యక్రమంపై జరుపుతున్న చర్చల్లో పురోగతి కనిపిస్తోందని, అయితే ఇప్పటికీ తుది ఒప్పందం కుదరలేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పష్టం చేశారు. గురువారం (28న) వాషింగ్టన్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన, కీలక అంశాలపై ఇరు దేశాలు దగ్గరవుతున్నప్పటికీ, ఒక సమగ్ర ఒప్పందానికి 'ఇంకా చేరుకోలేదని' వ్యాఖ్యానించారు. ఇరాన్‌ను అణ్వాయుధాల తయారీ నుంచి నిరోధించే లక్ష్యంతో దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఇరాన్ వద్ద ఉన్న శుద్ధిచేసిన యురేనియం నిల్వలు, యురేనియం శుద్ధి కార్యకలాపాల పరిధి వంటి అంశాలపై ఇంకా ప్రతిష్టంభన కొనసాగుతోందని జేడీ వాన్స్ వివరించారు. ఈ వ్యాఖ్యలు, గత కొన్ని నెలలుగా అమెరికా–ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాన్ని సంపాదించకూడదనే కఠిన వైఖరిని ట్రంప్ ప్రభుత్వం అవలంబిస్తున్న విషయం తెలిసిందే. అయితే, మరోసారి సైనిక ఘర్షణలు తలెత్తకుండా దౌత్య మార్గాల్లోనే సమస్యను పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తోంది. దౌత్య మార్గాలు విఫలమైతే సైనిక చర్యకు కూడా అమెరికా సిద్ధంగా ఉందని, తమ బలగాలు 'లాక్డ్ అండ్ లోడెడ్'గా ఉన్నాయని జేడీ వాన్స్ గతంలో హెచ్చరించినప్పటికీ, యుద్ధాన్ని ఏ పక్షమూ కోరుకోవడం లేదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ నెల మధ్యలో కూడా ఆయన మాట్లాడుతూ, చర్చల్లో 'చాలా పురోగతి' సాధించామని, ఇరు దేశాలు ఒక అవగాహనకు రావడానికి సుముఖంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇరాన్ అణు కార్యక్రమానికి కచ్చితమైన పరిమితులు విధించడం, యురేనియం నిల్వలను తగ్గించడం, శుద్ధి స్థాయిలపై పారదర్శకమైన నియంత్రణ తీసుకురావడం వంటి అంశాలపై చర్చలు కేంద్రీకృతమయ్యాయి. దౌత్య ప్రయత్నాలు విఫలమైతే ఇరాన్ అణు సామర్థ్యాలను గణనీయంగా దెబ్బతీసే శక్తి అమెరికాకు ఉందని, కానీ చర్చల ద్వారా పరిష్కారానికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని వాన్స్ తెలిపారు. మధ్యప్రాచ్యంలో స్థిరత్వాన్ని నెలకొల్పే విస్తృత ప్రయత్నాల్లో భాగంగా ఈ చర్చలు జరుగుతున్నాయి. తక్షణమే ఒప్పందంపై ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికీ, ఇరుపక్షాలు తమ మధ్య ఉన్న భేదాభిప్రాయాలను తగ్గించుకుంటున్నాయని అధికారులు సూచిస్తున్నారు.

## హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు...
## 'ఈగిల్ టీమ్' పేరిట విధులు

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఓ వినూత్న నిర్ణయం, సమాజంలో మార్పునకు నాంది పలుకుతోంది. హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు కల్పించి, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపింది. ఈ చొరవ ద్వారా వారికి గౌరవప్రదమైన జీవనోపాధిని అందించి, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగస్వాములను చేసింది. ఈ బృందంలో 11 మంది ట్రాన్స్ మహిళలు, ఐదుగురు ట్రాన్స్ పురుషులు ఉన్నారు. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో చెరువులు, ప్రభుత్వ భూములపై అక్రమ కట్టడాలను తొలగించడంలో వీరు చురుగ్గా పాల్గొంటున్నారు. కబ్జాదారులు ఎంతటి పలుకుబడి ఉన్నవారైనా భయపడకుండా, నిర్భయంగా తమ విధులను నిర్వర్తిస్తున్నారు. వీరిని 'హైడ్రా ఈగిల్ టీమ్'గా పిలుస్తున్నారు. ఈ ఉద్యోగం తమకు కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, జీవితానికి కొత్త గుర్తింపును, ఆత్మగౌరవాన్ని ఇచ్చిందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా యూనిఫాం ధరించి విధులకు హాజరవడం తమకు ఎంతో గర్వకారణమని చెబుతున్నారు. ఇటీవల సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్‌లో 862 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని, మాదాపూర్‌లోని ఎదులకుంట చెరువును కబ్జాదారుల బారి నుంచి కాపాడటంలో ఈ బృందం కీలక పాత్ర పోషించింది. కబ్జాల తొలగింపు సమయంలో ప్రజలకు నచ్చజెప్పడం, మహిళలతో మాట్లాడి ఉద్రిక్తతలు తగ్గించడం, అధికారులు–ప్రజల మధ్య సమన్వయం చేయడంలో వీరు అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని హైడ్రా అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని ప్రశంసించారు. "గతంలో బతుకుదెరువు కోసం అడుక్కునేవాళ్లం. ఎక్కడికి వెళ్లినా హేళన చేసేవారు. పని అడిగితే ముఖం మీదే లేదనేవారు. కానీ, ఇప్పుడు యూనిఫాంలో విధులకు వెళుతుంటే అందరూ మర్యాదగా మాట్లాడుతున్నారు" అని తాన్వి రాయ్ ఆనందంగా చెప్పారు. "అవకాశం ఇస్తే ట్రాన్స్‌జెండర్లు ఏ రంగంలోనైనా రాణించగలరు. హైడ్రాలో మా విధులే దీనికి నిదర్శనం. ఇక్కడ అధికారులు, ఇతర సిబ్బంది మమ్మల్ని సమానంగా చూస్తారు" అని గాయత్రి తెలిపారు. ఈ ఉద్యోగం వల్ల వీరు ఇప్పుడు ఆర్థికంగా స్థిరపడి, తమ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా 'మేము కూడా సమాజానికి సేవ చేయగలం' అనే ఆత్మవిశ్వాసం వారిలో వెల్లివిరుస్తోంది.

## హర్మూజ్ వద్ద టోల్ వసూలుపై..
# ఒమన్‌కు అమెరికా హెచ్చరికలు

ఢిల్లీ: మిత్రదేశమైన ఒమన్ కు అమెరికా గట్టి హెచ్చరికలు చేసింది. ఇరాన్‌తో కలిసి హర్మూజ్ జలసంధి వద్ద నౌకల నుంచి టోల్ వసూలు చేస్తే.. సహించేది లేదని తేల్చి చెప్పింది. ఒకవేళ అలాంటి చర్యలకు దిగితే.. తమ ఆంక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. హర్మూజ్ వద్ద టోల్ వసూలు చేసే విధానాన్ని అమెరికా ఎప్పటికీ సహించదని బెసెంట్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఒమన్ ఇరాన్‌తో కలిసి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఇలాంటి చర్యలకు దిగితే.. అమెరికా ఆర్థిక మంత్రిత్వశాఖ వారిని లక్ష్యంగా చేసుకుని ఆంక్షలు విధిస్తుందన్నారు. ఈ హెచ్చరికల అనంతరం.. టోల్ వసూలు చేసే ప్రణాళిక ఏదీ తమకు లేదని ఒమన్ నుంచి స్పష్టమైన హామీ వచ్చినట్లు బెసెంట్ తెలిపారు. ఒమన్ రాయబారితో తాను ఫోన్‌లో మాట్లాడానని ఆయన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సుంకం విధించే అంశంపై ఎలాంటి ప్రణాళికలు లేవని ఆయన తనతో చెప్పారన్నారు. ఇరుదేశాల మధ్య ఎన్నోఏళ్లుగా ఉన్న సత్సంబంధాలు.. అలాగే కొనసాగించాలని వారు కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

ఇరాన్‌తో డీల్‌కి సిద్ధం..

యుద్ధం ముగించే విషయంపై అమెరికా– ఇరాన్‌లు ఒక ఒప్పందానికి చేరువలో ఉన్నాయని స్కాట్ బెసెంట్ తెలిపారు. అయితే, ట్రంప్ ఇంకా దీనిపై సంతకం చేయలేదని తెలిపారు. హర్మూజ్‌లో స్వేచ్ఛా వాణిజ్యం కొనసాగించడం, ఇరాన్ తన వద్ద ఉన్న యురేనియం నిల్వలను అప్పగించడం, అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదనే ట్రంప్ డిమాండ్లను టెహ్రాన్ అంగీకరిస్తే.. ఒప్పందం సాధ్యమవుతుందన్నారు. ఇది పూర్తిగా అధ్యక్షుడి చేతుల్లోనే ఉందన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాలో ఇబ్బందులపై ఆర్థిక మంత్రి మాట్లాడారు. మే నెలలో చమురు ధరలు 10 శాతం తగ్గాయన్నారు. హర్మూజ్ వద్ద 2వేల నౌకలు నిలిచిపోయినట్లు వెల్లడించారు. ఉద్రిక్తతలు తగ్గిన తర్వాత.. చమురు ధరలు సాధారణ స్థితికి వస్తాయన్నారు. ఇక, ఇరాన్‌తో ఒక ఒప్పందానికి దగ్గరగా ఉన్నామని.. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా పేర్కొన్నారు. అయితే, ఇందులో కొన్ని చిక్కుముడులు ఇంకా అలాగే ఉన్నాయన్నారు. వాటిపై కూడా చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. త్వరలోనే ఇందులో పురోగతి సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సంక్షేమ పథకాలకు కూడా డిజిటల్ కరెన్సీ... ఆర్బీఐ యోచన

ఢిల్లీ: డిజిటల్ కరెన్సీని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రిటైల్ రంగానికి కూడా విస్తరించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) యోచిస్తోంది. డిజిటల్ కరెన్సీ వినియోగాన్ని విస్తృతం చేయనున్నట్లు ఆర్బీఐ తన వార్షిక నివేదికలో పొందుపరిచింది. ఈ క్రమంలో డిజిటల్ కరెన్సీ పైలట్ ప్రాజెక్టును మరింత విస్తరించనుంది. 2025–26 ఆర్థిక సంవత్సరాలలో గుజరాత్, పుదుచ్చేరి, చండీగఢ్‌లలో నగదు బదిలీ పథకాల కింద డిజిటల్ కరెన్సీని ప్రయోగాత్మకంగా పరిశీలించినట్లు ఆర్బీఐ తెలిపింది. రేషన్ లబ్ధిదారులకు కూడా ఆహార సబ్సిడీని సీబీడీసీ ద్వారా అందించారు. లబ్ధిదారులకు అందిన నిధులను రేషన్ షాపులు, ఎంపిక చేసిన వ్యాపారుల వద్ద వస్తువుల కొనుగోలుకు మాత్రమే ఉపయోగించేలా చూశారు. దీనిని మరింత విస్తరించాలని ఆర్బీఐ భావిస్తోంది. ఇకముందు సీబీడీసీ పైలట్ ప్రాజెక్టులో మరింత మందిని భాగస్వాములుగా చేయాలని భావిస్తున్నట్లు ఆర్బీఐ తన నివేదికలో పేర్కొంది.

## తడిసిన ధాన్యం సహా
# ప్రతి గింజనూ కొంటాం

హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్ల అంశంపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయ విమర్శలు చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ ఏడాది తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలు కోసం చేస్తున్నంత ఖర్చు భారతదేశ చరిత్రలో ఏనాడూ ఏ ప్రభుత్వమూ చేయలేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే అంగీకరించిందని గుర్తు చేశారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా వరి కొనుగోళ్లు జరపడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని మంత్రి వెల్లడించారు.

చివరి గింజ వరకు కొంటాం

రైతులను ఆదుకుంటామంటూ బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో నాటకీయ నిరసనలు చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల విధానం ప్రకారమే తాము ధాన్యాన్ని సేకరిస్తున్నామని, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ యాసంగి సీజన్ పంటలో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండిందని, అందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఇందులో కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని ముందే చెప్పిందని వెల్లడించారు. మిగిలిన అదనపు ధాన్యాన్ని రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వమే అప్పు చేసి మరి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు.

తడిసిన ధాన్యం కూడా కొనుగోలు

ఈ యాసంగి పంటలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు మంత్రి తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, అక్కడ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఇప్పటికే రూ.13,050 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

రవాణా కోసం ప్రత్యేక చర్యలు

ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇసుక లారీలను, అలాగే ఇతర ఫ్యాక్టరీల్లో నడిచే భారీ వాహనాలను కూడా ధాన్యం సేకరణకు ఉపయోగించాలని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఇందుకోసం వాహనాలను కేటాయించాలని ఆయా యాజమాన్యాలను కోరినట్లు తెలిపారు. అయితే, ప్రస్తుతం హమాలీల కొరత కొంత వేధిస్తోందని, బీహార్, బెంగాల్ రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికులపైనే ఇందుకు ఎక్కువగా ఆధారపడాల్సి వస్తోందని మంత్రి వివరించారు. ఈ ఇబ్బందులను కూడా అధిగమించి కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే
# శ్రేణులు సిద్ధం కావాలి

మొదటి పేజి తరువాయి

అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక 16 వేల ఉద్యోగాలుఇస్తే సంతోషించాల్సింది పోయి కుట్రలు చేస్తున్నారు. సాక్ష్యాలుంటే ఇవ్వండి.. చర్యలు తీసుకుంటాం. తప్పుడు ప్రచారాలు చేసే వైకాపా నేతల్ని నడిరోడ్డులో నిలబెడతా. ప్రవర్తనే కార్యకర్తలు, నేతలు, పార్టీకి శ్రీరామరక్ష. డబ్బు కావాలంటే మళ్లీ సంపాదించుకోవచ్చు. ప్రవర్తన దెబ్బతింటేమరక పడుతుంది. అలాంటివి అంటనీయొద్దు. రాజకీయ నాయకుడికి భావోద్వేగాలను నియంత్రించుకునే ఓపిక ముఖ్యం. నోరు జారితే శాశ్వతంగా గుర్తుంటుంది. పర్చూరులో ఒక నాయకుడు తన ఆస్తిని అమ్మి ఎస్సీ వ్యక్తిని సర్పంచిగా గెలిపించారు. కార్యకర్తలకు నీతి, నిజాయతీగా డబ్బు సంపాదించే మార్గం చూపాలి. అందుకే ఐఎస్‌బీని కన్సల్టెంట్‌గా నియమించాం. 2029 ఎన్నికల్లో మహిళలకు తెదేపా తరఫున 33% టికెట్లిస్తామని కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ చెప్పారు. నాకేం అభ్యంతరం లేదు. ఎన్నికల్లో పోటీకి ఆడబిడ్డలు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి. మహిళా రిజర్వేషన్ కోసం పోరాడతాం.. ప్రధాని మోదీ కూడా మహిళా రిజర్వేషన్లపై స్పష్టంగా ఉన్నారు. ఒకవేళ వీలు కాకుంటే తెదేపా తరఫున అమలు చేస్తాం.

పార్టీ నేతలు, కార్యకర్తలందరూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి. 2029 ఎన్నికలకూ ఇప్పటి నుంచే సిద్ధం కావాలి. 2024 ఎన్నికల్లో మాదిరిగానే భేషజాలు లేకుండా పనిచేయాలి. అన్ని ఎన్నికల్లోనూ మళ్లీ మళ్లీ మనమే గెలవాలి. జీవితాంతం ప్రజాసేవలో కొనసాగాలనే ఆలోచన ప్రజాప్రతినిధులకు ఉండాలి. ఎన్నికలెప్పుడో వస్తాయి.. అప్పుడు సరిచేసుకుంటామంటే చేయిదాటిపోతుంది. ఎన్డీయే పార్టీలతో సఖ్యతగా ఉండాలి. ఎన్నికలప్పుడు కలిసొస్తారులే అనుకుంటే సరికాదు. మీ ప్రాంతాల్లో ప్రజామోదం పొందండి.. పార్టీ మిమ్మల్ని అన్ని విధాలా గౌరవిస్తుంది. సూపర్‌సిక్స్, బాబు ష్యూరిటీ– భవిష్యత్తు గ్యారంటీపై గతంలో బ్రహ్మాండంగా ప్రచారం చేశారు. ఓట్లు వేయించారు. ఇప్పుడు వారందరికీ ప్రభుత్వం లబ్ధి కల్పిస్తోంది. దాన్ని ప్రజలకు వివరించే బాధ్యత కార్యకర్తలే తీసుకోవాలి. పథకాలు, పనులు సరిగా అమలవుతున్నాయో లేదో కూడా మీరే చూడాలి.

1,875 క్లస్టర్లలో.. 12 దేశాల్లో 18 కేంద్రాల్లో వర్చువల్ మహానాడు ఒక పెద్ద ప్రయోగం. లక్షల మంది హాజరైన వర్చువల్ మహానాడు చరిత్ర సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పార్టీలకు రోల్‌మోడల్‌గా నిలిచింది.

పెన్నా, బనకచర్లతో గోదావరి– కావేరి అనుసంధానం

పెన్నా, బనకచర్ల ద్వారా గోదావరి– కావేరి నదుల అనుసంధానంపై కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఇది సాకారమైతే రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. సీఎం అంటే కామన్ మ్యాన్.. సాధారణ ప్రజలకు ఎంత అందుబాటులో ఉంటే పేదలకు అంత న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రగతి అనేది ఐచ్ఛికం కాదు తప్పనిసరి అని, ప్రగతి లేకుంటే సుస్థిరత ఉండదని స్పష్టం చేశారు.

## కర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు...
# రాహుల్ గాంధీతో షర్మిల భేటీ

అమరావతి: కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. కర్ణాటకలో త్వరలో రాజ్యసభ ఎన్నికలు ఉన్నాయి. ఇలాంటి సమయంలో ఆమె పార్టీ అగ్రనాయకుడితో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీలో జరిగిన ఈ భేటీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉన్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సీటును షర్మిల కోరుతున్నట్లు మీడియాలో ప్రచారం సాగుతోంది. వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన సమయంలో షర్మిలకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రాజ్యసభ సీటును హామీ ఇచ్చిందని తెలుస్తోంది. ఇప్పుడు కర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో, ఏపీలో పార్టీని బలోపేతం చేయడానికి, రాజ్యసభలో కాంగ్రెస్ తరఫున ఏపీ గొంతును వినిపించడానికి తనకు రాజ్యసభ సీటును ఇవ్వాలని ఆమె కోరుతున్నారని తెలుస్తోంది. రాహుల్ గాంధీతో భేటీ అనంతరం షర్మిల కారులో వెళుతుండగా మీడియా పలకరించింది. ఈ సమావేశంలో ఎప్పటిలా సాధారణ సమీక్ష జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఏపీ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు చెప్పారు. రాహుల్ గాంధీతో భేటీలో షర్మిలతో పాటు ఆమె భర్త అనిల్ కుమార్ కూడా పాల్గొన్నారు.

# నెరవేరిన ఆంధ్రప్రదేశ్
# పునర్విభజన చట్టంలోని హామీ

మొదటి పేజి తరువాయి

3,532 కిలోమీటర్ల మేర ఉండనుంది. దీనిని రూట్ కిలోమీటర్లుగా పేర్కొంటారు. ఇక డబుల్‌లైన్, ట్రిబుల్ లైన్ తదితరాలు అన్నీ కలిపితే ట్రాక్ 6,454 కి.మీ. మేర ఉంటుంది. కొత్త జోన్‌లో అధికారిక కార్యకలాపాలు జూన్ ఒకటి నుంచి మొదలుకానుండగా, దీనికి సంబంధించి రైల్వే అధికారులు ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు. సరిహద్దులు, ఉద్యోగులు, స్టేషన్లు.. తదితరాలన్నింటినీ ఖరారు చేస్తున్నారు. కొత్త జోన్ మ్యాప్ రూపకల్పన కూడా తుది దశలో ఉంది. ఇప్పటి వరకు దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఉన్న విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు ఈ కొత్త జోన్‌లోకి వస్తాయి. తూర్పుకోస్తా రైల్వే జోన్‌లో వాల్తేరు డివిజన్ ఉండగా, దీని స్థానంలో కొత్తగా విశాఖపట్నం డివిజన్ ఏర్పాటు చేశారు. ఇది కూడా కొత్త జోన్‌లోకి వస్తుంది. దీంతో మొత్తం నాలుగు డివిజన్లతో దక్షిణ కోస్తా జోన్ ఉంటుంది.

మొత్తం 385 స్టేషన్లు ఈ జోన్‌లోకి వస్తాయి. నాలుగు డివిజన్లలో కలిపి 62 వేల మంది ఉద్యోగులు కొత్త జోన్‌లో పనిచేస్తారు. వీరే కాకుండా.. జోన్ ప్రధాన కార్యాలయం ఉండే విశాఖలో 128 మంది గెజిటెడ్ అధికారులు, 1,100 మంది నాన్‌గెజిటెడ్ అధికారులు ఉంటారు. రూ.15,500 కోట్ల ఆదాయం. ఈ జోన్ పరిధిలో ఏటా 100 మిలియన్ టన్నుల సరకు రవాణా జరగనుంది. రాష్ట్రంలో ఉన్న పోర్టులు, పరిశ్రమల ద్వారా సరకు రవాణా మరింత పెరిగే అవకాశం ఉంటుంది. సరకు రవాణా, ప్రయాణికుల ద్వారా ఏటా రూ.15,500 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా.

జూన్ ఒకటి నుంచి ఏం జరుగుతుంది..

దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుపై ఈ నెల 5న రైల్వేశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. జూన్ ఒకటి నుంచి జోన్ ప్రారంభమవుతుందని అందులో పేర్కొంది. గత ఏడాది అక్టోబరులో విశాఖలోని వీఎంఆర్‌డీఏ డెక్ భవనాన్ని జోన్ తాత్కాలిక కార్యాలయానికి కేటాయించారు. జోనల్ మేనేజర్, కొందరు ఉన్నతాధికారులను నియమించారు. దీంతో గత ఏడాది డిసెంబరు నుంచి అనధికారికంగా కార్యకలాపాలు మొదలయ్యాయి. జూన్ ఒకటి నుంచి కొత్త జోన్ కార్యకలాపాలు అధికారికంగా ఆరంభం కానున్నాయి. ఇప్పటివరకు విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్ రైల్వే మేనేజర్లు (డీఆర్‌ఎంలు) సికింద్రాబాద్‌లో ఉండే దక్షిణ మధ్య రైల్వే జీఎంకు నిత్యం రిపోర్ట్ చేస్తున్నారు. వాల్తేరు డీఆర్‌ఎం భువనేశ్వర్‌లో ఉండే తూర్పుకోస్తా రైల్వే జీఎంకు రిపోర్ట్ చేస్తున్నారు. జూన్ ఒకటి నుంచి విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, విశాఖపట్నం డీఆర్‌ఎంలు.. విశాఖలో ఉండే దక్షిణ కోస్తా జీఎంకు నిత్యం రిపోర్ట్ చేస్తారు. నాలుగు డివిజన్లలో జరిగే భద్రతాపరమైన పనులు, రైళ్ల రాకపోకలు, ఆలస్యంగా నడిచే రైళ్ల వివరాలు.. తదితరాలన్నీ కొత్త జీఎంకు తెలియజేస్తారు. ఈ నాలుగు డివిజన్లకు సంబంధించిన నిర్ణయాలన్నీ దక్షిణ కోస్తా జోన్ జీఎం ఆదేశానుసారం అమలు చేయనున్నారు.

# హైదరాబాద్ ఒక టెక్ మెట్రోపాలిస్

ఏఐ, క్లౌడ్‌కంప్యూటింగ్, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్రం గణనీయంగా ముందుకు వెళ్తోందని పేర్కొంది. హైదరాబాద్ ఒక టెక్ మెట్రోపాలిస్‌గా మారిందని.. హైటెక్‌సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ ప్రాంతాలు అగ్రశ్రేణి ప్రతిభను ఆకర్షించే ప్రపంచస్థాయి వసతులతో కూడిన క్యాంపస్‌లుగా మారాయని తెలిపింది. ప్రభుత్వం తీసుకుంటున్న విధానపరమైన నిర్ణయాలతో భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వివరించింది. తెలంగాణ డేటాసెంటర్లు, ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ రంగాలు దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తున్న విధానంపై అసోచామ్, పీడబ్ల్యూసీ సంయుక్తంగా నివేదిక విడుదల చేశాయి. ప్రత్యేక ఏఐ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి పరిశ్రమలతో ఒప్పందం చేసుకోవాలని, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని ఈ నివేదిక సూచించింది.

ముఖ్యాంశాలు, సూచనలు.. ఐటీ కారిడార్‌లో పెద్దఎత్తున డేటా సెంటర్లతో పురపాలక ఆదాయం 15% పెరిగింది. విదేశీ పెట్టుబడులు ఆర్థిక స్థిరత్వాన్ని పెంచాయి. భూమి కేటాయింపులు, సబ్సిడీల కన్నా వీటి ఏర్పాటుతో దీర్ఘకాలిక ఆర్థిక లాభాలు ఎక్కువ. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాలతో హైదరాబాద్ దేశంలోనే అత్యంత ముఖ్యమైన ఐటీ హబ్‌లలో ఒకటిగా నిలిచింది. పరిశ్రమలకు 24 గంటల నిరంతర విద్యుత్తు సానుకూలాంశం. రాష్ట్రం అగ్రశ్రేణి విద్యాసంస్థల కేంద్రంగా ఉంది. యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ, ఏఐకేఏఎం, గ్లోబల్ ఏఐ ఇన్నోవేషన్ హబ్ సంస్థలు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా ఇంజినీరింగ్, భవిష్యత్తు సాంకేతికలకు అనుగుణంగా నిపుణులను తీర్చిదిద్దుతున్నాయి. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ వంటి ద్వితీయ, తృతీయశ్రేణి నగరాలకు ఐటీ విప్లవాన్ని విస్తరించడంతో రాజధాని వెలుపలా ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. 2023–24తో పోలిస్తే ఐటీ ఎగుమతులు 16.6% వృద్ధితో 2024–25 నాటికి రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఐటీ ఉద్యోగుల సంఖ్య 9.39 లక్షలకు చేరింది. హైదరాబాద్ 1,500 కన్నా ఎక్కువ ఐటీ, ఐటీఈఎస్ కంపెనీలకు కేంద్రంగా ఉంది. దేశవ్యాప్తంగా జీసీసీల్లో 20 శాతానికి పైగా ఇక్కడే ఉన్నాయి. రెండేళ్లలో తెలంగాణ వివిధ రంగాల్లో పెట్టుబడులను, ప్రధాన జీసీసీలను ఆకర్షించింది. గత ఏడాది అక్టోబరు నాటికి కొత్తగా 40 జీసీసీలు హైదరాబాద్‌కి వచ్చాయి. ఇది దేశంలోనే అత్యధికం.

మూడంచెల వ్యూహం.. 2025–26: ఐటీ, డేటాసెంటర్ పెట్టుబడుల్లో వేగం పెంచేందుకు అనుమతులు, భూకేటాయింపు ప్రక్రియ వేగం చేయాలి. పరిశ్రమల భాగస్వామ్యంతో క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ ఇన్‌ఫ్రాలో యువతకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. 2027–28: ట్రాన్స్‌మిషన్ నష్టాలు, భూసేకరణ వ్యయం తగ్గించేందుకు మాడ్యులర్ డేటా సెంటర్లు నిర్మించాలి. 2029–30: ఏఐ పరిశోధనలను వాణిజ్య కార్యకలాపాల్లోకి తీసుకువచ్చేందుకు టీహబ్ వంటి కేంద్రాలను విస్తరించడం ద్వారా స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య సహకారం పెంచాలి. ఏకీకృత జాతీయ విధానం ద్వారా విద్యుత్తు, టెలికాం, పర్యావరణం, మున్సిపల్ అనుమతులు ఒకేచోట అందించాలి.

## యూనిఫైడ్ కార్డ్ రూపొందించాలి
# సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు...

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో ఉండేలా 'సమగ్ర సంక్షేమ కార్డును (యూనిఫైడ్ కార్డ్ ) రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డ్ ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని... అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితర ఉన్నతాధికారుల సమీక్షలో సీఎం ఈ విషయాన్ని ప్రత్యేకంగా చర్చించారు.సమగ్ర సంక్షేమ కార్డ్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకేచోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. నిజమైన అర్హులకు పథకాలు మరింత ఖచ్చితంగా చేరుతాయన్నారు. అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

ప్రత్యేక యునిక్ ఐడెంటీటీ నంబర్ ఇచ్చేలా ఆలోచన

'ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ ప్రభుత్వ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు. ఈ కార్డ్‌లో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, ఇన్సూరెన్స్ పథకాలు, ప్రభుత్వం తీసుకువస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానించాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ట్రబుల్ షూటర్ నుంచి కింగ్ మేకర్..
# ఇప్పుడు కింగ్.. డీకే ప్రస్థానం ఇదే

మొదటి పేజి తరువాయి

కర్ణాటక నూతన సారథిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. 28న (గురువారం) ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కార్యాలయానికి సమర్పించారు. దీంతో డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధమైంది. అయితే ఈ స్థాయికి చేరడానికి ఆయన ప్రయాణం పూలపాన్పు కాదు. 1980లలో విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన శివకుమార్, 1989లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా, ఇప్పటివరకు ఎనిమిదిసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై 'అపజయం ఎరుగని నేత'గా తన పట్టు నిలుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి కష్టకాలం వచ్చిన ప్రతీసారీ డీకే శివకుమార్ ముందుండి సమస్యలను పరిష్కరించేవారు. అందుకే ఆయనకు పార్టీలో 'ట్రబుల్ షూటర్' అనే పేరు స్థిరపడింది. అయితే, ఆయన రాజకీయ జీవితంలో అత్యంత కఠినమైన దశ కూడా ఎదురైంది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయనను అరెస్ట్ చేయడంతో సుమారు 50 రోజులు తిహార్ జైలులో గడపాల్సి వచ్చింది. "బీజేపీలో చేరండి, లేదంటే జైలుకు వెళ్లండి అని నాకు రెండు దారులు చూపారు. నేను జైలుకే వెళ్లాను" అని శివకుమార్ ఆ రోజులను పలు సందర్భాల్లో గుర్తుచేసుకున్నారు. ఆయన జైలులో ఉన్నప్పుడు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ స్వయంగా వెళ్లి పరామర్శించడం అప్పట్లో రాజకీయంగా సంచలనం సృష్టించింది. జైలు నుంచి బయటకు వచ్చాక మరింత బలపడిన శివకుమార్, కేపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో అహర్నిశలు శ్రమించారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా, బెంగళూరు నగర అభివృద్ధి శాఖ మంత్రిగా కాంగ్రెస్ ప్రకటించిన ఐదు గ్యారెంటీల అమలులో కీలక పాత్ర పోషించారు. అంతకుముందు, ఆయన ఇంధన శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలోనే ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్కులలో ఒకటైన పావగడ సోలార్ పార్క్ రూపుదిద్దుకుంది. ఇప్పుడు, ఎన్నో సవాళ్లు, రాజకీయ అడ్డంకులను అధిగమించి, పార్టీ అధిష్టానం ఆశీస్సులతో దశాబ్దాల తన కలను సాకారం చేసుకుంటూ కర్ణాటక ముఖ్యమంత్రిగా పాలనా పగ్గాలు చేపట్టనున్నారు.

## దేశానికి రుతుపవనాల షాక్..
## ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం!

ఢిల్లీ: ఈ ఏడాది దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తన తాజా నివేదికలో వెల్లడించింది. 2026 రుతుపవనాలకు సంబంధించి విడుదల చేసిన దీర్ఘకాలిక అంచనాల ప్రకారం, జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో వర్షపాతం దీర్ఘకాల సగటు (ఎల్‌పీఏ)లో కేవలం 90 శాతానికి పరిమితం కావొచ్చని తెలిపింది. ఈ అంచనాల్లో 4 శాతం అటూఇటూగా మార్పులు ఉండొచ్చని పేర్కొంది. దీంతో ఈసారి వర్షపాతం 'సాధారణం కంటే తక్కువ' కేటగిరీలోకి వస్తుందని, ఇది వ్యవసాయ రంగం, జలవనరులు, దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ అంచనాలకు ప్రధాన కారణంగా పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్ నినో పరిస్థితులను ఐఎండీ పేర్కొంది. ఎల్ నినో సాధారణంగా రుతుపవన వ్యవస్థను బలహీనపరుస్తుంది. మరోవైపు, రుతుపవనాలకు మేలు చేసే ఇండియన్ ఓషన్ డైపోల్ (ఐఓడీ) ప్రస్తుతం తటస్థంగా ఉందని, రుతుపవన కాలంలో కూడా అలాగే కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో, ఈ సీజన్‌లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యేందుకు 84 శాతం అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది. ఇటీవలి సంవత్సరాలలో ఇది అత్యంత బలహీనమైన రుతుపవన సీజన్లలో ఒకటిగా నిలిచిపోయే ప్రమాదం ఉంది. ప్రాంతాల వారీగా చూస్తే.. దేశంలోని అధిక వర్షాధార వ్యవసాయ ప్రాంతాలు ఉండే 'మాన్‌సూన్ కోర్ జోన్'లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేశారు. ఈశాన్య భారతంలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండగా, వాయువ్య, మధ్య, దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో లోటు వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ తెలిపింది. అయితే, వాయువ్య, ఈశాన్య, తూర్పు భారతంలోని కొన్ని ప్రాంతాలతో పాటు దక్షిణ ద్వీపకల్పంలోని తూర్పు భాగాలలో అక్కడక్కడా సాధారణం నుంచి అధిక వర్షపాతం కురవవచ్చని పేర్కొంది. ఇక, జూన్ నెలకు సంబంధించి దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ హెచ్చరించింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, బీహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, గుజరాత్ వంటి పలు రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువ వడగాడ్పులు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నీటి యాజమాన్య పద్ధతులు, కరవును తట్టుకునే విత్తనాల ఎంపిక వంటి ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సలహా ఇచ్చింది. జులై నెలకు సంబంధించిన పూర్తిస్థాయి అంచనాలను జూన్ చివరి వారంలో విడుదల చేయనున్నట్లు ఐఎండీ వెల్లడించింది.

## కాలుష్య రహిత గోదావరి పుష్కరాలపై ప్రణాళిక

అమరావతి: గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల పరిధిలో పుష్కరాల నిర్వహణ నిమిత్తం 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు.పుష్కరాల నిర్వహణ నిమిత్తం ఆరు జిల్లాల పరిధిలో గుర్తించిన 262 పంచాయతీలను మురుగురహితంగా తీర్చిదిద్దడంతోపాటు గోదావరి నదిలో కాలుష్య కారక వ్యర్థాల విడుదలను నిలువరించేందుకు నిరంతర పర్యవేక్షణా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం 'స్వచ్ఛ గోదావరి -- పవిత్ర పుష్కరాలు' పేరిట రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. పుష్కరాల నిర్వహణ నిమిత్తం ఆరు జిల్లాల పరిధిలో గుర్తించిన 262 పంచాయతీలను మురుగురహితంగా తీర్చిదిద్దడంతోపాటు గోదావరి నదిలో కాలుష్య కారక వ్యర్థాల విడుదలను నిలువరించేందుకు నిరంతర పర్యవేక్షణా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో మురుగు నిర్వహణతోపాటు పారిశ్రామిక కాలుష్య పర్యవేక్షణకు ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, నిరంతర ప్రత్యక్ష పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యవేక్షణ బాధ్యతను ప్రధాన నదుల కాలుష్య నివారణకు ఏర్పాటు చేసిన అత్యున్నత స్థాయి టాస్క్ ఫోర్స్ కి అప్పగించనున్నట్టు స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో చేపట్టాల్సిన మురుగు నివారణా చర్యలపై అధికారులకు పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అందుకోసం అవసరం అయితే వీబీ జీ రాం జీ, స్వచ్ఛాంధ్ర, కాలుష్య నియంత్రణ మండలి నిధులను కూడా వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.

### గ్రామాల్లో మ్యాజిక్ డ్రెయిన్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మాణం

గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల పరిధిలో పుష్కరాల నిర్వహణ నిమిత్తం 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు. ఉప ముఖ్యమంత్రి వారి కార్యాలయ అధికారులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, అటవీ, పర్యావరణ శాఖల ముఖ్యకార్యదర్శి, కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శుల సమన్వయ సమావేశం నిర్వహించి 262 పంచాయతీలను పుష్కరాల నాటికి మురుగు విడుదల రహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ?ప్రతి రోజూ గోదావరిలో గ్రామీణ ప్రాంతాల మురుగు 8.38 మిలియన్ లీటర్లు కలుస్తున్నట్లు గుర్తించారు. ఈ మురుగు నిర్వహణకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గృహ వినియోగ మురుగు నీటి నియంత్రణ, నిర్వహణ కోసం వీబీ జీ రాం జీ పథకం కింద మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. బ్లాక్ వాటర్ నిర్వహణ కోసం సామాజిక ఇంకుడు గుంతల తరహా నిర్మాణాలు, ఇండివిడ్యువల్ హౌస్ హోల్డ్ ట్విన్ పిట్స్ చేపట్టాలని తెలిపారు. కాలువలు, డ్రెయిన్ల ద్వారా మురుగు నేరుగా గోదావరి నదిలోకి విడుదల కాకుండా పంచాయతీ సిబ్బందితో నిరంతర పర్యవేక్షణా బృందాలు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం




ఖమ్మం, నేటి శుభోదయ :: మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 31న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించ నున్నట్లు సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము తెలిపారు. నగరంలోని స్వర్ణభారతి కమ్మవారి కళ్యాణ మండపంలో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, నేత్ర, చర్మవ్యాధులు, ఈఎన్‌టీ, స్త్రీరోగాలు, శిశు వైద్యం, యూరాలజీ, న్యూరో, సైకియాట్రీ తదితర విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు సేవలు అందించనున్నారు. రక్తపరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ, ఎక్స్‌రే, మామోగ్రామ్ వంటి పలు వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు.సమాజ సేవలో భాగంగా నిర్వహిస్తున్న ఈ మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు అవసరమైన వైద్య సలహాలు, పరీక్షలు పొందేందుకు ఈ శిబిరం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు.ం

## 48వ డివిజన్ స్థిర నివాసితులు

## ఖమ్మం గుంటు మల్లేశ్వర స్వామి ఆలయ మాజీ డైరెక్టర్,

### మున్నూరు కాపు సంఘ సభ్యులు మృతుడు సదాశివరావు కి ఘన నివాళి అర్పించిన జిల్లా బిఆర్ ఎస్ నాయకులు తోట రామారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ సారధి నగర్ ప్రాంత స్థిర నివాసితులు గుంటు మల్లేశ్వర స్వామి ఆలయ మాజీ డైరెక్టర్, మున్నూరు కాపు సంఘ సభ్యులు సదాశివరావు గురువారం ఉదయం 11 గంటలకు పరమపదించారు. సమాచారం అందుకున్న జిల్లా బీఆర్ఎస్ నాయకులు తోట రామారావు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ మనోధైర్యాన్ని కల్పించి వారితో వారికున్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకొని ప్రతి దైవ కార్యక్రమం లో వారు ఎంతో చురుకుగా పాల్గొనేవారు అని తెలిపారు . వారికున్న దైవ భక్తితో శివుని అనుగ్రహంతో గుంటు మల్లేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ గా నియామకమై దైవ సన్నిధిలో పలు పూజా కార్యక్రమాలు ప్రజలతో మమేకమై ప్రజాభిమానంతో పదవీ కాలాన్ని పూర్తి చేశారనీ తెలిపారు. కొన్ని రోజుల క్రితం వారు అనారోగ్యానికి గురై మరల చికిత్స అనంతరం పూర్తిస్థాయిలో కోలుకొని యధావిధిగా తమ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఆకస్మికంగా గుండె నొప్పితో మృతి చెందడం మాకు నమ్మలేని నిజంగా ఉన్నదని వారి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ మృతుని పార్థివ దేవం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.తదనంతరం జరిగిన తుది అంతిమయాత్రలో వారు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. అంతిమయాత్రలో 48 వ డివిజన్ నివాసితులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, కిషన్ నాయక్, బాబా, వేల్పుల శ్రీను, దొడ్డ వెంకటేశ్వర్లు, నరసయ్య, రాము, వెంకటేశ్వరరావు, విప్పా వేణు మోహన్, శాభాసు రమణ, తోకల ప్రభాకర్, సత్యం, నవీన్, ప్రతాపనేని శ్రీను పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన రుష్మిత



ఖమ్మం , సత్తుపల్లి , నేటి శుభోదయ ::: కార్పొరేట్ కళాశాలలలో చేరేందుకై మేధా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన ప్రవేశ పోటీలో వేంసూరు మండలం, మర్లపాడు గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.రుష్మిత ఖమ్మం జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మేధా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మార్చినెలలో ప్రతిభ కలిగిన నిరుపేద వర్గాలకు చెందిన బాలికలకు ప్రవేశ పరీక్ష నిర్వ హించింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో ఈ పరీక్ష నిర్వహించారు.పాల్గొన్న వారిలో మర్లపాడు ఉన్నత పాఠశాల విద్యార్థిని రుష్మిత జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. రుష్మితకు మేధా చారిటబుల్ ట్రస్ట్ ఇంటర్ ఉచిత విద్యను తమ కళాశాలలో అందించి ఎంబిబియస్ లేదా డిగ్రీ వరకు ఏ కార్పొరేట్ కళాశాలలో చేరినప్పటికి అయ్యే ఖర్చు మొత్తాన్ని సంస్థ భరిస్తుంది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబ వర్గాలకు చెందిన తనను ఎంపిక చేసిన మేధా చారిటబుల్ ట్రస్ట్ కు రుష్మిత కృతజ్ఞతలు తెలిపింది. బైపీసి విభాగం నుండి ఎంబిబియస్ ఉన్నత విద్యను చదవాలనే తన కలను నెరవేరుస్తున్న మేధా చారిటబుల్ ట్రస్ట్ నిజం చేస్తున్నందుకు తాను ఎంతో కృతజ్ఞురాలినని తెలిపింది.రుష్మిత తండ్రి రాఘవులు మర్లపాడు గ్రామానికి చెందిన వారు. రుష్మిత తన పదవ తరగతి వరకు స్థానిక ఉన్నత పాఠశాలలో పూర్తి చేసారు. తనను ఈ స్థాయిలో నిలిపిన తల్లిదండ్రులకు, గురువులకు ధన్యవాదాలు తెలిపింది.

## బాలల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత.!

### అంగన్వాడి భవనం ప్రారంభోత్సవం..!!



కూడా చైర్మన్---పరకాల ఎమ్మెల్యే: హనుమకొండ జిల్లా ప్రతినిధి నేటి శుభోదయ(మే 29); కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని బాలల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.హనుమకొండ జిల్లా అగ్రం పహాడ్ గ్రామంలో శుక్రవారం అంగన్వాడి భవనానికి వరంగల్ కూడా చైర్మన్ రెడ్డి తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి లు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ... పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అంగన్వాడీలని, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, బాలల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల విద్యాభివృద్ధికి, గర్భిణీలు మరియు బాలింతల ఆరోగ్య





పరిరక్షణకు ఎంతో కీలకమని తెలిపారు. ప్రీ ప్రైమరీ స్కూల్ లు ఏర్పాటు చేయబోతున్నామని, డైట్ చార్జెస్ పెంపు, అత్యాధునిక విద్యా ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్న అన్నారు. పిల్లలకు పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలు కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డిఎస్ వెంకన్న స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు స్వర్గీయ మహ్మద్ జావేద్ సంస్మరణ సభను జయప్రదం చేయండి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం , నేటి శుభోదయ :: కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావీద్ సంస్మరణ సభ ను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మహ్మద్ జావేద్ కాంగ్రెస్ పార్టీలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులుగా, నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులుగా, పి సి సి మెంబర్ గా, రాష్ట్ర పంచాయతీ రాజ్ సంఘటన్ లో కీలక నేతగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించిన వ్యక్తని, ఎత్తిన జెండా దించకుండా తన తుది శ్వాస వరకు పార్టీకి సేవలు అందించారని, ఆయన మృతికి ముందు రోజు జిల్లాకాంగ్రెస్ , నగర కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చే సన్మానించబడ్డారని, ఆయన అకాల మరణానికి పార్టీ అధినాయకులు రాహుల్ గాంధీ,మల్లిఖార్జున ఖర్గే, ఏ ఐ సి సి కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర మాజీ మంత్రి ,రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి,శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి,కార్పొరేషన్ చైర్మన్ లు, ముఖ్య నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన అకాల మృతికి 31 న ఉదయం 11.00 గంటలకు వారి స్వగృహం రెడ్ హిల్స్ కాలనీ, వై ఎస్ ఆర్ రోడ్ నందు స్వర్గీయ జావేద్ సంస్మరణ సభ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. పార్టీ శ్రేణులు అందరు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జి మీనాక్షి నటరాజన్, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు హాజరవుతారు కావున శ్రేణులు అందరు గమనించి కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరు అని కోరారు.

## "నారా లోకేష్ ప్రకటన పట్ల హర్షం" : కొల్లు వెంకటేశ్వర రావు



కోదాడ , నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పునర్వైభవానికి భాధ్యత తీసుకుంటున్నట్లు పార్టీ మహానాడులో టిడిపి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రకటించడం పట్ల తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు హర్షం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో గత 22 సంవత్సరాలుగా అధికారంలో లేకపోయినా పార్టీ పట్ల విధేయతతో ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న కార్యకర్తలకు లోకేష్ ప్రకటన నూతన ఉత్తేజాన్ని కలిగించిందని చెప్పారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల చేతగానితనంతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయి తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. కార్యదక్షత, పట్టుదల ఉన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మార్గదర్శనంలో 2029 సంవత్సరంలో తెలంగాణలో సైతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తప్పక వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

## జాతీయ స్థాయి పోటీలకు సామిత్



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయప్రతినిధి )కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థి యెనుగందుల సామిత్ జాతీయ స్థాయి చోక్ బాల్ (ఎఫ్ఞశీబఎఝశ్రీశ్రీ) పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ వేముల నాగభూషణం తెలిపారు.ఈ నెల 28 నుంచి 31 వరకు గోవాలో జరిగే 9వ జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున సామిత్ పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని హెచ్ఎం సాయన్న, సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్, పీడీసీ అధ్యక్షుడు సుభాష్ గౌడ్ తదితరులు అభినందించారు

## చిరుత పులి దాడిలో మేక మృతి.



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి ) నిజామాబాద్ జిల్లా సిరికొండ మరియు కమ్మర్‌పల్లి రేంజ్ సరిహద్దు ప్రాంతంలో శుక్రవారం ఒక చిరుతపులి దాడిలో మేక మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.తాటిపల్లి గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాలవత్ రాజు అనే రైతు జీవనోపాధి కోసం ప్రధానంగా మేకల పెంపకంపైనే ఆధారపడి జీవిస్తున్నాడు. శుక్రవారం చిరుతపులి దాడి చేసి అతని మేకను హతమార్చింది. ఈ ఘటనతో సదరు రైతుకు సుమారు రూ. 15 వేల మేర నష్టం వాటిల్లిందని గ్రామస్థులు తెలిపారు. బాధితుడి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, అటవీ శాఖ అధికారులు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.ఈ ఘటనపై అటవీ శాఖ అధికారుల స్పందన కోరగా, ఎఫ్ఆర్ఓ నర్సింగ్ రావు మాట్లాడుతూ.. అడవిలోకి మేత కోసం మేకలను ప్రవేశపెట్టడం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. అడవిలోకి మేత కోసం వెళ్లిన మేక చిరుత దాడికి గురై మృతి చెందిన నేపథ్యంలో, ప్రస్తుతం అమలులో ఉన్న అటవీ శాఖ నిబంధనల ప్రకారం ఈ మేకకు నష్టపరిహారం అందించే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఇతర అర్హత కలిగిన సందర్భాల్లో నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## ఖమ్మం లో అధిక ధరలను నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా , రాస్తారోకో




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో ఐఎన్టియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు ఆధ్వర్యంలో ఐఎన్టియుసి నగర అధ్యక్షులు నారాల నరేష్ మోహన్ నాయుడు అధ్యక్షతన పెరిగిన పెట్రోల్ , డిజిల్ , గ్యాస్ ధరల కు నిరసనగా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, స్థానిక కాంగ్రెస్ ఆఫీస్ నుండి బాబురావు పెట్రోల్ బంక్ మీదుగా భారీ ర్యాలీ గా బయలుదేరి మయూరి సెంటర్ కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో ని పెట్రోల్ డీజిల్ రేట్లకు నిరసనగా తాళ్లతో లాగుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ గత 15 ఏండ్లలో ఎన్నోసార్లు పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచి అంబానీ,అదానీలకు అనుగుణంగా పేద ప్రజల నడ్డివిరిచే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. వెంటనే కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించి ప్రజలపై భారం తగ్గించాలని, లేని పక్షంలో నిరసనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఐఎన్టియుసి మోటార్ రంగ జిల్లా అధ్యక్షులు పాల్వంచ కృష్ణ, ఆటో జిల్లా నగర సంఘాల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి , తోట సైదులు, ఐఎన్టియుసి నగర ఉపాధ్యక్షులు ఫజల్, సిద్దాల నగేష్ , సెక్రటరీ లు జనార్ధన చారి ,మెహరాజ్, బొడ్డు ఉపేందర్ , ఎఫ్ సిఐ రవి, ఓబిసి సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ , జిల్లా ఐఎన్టియుసి సెక్రటరీ పోతగాని రమణ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు చల్లా ప్రతిభ రెడ్డి , సుగుణ , ఫరీద్, పాలకుర్తి నాగేశ్వరరావు ,జోగారావు , ఉమారావు తదితరులు పాల్గొన్నారు.




## మన సమాజం - మన రక్తం



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :సదాశివపేట పట్టణంలోని శ్రీ ఆధ్య హాస్పిటల్లో ఒక పేషెంట్ కు అత్యవసరంగా రక్తం అవసరం ఉన్నది అని మన సమాజం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్ స్వామికి తెలియజేయగానే వెంటనే పేషెంట్ కు సంబంధించినటువంటి పూర్తి వివరాలు గ్రూపులో వెల్లడించడం మరియు తెలిసిన వారికి పంపడం ద్వారా కోడూరు శరత్ చంద్ర వెంటనే స్పందించి వారు ఆసుపత్రికి చేరుకొని రక్తం ఇవ్వడం జరిగింది. వారు కూడా ఇప్పటివరకు 42వ సారి రక్తదానం చేయడం జరిగింది. వెంటనే స్పందించి రక్తం అందించినందుకు ఫౌండేషన్ తరపున కోడూరు శర చంద్ర గారికి ఫౌండేషన్ సభ్యులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉన్న దని సమాచారం రాగానే అనేక మార్లు ఫౌండేషన్ సభ్యుల ద్వారా మరియు ఇతర సభ్యుల ద్వారా రక్తం అందజేసినట్లు మహేష్ స్వామి అన్నారు అదేవిధంగా. పేషెంట్ కు సంబంధించినటువంటి కుటుంబ సభ్యులు మన సమాజం ఫౌండేషన్ నిర్వాహకులకు మరియు రక్తదానం అందించినటువంటి రక్త దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సెక్స్ వర్క్ చేస్తే కేసులు పెట్టొద్దు

### అడ్రస్ ప్రూఫ్ లేకపోయినప్పటికీ

### -- సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: సెక్స్ వర్కర్ల హక్కుల విషయంలో సుప్రీంకోర్టు తాజాగా చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఈ తీర్పులో స్వచ్ఛందంగా సెక్స్ వర్క్ చేసుకునేవారిని నేరస్తుల్లా చూడకూడదని కోర్టు స్పష్టం చేసింది.అలాంటి వారిపై పోలీసులు దాడులు చేయడం, కేసులు పెట్టడం చట్టవిరుద్ధమని తేల్చి చెప్పింది. అయితే మహిళలు, చిన్న పిల్లలను బలవంతంగా ఈ రొంపిలోకి నెట్టే మానవ అక్రమ రవాణా ముఠాలపై మాత్రం ఉక్కుపాదం మోపాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది.సెక్స్ వర్కర్ల హక్కులు, వారి పునరావాసం, పోలీసుల ప్రవర్తనపై దాఖలైన పిటిషన్లను జస్టిస్ ఎల్. నాగేశ్వరరావు నేతృత్వంలోని బెంచ్ విచారించింది. ఈ క్రమంలో కీలక మార్గదర్శకాలను విడుదల చేసింది. భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి గౌరవంగా జీవించే హక్కును ఇచ్చిందని, ఆ హక్కులు సెక్స్ వర్కర్లకు కూడా వర్తిస్తాయని కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది. ఈ కేసు విచారణ సమయంలో కోర్టు కీలక కామెంట్స్ చేసింది. ఈ వృత్తిని ఎంచుకున్న వారికి, మనుషుల అక్రమ రవాణా మాఫియా చేతిలో మోసపోయిన బాధితులకు చాలా తేడా ఉందని పేర్కొంది. అంతేకాకుండా ఎవరైనా ఓ మహిళ తన సొంత ఇష్టంతో సెక్స్ వర్క్ చేస్తోందని తెలిస్తే ఆమెను పోలీసులు వేధించకూడదని, పోలీస్ స్టేషన్కు తరలించడం లేదా క్రిమినల్ కేసులు పెట్టడం వంటివి చేయకూడదని ఆదేశించింది.అలాగే, పోలీసులు నిర్వహించే రెస్క్యూ ఆపరేషన్ల సమయంలో సెక్స్ వర్కర్ల ఫొటోలు, వీడియోలు తీసి మీడియాకు ఇవ్వద్దని సుప్రీంకోర్టు వార్?్నంగ్ ఇచ్చింది. వారి గుర్తింపును బయట పెట్టడం వల్ల వారి వ్యక్తిగత గౌరవానికి భంగం కలుగుతుందని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. టీవీ ఛానళ్లు, పేపర్లు, మీడియా సంస్థలు కూడా బాధితుల వివరాలను లేదా ఫొటోలను ప్రసారం చేయకూడదని కోర్టు స్పష్టం చేసింది.

- అడ్రస్ ప్రూఫ్ లేకపోయినప్పటికీ

సెక్స్ వర్కర్లకు సరైన అడ్రస్ ప్రూఫ్ లేకపోయినప్పటికీ, వారికి వెంటనే ఆధార్ కార్డులు జారీ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోర్టు ఆదేశించింది. ఐడెంటిటీ కార్డులు లేకపోవడం వల్ల వారు వైద్య సేవలు, బ్యాంకింగ్, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని కోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. ఇక మానవ అక్రమ రవాణాపై మాత్రం ఎలాంటి జాలి చూపించొద్దని ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు సూచించింది. ముఖ్యంగా మహిళలను, అమాయక పిల్లలను బలవంతంగా వ్యభిచారంలోకి నెట్టే మాఫియా నెట్వర్క్ను పూర్తిగా అణచి వేయాలని, ఈ రొంపి నుంచి బయటపడిన బాధితులకు మంచి పునరావాసం కల్పించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

## జోగుగూడెం లో నూతనంగా ఏర్పడిన గ్రామ కాంగ్రెస్ కమిటీని అభినందించిన ఎం ల్ ఏ కోరం కనకయ్య



ఖమ్మం , కామేపల్లి, నేటి శుభోదయ ::: కామేపల్లి మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా గుజ్జర్లపూడి రాంబాబు నియామకం తర్వాత మొదటిసారిగా మండలంలో ఏర్పాటైన జోగుగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీని శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచన మేరకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ తోటకూరి శివయ్య, ధనియాకుల హనుమంతరావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం రవి, ఏఎంసీ డైరెక్టర్ గబ్రు నాయక్ , సరిరాం నాయక్ ల సమక్షంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గ్రామంలో నూతనంగా ఏర్పాటు కాబోతున్న గ్రామ సంఘ భవనం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా ఇస్లావత్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అజ్మీర భీముడు జరపల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ ధరావత్ సుక్య, జనరల్ సెక్రెటరీ జరపల బన్సీలాల్, కార్యదర్శిగా దారావత్ బద్య మరియు కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్క కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను వర్గాలకతీతంగా ప్రతి ఒక్కరికి అందేటట్లుగా కృషి చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీని పటిష్ట స్థితికి తీసుకురావాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యవర్గ సభ్యులు జరపల కుమార్ బానోత్ రాజకుమార్, జరపల నెహ్రూ మాళోత్ కుమార్, జరపల వినాయకుడు భూక్య విజయ్, అజ్మీర సురేష్, కాంగ్రెస్ నాయకులు బొడ్డు లక్ష్మీనారాయణ, సింగం వెంకన్న, సిరిపురపు కోటయ్య పుచ్చకాయల అప్పారావు, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, జరపల లక్ష్మణ్ నాయక్, హట్కర్ శంకర్, జరపల ఫుల్ సింగ్ భూక్య లక్ష్మణ్ మరియు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## పంట అవశేషాలను కాల్చొద్దు

### – భూ కాలుష్యం వాయు కాలుష్యం పెరిగేలా కొందరు రైతులు తీరు

### – రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీ చేసిన పీఏసీఎస్ చైర్మన్ మందడపు



ఖమ్మం, నేటి శుభోదయ ::: పంట అవశేషాలు తగుల బెట్టడం వల్ల భూ కాలుష్యం వాయు కాలుష్యంతో పర్యావరణానికి ఎంతో నష్టమని పీఏసీఎస్ చైర్మన్ మందడపు సుధాకర్ పేర్కొన్నారు. రఘునాథ పాలెం మండలం మంచుకొండ సొసైటీ పరిధిలో రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ చేసిన మందడపు సుధాకర్ మాట్లాడుతూ కొందరు రైతులు అవగాహన లేకుండా పంట అవశేషాలు తగుల బెట్టడం వల్ల భూమి నిస్సారంగా మారడంతో పాటు వాయు కాలుష్యం పెరగడం పక్క పొలాలకు ఉద్యాన తోటలకు మంటలు అంటుకుని తోటి రైతులకు నష్టం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలా చేయకుండా భూమిలోనే దున్ని కార్బన్ శాతం పెరిగేలా చేస్తే రైతులకు ఉపయోగంతో పాటు పర్యావరణానికి మంచిదని తెలిపారు.రైతులు జీలుగ విత్తనాలు చల్లి భూమిలో కార్బన్ శాతం పెరిగేలా చేయాలని పశువుల పెంట చెరువు మట్టి తోలి పొలాలు మంచి పంటలు పండేలా మార్చాలన్నారు.విచ్చల విడిగా రసాయనాలు ఎరువులు వినియోగం వద్దని సేంద్రీయ విధానంలో సాగు చేయాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ కొంగర వెంకటేశ్వర రావు, ఏవో ఉమా మహేశ్వర రెడ్డి, సర్పంచ్ శంకర్,సీఈవో శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు.

# అనాటి నాయకుల త్యాగాలను మరవద్దు

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) 12 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపిటీఎఫ్ గా ఉన్నప్పుడు సంఘంలో పనిచేసిన సీనియర్ నాయకులు జూమ్ ద్వారా ఆన్లైన్ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు బి లక్ష్మయ్య, చల్లి బాబురావు, సాధినేని పూర్ణచందర్రావు, చూడామణి, కే రామ్మోహన్ తదితర నాయకులు మాట్లాడారు. ఆనాటి త్యాగాలను నేటి తరాలకు గుర్తు చేశారు. ఆంధ్ర నాట వెలసిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయులకు సంఘం పెట్టుకునే హక్కును సాధించిందని గుర్తు చేశారు. చెన్నుపాటి, సింగారాజుల త్యాగలతో నిర్మితమై, విస్తరించి లక్షలాది ఉపాధ్యాయులకు అండగా నిలిచిందని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్రంలో అతి పెద్ద ఉపాధ్యాయ సంఘం ఉండి, తెలంగాణ ఏర్పడిన తర్వాత టిపిటిఎఫ్ గా మారిందని అన్నారు. ఈ తరం ఉపాధ్యాయులు ఆనాటి నాయకుల త్యాగాలను వారు అందించిన అనేక ఆర్థిక ఫలాలను మర్చిపోకుండా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థులకు రక్షగా, ప్రైవేటు విద్యా సంస్థల వ్యాప్తిని నిరోధించడంలో టి పి టి ఎఫ్ కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు. విద్యా రంగంలో వస్తున్న అనేక మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందరికీ సమాన కామన్ స్కూల్ విద్యా విధానం కోసం పోరాడాలని తెలిపారు. నేడు సంఘంలో ప్రశ్నించే నాయకత్వాన్ని పక్కకు పెడుతూ, గాలివాటంగా వెళుతూ సమస్యల పరిష్కారంలో వెనుకబడి పోవడం వలనే రాను రాను ఉపాధ్యాయులకు దూరం అవుతూ ఉన్న స్థితి కనపడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే ఇప్పటికైనా ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉపాధ్యాయ ఉద్యమాలే శరణ్యమని భావించి ఉమ్మడి ఉద్యమాల వైపు టి పి టి ఎఫ్ ముందు వరుసలో ఉండాలని అందుకు నాయకత్వం ఒక విజన్ తో పని చేయాలని ఆకాంక్షించారు. కేవలం ఒక పార్టీ మూసలో పనిచేస్తే సంఘం నిర్వీర్యం అవుతుందని ఆ వైపుగా కొందరు ప్రయత్నం చేస్తున్నారని వారి ప్రయత్నాలను తిప్పికొట్టి సంఘాన్ని రక్షించే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖమ్మం జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు, ఈజిఆర్ వెస్లీ, హనుమంతరావు, ఆదినారాయణ, కిషన్ రావు, ఎన్ రవి, తిరుమల్, వసంతరావు, ఆర్ యాదగిరి, కురసం వెంకటేశ్వర్లు,బి లక్ష్మీ కుమార్, బి హనుమంతు, సుధాకర్ రెడ్డి,వాసిరెడ్డి శేషగిరిరావు,ఎం శంకర్రావు,చిరుమామిళ్ల రాంబాబు,జ్యోతి తదితర ఉమ్మడి జిల్లాలోని సీనియర్ నాయకులు శుక్రవారం జరిగిన జూమ్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

# ప్రహార్ ఆపరేషన్ చివరి పెద్ద విజయం

**– గడ్చిరోలి, నారాయణ్‌పూర్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో మావోయిస్టుల ఆయుధ తయారీ కేంద్రం ధ్వంసం**



చింతూరు, నేటి శుభోదయ ::: మహారాష్ట్ర-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టులకు వ్యతిరేకంగా కొనసాగుతున్న పోరాటంలో భద్రతా దళాలు ఒక పెద్ద విజయాన్ని సాధించాయి. 'ఆపరేషన్ అంతిమ్ ప్రహార్'లో భాగంగా, గడ్చిరోలి పోలీసులు, నారాయణ్‌పూర్ పోలీసుల సంయుక్త బృందం అడవులలో పనిచేస్తున్న మావోయిస్టుల రహస్య ఆయుధ తయారీ కేంద్రాన్ని ఛేదించి, భారీ పరిమాణంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు, ఆయుధ తయారీలో ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకుంది. భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్న ఈ సామగ్రిని అక్కడికక్కడే ధ్వంసం చేశాయి.లొంగిపోయిన మావోయిస్టుల నుండి అందిన నిఘా సమాచారం ఆధారంగా పోలీసులు ఈ కీలక విజయాన్ని సాధించారు. నారాయణ్‌పూర్ జిల్లాలోని కాకూర్ పోలీస్ స్టేషన్ పరిధికి సుమారు ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక దట్టమైన అడవిలో మావోయిస్టులు ఆయుధాలు, పేలుడు పదార్థాలను భూగర్భంలో దాచిపెట్టినట్లు వెల్లడైంది. నక్సల్ వారం, ఎన్నికలు, ఇతర సందర్భాలలో భద్రతా దళాలపై దాడులకు, విధ్వంసక కార్యకలాపాలకు ఈ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఉపయోగించినట్లు సమాచారం.అందిన సమాచారం ఆధారంగా, గడ్చిరోలి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యం. రమేష్ మార్గదర్శకత్వంలో 2026 మే 26న ఒక సంయుక్త అంతర్రాష్ట్ర ఆపరేషన్ ప్రారంభించబడింది. ఈ ఆపరేషన్‌లో ప్రాణహిత స్పెషల్ ఆపరేషన్స్ స్క్వాడ్ నుండి నాలుగు బృందాలు, డి.ఆర్.జి. నారాయణపూర్ నుండి ఒక బృందం, బి.డి.డి.ఎస్. ప్రాణహిత నుండి రెండు బృందాలు పాల్గొన్నాయి.మే 27న, అటవీ ప్రాంతంలో జరిపిన సమగ్ర గాలింపు చర్యలో, భూగర్భంలో దాచిపెట్టిన ఆయుధాలు, పేలుడు పదార్థాలను బి డి డి ఎస్ బృందాలు స్వాధీనం చేసుకున్నాయి. స్వాధీనం చేసుకున్న వస్తువులలో ఒక ఇన్సాస్ రైఫిల్, రెండు సింగిల్-షాట్ రైఫిళ్లు, రెండు 12-బ్యారెల్ రైఫిళ్లు, ఎస్ ఎల్ ఆర్ లు, మరియు ఒక .303 రైఫిల్‌కు చెందిన లైవ్ తూటాలు ఉన్నాయి., 12-బోర్ కాట్రిడ్జ్‌లు, సుమారు 25 కిలోల ఐ ఈ డి పేలుడు పదార్థం, రెండు క్లేమోర్ మైన్‌లు, 110 డిటోనేటర్లు, కార్టెక్స్ వైర్, 500కు పైగా బిజిల్ సెల్‌లు, బిజిల్ సెల్ తయారీ సామగ్రి ఉన్నాయి. ఏడు బిజిల్ లాంచర్లు, మూడు ట్యూబ్ లాంచర్లు, ఇనుప కడ్డీలు, రెండు లేత్ యంత్రాలు, మోటార్లు, గ్రైండర్లు, ఇన్వర్టర్లు, బ్యాటరీలు, సోలార్ ప్యానెళ్లు, పెద్ద పరిమాణంలో ఇతర ఆయుధాల తయారీ సామగ్రి కూడా స్వాధీనం చేసుకున్నారు.


# సిపిఐ సీనియర్ నాయకుడు బోజడ్ల వెంకయ్య మృతి



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ మండలంలోని మంగళ గూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు బోజెడ్ల వెంకయ్య (95) అనారోగ్యంతో శుక్రవారం ఇంటి వద్ద మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడికి ఒక కుమార్తె ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజ్మీరా రామ్మూర్తి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పగిళ్ల వీరభద్రం, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మాజీ సర్పంచ్ బండి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఒకటోవ డివిజన్ టిఎన్జీవో కాలనీలో నాణ్యత లేని సైడ్ డ్రైనేజీ నిర్మాణం

**– కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలంటున్న కాలనీ వాసుల డిమాండ్**



ఖమ్మం, నేటి శుభోదయ :: ఖమ్మం నగరంలో టీఎన్జీవో కాలనీ ఏర్పడి 20 ఏళ్ళు అయిన ఎటువంటి అభివృద్ధికి కాలనీ నోచుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో 1వ డివిజన్ పరిధిలోని టీఎన్జీవో కాలనీలో సైడ్ డ్రైన్లు మంజూరు కావడం మంజురైన డ్రైనేజీ నిర్మాణ పనులు నాణ్యత లేకుండా జరుగుతున్నాయని కాలనీ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణంలో నాసిరకం సామగ్రిని ఉపయోగించడం వల్ల డ్రైనేజీ గోడలు ఇప్పటికే పగుళ్లు ఏర్పడు తున్నాయని లింక్ రహదారుల వద్ద సైడ్ డ్రైనేజీపై వేస్తున్న స్లాబుల్లో నాన్యత లేదని ఆరోపించారు.పనులు పూర్తికాకముందే సిమెంట్ పొరలు ఊడి పోతుండటంతో నివాస టీఎన్జీవో కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడ్డారు. అధికారులు వెంటనే పనులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల డబ్బుతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో అవినీతి, నిర్లక్ష్యం చోటుచేసుకోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి, డ్రైనేజీ పనులను పరిశీలించి సక్రమంగా పూర్తి చేయించాలని, లేదంటే ఆందోళనలు చేపడతామని కాలనీ వాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా సమితి సభ్యులు బోడా వీరన్న, రిటైర్డ్ ఎంపిడిఓ బానోతు రాంచందర్ రావు, అనుముల సోమయ్య, నాగాచారి, కొండబోలు గీతా రామారావు, మేడెపల్లి రవిబాబు, వెంకటేశ్వర్లు (సిఎం) మారం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ పేరు తో ప్రీపెయిడ్ మీటర్ల వద్దు

**– కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు రైతు డిస్కం ఏర్పాటు**

**– తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**– కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం విద్యుత్ సంస్కరణలు**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంస్కరణలు ను అమలు చేయుటకు మూడోవ డిస్కం రైతు డిస్కం పేరు తో ఏర్పాటుచేస్తుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.ఖమ్మం సుందరయ్య భవన్ లో తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త గా రైతు డిస్కం పై శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. రౌండ్ టేబుల్ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2020 నుంచి విద్యుత్ రంగంలో సంస్కరణలు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. ఒకే దేశం ఒకే విద్యుత్ విధానం లో భాగంగా విద్యుత్ పంపిణీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి పేరుతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ ( ఆర్ డీఎస్ ఎస్) లో చేరాలని రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తుంది.పార్లమెంటు లో విద్యుత్ సవరణ బిల్లు ప్రవేశపెట్టి డిల్లీ రైతు ఉద్యమం తో నిలుపుదల చేసింది, కానీ దొడ్డి దారిన అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వాలకు సర్కులర్ జారీ చేసి అమలుకోసం ఒత్తిడి పెంచింది. మే 23 శనివారం జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్ డీఎస్ ఎస్ లో చేరేందుకు ఆమోదం తెలిపింది. మన రాష్ట్రంలో దక్షిణ, ఉత్తర విద్యుత్ సరఫరా వ్యవస్థలు ఏర్పడి మెరగైన సేవాలు అందిస్తున్నాయి. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మెప్పు కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకం గా వ్యవసాయం, ప్రజా సేవా ప్రాజెక్టు లో కోసం తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిజిఆర్ పిడిసిఎల్) పేరు తో మూడోవ డిస్కం ను ఏర్పాటు చేసింది. రైతు డిస్కం ప్రధాన ఉద్దేశం విద్యుత్ లోడ్ ను విభజించి నాణ్యమైన సేవలు అందించడమే అయినప్పటికీ దీని వల్ల కొన్ని ప్రయోజనాలు, నష్టాలు ఉన్నాయాని అన్నారు. స్మార్ట్ మీటర్ల కు అంగీకరిస్తే మీటర్ కు రూ 14 వందల రూపాయలు ప్రోత్సాహక నగదు ఇస్తామని ఆఫర్ ఇస్తుంది. స్మార్ట్ మీటర్ల పేరు తో ప్రీ పెయిడ్ మీటర్ల పెట్టుటకు ప్రయత్నం చేస్తున్నారు.వ్యవసాయేతర విద్యుత్ పంపిణీ లో స్మార్ట్ మీటర్ల పెట్టడం జరుగుతుంది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. వ్యవసాయ విద్యుత్ పంపిణీ లో డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్ ఫార్మర్ల కు స్మార్ట్ మీటర్ల పెట్టడం వ్యవసాయాన్ని రాష్ట్ర సామాజిక బాధ్యత నుంచి తప్పించి డబ్బులు వసూలు చేసే విధానం కు మార్గం సుగమం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మూడోవ డిస్కం ఏర్పాటు కు డిసెంబర్ 17 న జీవో 44 జారీ చేసింది. సిబ్బంది కేవలం రెండు వేల మంది ని కేటాయింపు చేశారు, రాష్ట్ర విద్యుత్ లో 42 శాతం రైతు డిస్కం పరిధి కి కేటాయించి రెండు వేల మంది సిబ్బంది తో సేవలు అందించడం ఎలా సాధ్యం అని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ మాట్లాడుతూ అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు, ప్రభుత్వ సంస్థల బకాయిలు విద్యుత్ రంగంలో నష్టం లో ఉంచుతున్నాయి. వాస్తవాలను విస్మరించి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల స్మార్ట్ మీటర్ల ఉత్పత్తుల ను మార్కెట్ చేయుటకు మరియు విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణ కు చేస్తున్న కుట్రలో రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యం అవుతుంది. ఉచిత విద్యుత్ వినియోగ దారులు(రైతులు), భారీ ఎత్తిపోతల ప్రాజెక్టులు మరియు మిషన్ భగీరథ లాంటి నీటి సరఫరా పథకాలను ప్రత్యేకం గా ఒకే డిస్కం ఉండటం వల్ల విద్యుత్ పంపిణీ లో అంతరాయాలు తగ్గవచ్చు కానీ బిల్లు వసూలు ఉండవు నిత్యం ఖర్చు ఉంటుంది.ప్రభుత్వం సకాలంలో బిల్లులు విడుదల చేయకపోతే రైతు డిస్కం నిర్వహణ కష్టం అవుతుంది దీని తో భవిష్యత్తులో వ్యవసాయ విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణ వైపు అడుగులు పడుతాయి.తెలంగాణ రాష్ట్ర విద్యుత్ స్వయం సమృద్ధి సాధన, స్వయం ప్రతిపత్తి ఉండాలి. కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తో విద్యుత్ రంగంలో సంస్కరణలు ను , స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్ల ను తిరస్కరించాలి. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీనియర్ నాయకులు యం సుబ్బారావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మేరగు రమణ, బివికె జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ నవీన్ రెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, రైతు సంఘం జిల్లా నాయకులు ప్రతపనేని వెంకటేశ్వరరావు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, కుసుపూడి మధు,నాగంళ్ళ శ్రీధర్,పాపారావు, గోవిందరావు, నాగేశ్వరరావు రామారావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి మృతి



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కన్నుమూశారు. ఆయన మరణవార్తతో రాజకీయ వర్గాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. గాదె వెంకటరెడ్డి ప్రకాశం జిల్లా పావులూరుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేదురుమల్లి జనార్ధనరెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య మంత్రివర్గాల్లో మంత్రిగా సేవలందించారు. అనంతరం టీడీపీ, వైఎస్సార్‌సీపీల్లో కూడా కొనసాగారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.


# జనాజా సేవలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం పమ్మి గ్రామంలో నన్నే బచ్చా (86) ( అబ్బాస్ మియా), అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతూ అకాల మరణం పొందారు. వీరికి కుమార్తె ఒక కుమారుడు ఉన్నారు. మగ్రిబ్ సమయంలో పమ్మి గ్రామంలోని మసీదు నందు పక్కనే ఉన్న కబ్రిస్తాన్లో అంత్యక్రియలు నిర్వహించారు. మత పెద్దలు వీరికి జన్నత్ ప్రాప్తించాలని ప్రత్యేకంగా దువా చేసి జనాజా కార్యక్రమం నిర్వహించారు. జనాజా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి, రాజ్యాంగ పరిరక్షణ వేదిక పాలేరు డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ నజరుద్దీన్, ఇస్లాంపేట రాజ్యాంగ పరిరక్షణ వేదిక గౌరవ సలహాదారులు జానిమియా అక్బర్, నజీర్ తదితరులు జనాజ సేవలో పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ శుభ వార్త

**– ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షాలు**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఓవైపు ఎండలు, మరోవైపు వానలు, సూపర్ ఎల్నినో అంటూ వస్తున్న వార్తలతో సతమతమవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. ఈ ఏడాది సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. 2026 నైరుతి రుతుపవనాల కాలానికి సంబంధించి ఐఎండీ శుక్రవారం తన తుది దీర్ఘకాలిక వాతావరణ అంచనాలను విడుదల చేసింది. ఈ సీజన్‌లో తెలంగాణలో సాధారణం, అంత కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది.ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌తో కూడిన మధ్య తెలంగాణ ప్రాంతాల్లో ఈసారి భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. అటు ఆంధ్రప్రదేశ్‌లోని మధ్య కోస్తా ప్రాంతాల్లో కూడా రుతుపవనాల ప్రభావం అనుకూలంగా ఉండనుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ వర్షాలు ఉభయ రాష్ట్రాల్లోని వ్యవసాయ రంగానికి, తాగునీరు, భూగర్భ జల వనరుల పునరుద్ధరణకు ఎంతో ఊరటనిస్తాయని నిపుణులు భావిస్తున్నారు.

**- దేశవ్యాప్తంగా 'సూపర్ ఎల్ నినో' ఆందోళన**

తెలుగు రాష్ట్రాలకు సానుకూల అంచనాలు ఉన్నప్పటికీ, దేశవ్యాప్త పరిస్థితి మాత్రం కొంత ఆందోళనకరంగానే ఉండేలా కనిపిస్తున్నట్లు ఐఎండీ అంచనా వేసింది. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న 'సూపర్ ఎల్ నినో' ప్రభావం కారణంగా దేశంలోని ఇతర ప్రాంతాలలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఇది దేశవ్యాప్తంగా రుతుపవనాల విస్తరణ పై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. వాతావరణంలో నెలకొన్న ఈ అనిశ్చితి దృష్ట్యా, లభించే ప్రతి నీటి చుక్కను ఆచితూచి, పొదుపుగా వాడుకోవాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**–ఇబ్రహీంపట్నం శాసనసభ్యుడు మల్రెడ్డి రంగారెడ్డి.**

**–మంచాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్మ నరేందర్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మే 29:శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్మ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి 3౦-05-2026 శనివారం రోజు మంచాల మండలం లోని పలు గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికిగాంధీభవన్ లో అత్యవసర సమావేశం ఉన్నందున ఉదయం ఉన్న కార్యక్రమం సమయాన్ని మధ్యానానికి మార్చడం జరిగింది.మధ్యాహ్నం 03:00 గం" లకు" జాపాల గ్రామం.3:30 ని" లకు రంగాపూర్.

4:00 గం" లకు చీదేడు.4:30 ని" లకు ధాత్ పల్లి.

సాయంత్రం 5:30 ని" లకు ఇబ్రహీంపట్నం క్యాంపు ఆఫీస్ (ప్రజా భవన్)లో మంచాల మండలం లోని 53 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణి చేస్తారు.కావున ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గం లోని,అధికారులు, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,మీడియా మిత్రులు రావాల్సిందిగా కోరడమైనది.

# బస్సు సౌకర్యం లేక మండల ప్రజల అవస్థలు

**ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని డిపో మేనేజర్‌కు వినతి**



వికారాబాద్ మే 29 నేటి శుభోదయ :పరిగి నియోజకవర్గంలోని చౌడాపూర్ మండల ప్రజలు సరైన ప్రయాణ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చౌడాపూర్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు లింగం ముదిరాజ్ తెలిపారు. మండల ప్రజల సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రజాప్రతినిధులతో కలిసి షాద్‌నగర్ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా లింగం ముదిరాజ్ మాట్లాడుతూ గతంలో షాద్‌నగర్ నుండి చౌడాపూర్ వరకు ఆర్టీసీ బస్సు నడిచేదని, రహదారి సరిగా లేకపోవడంతో బస్సు రాకపోకలు నిలిచిపోయాయని తెలిపారు. ప్రస్తుతం మండల ప్రజలు జిల్లా కేంద్రాలకు, పట్టణాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ముఖ్యంగా ఉద్యోగాలు, విద్య, వైద్య అవసరాల కోసం ప్రయాణించే ప్రజలకు సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. అలాగే పట్టణాల నుంచి మండలానికి విధులు నిర్వహించేందుకు వచ్చే ఉద్యోగులు కూడా రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.మండల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని షాద్‌నగర్ నుండి చౌడాపూర్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిపో మేనేజర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు సలీం, గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాల్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# వరదల నివారణ కు ముందస్తు చర్యల పై దృష్టి పెట్టండి

**– పునరావాస కేంద్రాల ను గుర్తించి సౌకర్యాల కల్పించండి**

నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: వరదల నివారణ చర్యలకు సంబంధించి ముందస్తు చర్యలు తీసుకోవాలని నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం డిజిస్టార్ మేనేజ్మెంట్ సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో విపత్తులను ఎదుర్కునేందుకు మండల యంత్రాంగం విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. రానున్న వర్షాలు, వరదల వలన ఏ ఒక్కరికి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు ' తీసుకోవాలని సూచించారు. పాలేరు ఏటి పరివాహక ప్రాంతం లోని గ్రామాల ప్రజలను వరదల పై అవగాహన కల్పించాలని కోరారు.మండలం లోని బోదులబండ, పైనంపల్లి, కట్టుకాసారం, చెరువుమాధారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రాలనుఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాలలో అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు. జూలై, ఆగస్టు లో పాలేరు ఏటి ప్రాంతాల లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వరదల నివారణ కోసం పని చేయాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ల ను గుర్తించి...ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ప్రతిపాధనలు పంపాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, మండల విద్యాశాఖాధికారి చలపతిరావు, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, ఏఎస్సై కోటేశ్వరరావు, ఐకేపీ ఏపీయం సురేందర్, ఆయా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేడు సినీ నటుడు కృష్ణ జన్మదినం



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలుగు చలనచిత్రాలకు జేమ్స్ బాండ్ అంబాసిడర్ మన నటశేఖరుడు జేమ్స్ బాండ్ కృష్ణ తెలుగు చలన చిత్ర పరిశ్రమలు ఎన్నో నూతన వరవడులను సృష్టించిన ఘనుడు ఘట్టమనేని. తెలుగు చలనచిత్ర పరిశ్రమకు స్కోప్ కలర్ చిత్రాలను అందించిన తొలి నటుడు జేమ్స్ బాండ్ కృష్ణ. డిటెక్టివ్ కౌబాయ్ చిత్రాల కు దిట్ట మన నట శేఖర్. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిగా అతని జీవిత చరిత్రను కళ్ళకట్టుకునేలా జీవించి యువతకు స్ఫూర్తినిచ్చిన కృష్ణుడు నట శేఖరుడు. నిర్మాతల పాలిట కల్పవృక్షం అతను. మంచికి మారుపేరు మానవతకు నెలవు తుఫాన్ బాధితుల కరువు కాటకాల కష్టకాలంలో తనదైన శైలిలో చేయూతనిచ్చిన ఘనుడు ఘట్టమనేని. అదే స్ఫూర్తి అదే మార్గదర్శకత్వం వారి వంశం కురాలకు ఇచ్చిన స్ఫూర్తి. అదే బాటలో సేవలను అందిస్తున్న వారసులు హ్యాట్సాఫ్. నటశేఖర జేమ్స్ బాండ్ కృష్ణ జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా వారికి నీరాజనాలు.

## ప్రారంభమైన పాలీ సెట్ కౌన్సిలింగ్ ప్రక్రియ




ఖమ్మం, నేటి శుభోదయ ::: పాలీటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన పాలిసెట్ కౌన్సిలింగ్ స్థానిక ఎస్ ఆర్ బి జిఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకీరుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. తొలిరోజు వివిధ స్లాట్లలో305 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 285 మంది హాజరయ్యారని వెల్లడించారు.జూన్ 1 వరకు కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని విద్యార్థులు వేసవి ద్రుష్ట్యా సకాలంలో హాజరు కావాలని కౌన్సిలింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ చందా సుధాకర్ విద్యార్థులకు సూచించారు.



## మంథని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కుమార్

మంథని, మే-29,నేటి శుభోదయ:మంథని అడిషనల్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఆర్ధ కుమార్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతర్గాం మండలం రాయదండి గ్రామానికి చెందిన కుమార్ పరకాల అడిషనల్ మెజిస్ట్రేట్ కోర్టులో ఏపీపీగా పని చేస్తూన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా పరకాల నుంచి మంథని కోర్ట్ కు బదిలీ అయ్యారు. కుమార్ కి కోర్టు సిబ్బంది పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు.

## జూలూరుపాడు మొక్కజొన్న
## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 29, (నేటి శుభోదయ),జిల్లాలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం జూలూరుపాడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో పరిశీలించారు. ఈ సందర్భంగా గత రాత్రి కురిసిన వర్షాల కారణంగా మొక్కజొన్న నిల్వలు తడిసాయా అనే అంశంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లతో పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టడంతో ఎటువంటి నష్టం జరగలేదని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కేంద్రంలో నిల్వ ఉంచిన మొక్కజొన్న నిల్వలను, నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో 3,600 మొక్కజొన్న బస్తాలు ఉన్నాయని, ఈరోజే మొత్తం లోడింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిన్న ఎన్ని లారీలు లోడింగ్ చేశారో, ఇప్పటివరకు ఎంత పరిమాణంలో మొక్కజొన్నను గోదాములకు తరలించారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు సుమారు 28 వేల బస్తాలను గోదాములకు తరలించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్, కొనుగోలు కేంద్రం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## జూలూరుపాడు మొక్కజొన్న కొనుగోలు
## కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 29, (నేటి శుభోదయ),జిల్లాలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం జూలూరుపాడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో పరిశీలించారు. ఈ సందర్భంగా గత రాత్రి కురిసిన వర్షాల కారణంగా మొక్కజొన్న నిల్వలు తడిసాయా అనే అంశంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లతో పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టడంతో ఎటువంటి నష్టం జరగలేదని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కేంద్రంలో నిల్వ ఉంచిన మొక్కజొన్న నిల్వలను, నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో 3,600 మొక్కజొన్న బస్తాలు ఉన్నాయని, ఈరోజే మొత్తం లోడింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిన్న ఎన్ని లారీలు లోడింగ్ చేశారో, ఇప్పటివరకు ఎంత పరిమాణంలో మొక్కజొన్నను గోదాములకు తరలించారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు సుమారు 28 వేల బస్తాలను గోదాములకు తరలించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్, కొనుగోలు కేంద్రం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ ప్రాథమిక విద్య కు ఆరు పాఠశాలలు ఎంపిక



నేలకొండపల్లి, నేటి శుభోదయ :: పూర్వ ప్రాథమిక విద్య కు మండలంలో ఆరు పాఠశాలలను ఎంపిక చేసినట్లు నేలకొండపల్లి మండల విద్యాశాధికారి బీ.చలపతిరావు పేర్కొన్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం లో పూర్వ ప్రాథమిక విద్య కోసం మండలంలో భైరవునిపల్లి, రాయగూడెం, చెరువుమాధారం, పైనంపల్లి, నాచేపల్లి, నేలకొండపల్లి ఎస్సీ, బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల లను ఎంపిక చేసినట్లు తెలిపారు. నాలుగేళ్ల చిన్నారుల కు ఫ్రీ ప్రైమరీ తరగతులు బోధించనున్నారు. నూతన విద్యా సంవత్సరంలో వాటిని ప్రారంభించే పాఠశాలలకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తారని పేర్కొన్నారు. ప్రతీ పాఠశాలకు ఒక పరిశీలకులు, ఒక ఆయా లను నియమించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయా పాఠశాల లకు అవసరమైన ఫర్నీచర్,ఇండోర్, అవుట్డోర్, ఆట వస్తువులు ఆకట్టుకునే విధంగా గదులను రంగులతో తీర్చిదిద్దటం, ఆటా, పాటలతో బోధన కు అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేసేందుకు నిధులు మంజూరు చేస్తారన్నారు. కావునా ప్రాథమిక విద్య ను చిన్నారులు వినియోగించుకునేలా తల్లిదండ్రులు చూడాలని కోరారు.

## తెలంగాణ మంత్రివర్గ ప్రక్షాళనపై ఊహాగానాలు




వికారాబాద్ మే 29నేటి శుభోదయ:తెలంగాణ రాజకీయాల్లో మంత్రివర్గ ప్రక్షాళనపై చర్చలు జోరందుకున్నాయి. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో జూన్ చివరి వారంలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఆశావహ నేతలు అధిష్టానం చుట్టూ చక్కర్లు కొడుతూ తమ అవకాశాలను బలపరుచుకునే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.ఇటీవల శాసనసభాధ్యక్షుడు గడ్డం ప్రసాద్ కుమార్ ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిసి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని కోరినట్లు సమాచారం. దీంతో ఆయన పేరు మంత్రివర్గ విస్తరణలో ప్రధానంగా వినిపిస్తోంది. వికారాబాద్ జిల్లా రాజకీయాల్లో కూడా ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.రంగారెడ్డి జిల్లాకు చెందిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా మంత్రి పదవుల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాల వారీ సమీకరణాలు, సామాజిక వర్గాల సమతౌల్యం దృష్టిలో పెట్టుకుని అధిష్టానం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.కొత్తవారికి అవకాశమివ్వాలనే ఆలోచనతో కొందరు యువ నేతలకు కూడా ప్రాధాన్యత లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆది శ్రీనివాస్‌కు మంత్రివర్గంలో స్థానం దక్కవచ్చనే ప్రచారం సాగుతోంది. అలాగే పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు కూడా మంత్రి పదవి లభించే అవకాశాలు ఉన్నాయనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.మరోవైపు పనితీరు సరిగా లేని కొందరు మంత్రులకు ఉద్వాసన పలికే అవకాశమున్నట్లు సమాచారం. శాఖల పనితీరు, ప్రజల్లో స్పందన, పార్టీ బలపాటుకు చేసిన కృషి వంటి అంశాలపై అధిష్టానం అంతర్గత నివేదికలు తెప్పించుకుంటున్నట్లు తెలిసింది.మంత్రివర్గ ప్రక్షాళనపై అధికారిక ప్రకటన వెలువడకపోయినా, రాష్ట్ర రాజకీయాల్లో మాత్రం ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది. ఎవరికీ అవకాశం దక్కుతుంది, ఎవరు పదవి కోల్పోతారు అన్న ఉత్కంఠ నాయకుల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

## జూన్ 2న రాష్ట్ర అవతరణ
## దినోత్సవ వేడుకను పకడ్బందీ జరపాలి

**- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**-సంబంధిత అధికారులను ఆదేశించారు.**



బ్రహింపట్నం(నేటి శుభోదయ)ప్రతినిధి మే 29:రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2న నిర్వహించే వేడుకలకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్ని శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొంగరకలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర జిల్లా ప్రగతి నివేదికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమ వేదికను పూలతో అందంగా అలంకరించాలని ఉద్యానవన శాఖ అధికారికి సూచించారు. అలాగే అవసరమైన ఏర్పాట్లు, అమరవీరుల స్తూపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు, వివిధ శాఖలకు సంబంధించిన ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు తదితర కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో ఆయా శాఖలు తమ శాఖల ప్రగతి నివేదికలను జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమ సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి (డీఈఓ) సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, కలెక్టరేట్ పరిపాలన అధికారి (ఏఓ) సునీల్, జిల్లా స్థాయి అధికారులు, పోలీసు శాఖ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా
## సవరణ కార్యక్రమం వేగవంతం చేయాలి


**: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 29, (నేటి శుభోదయ),ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ఐడీఓసీ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, ఐ డి ఓ సి కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, స్వచ్ఛమైన ఓటరు జాబితాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా, ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని వివరించారు.ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, అర్హులైన ప్రతి ఓటరును ఓటరు జాబితాలో చేర్చాలని అదేవిధంగా అనర్హులైన ఓటర్లను తొలగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ అనంతరం
## ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ వర్తింప చేయాలి

**కె.యం.చంద్రకాంత్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కాడెంపల్లి వెంకటయ్య**



వికారాబాద్ మే 29నేటి శుభోదయ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (విషయంలో ఉద్యోగులకు జరుగుతుందని టీఎస్ సిపిఎస్ఈ యు జిల్లా కార్యదర్శి వెంకటయ్య పేర్కొన్నారు. కుల్కచర్ల తహశీల్దార్ మనోహర్ చక్రవర్తికి వినతిపత్రం ఇచ్చి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నట్లు తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా శాఖ పేర్కొంది.రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కాడెంపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మురహరినాథ్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేయబోతున్న హెల్త్ స్కీమ్ లో పథకంలో సిపిఎస్ ఉద్యోగులకు రిటైర్మెంట్ అనంతరం వైద్య సదుపాయం కల్పించకపోవడం తీవ్ర అన్యాయమన్నారు.ఉద్యోగ జీవితమంతా ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత కూడా సదుపాయం కొనసాగించాలని డిమాండ్ చేశారు.కె.యం.చంద్రకాంత్ మాట్లాడుతూ ఒకవేళ రిటైర్మెంట్ అనంతరం ఈ హెచ్ ఎస్ సదుపాయం కల్పించలేని పరిస్థితి ఉంటే, ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగుల జీతాల నుండి ప్రతినెల కోత విధిస్తున్న 1.5 శాతం మ్యాచింగ్ కంట్రిబ్యూషన్ మొత్తాన్ని నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.ఉద్యోగుల స్పష్టమైన లిఖితపూర్వక సమ్మతి లేకుండా జీతాల నుండి ఎటువంటి కోతలు విధించే అధికారం ఎవరికీ లేదని,మా జీతం -- మా కష్టార్జితంఅనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సిపిఎస్ ఉద్యోగుల హక్కులను పరిరక్షించే విధంగా స్పష్టమైన విధి విధానాలు విడుదల చేసి, రిటైర్మెంట్ అనంతరం కూడా ఈ హెచ్ ఎస్ సదుపాయం వర్తింప చేయాలని టీఎస్ సిపిఎస్ ఈ యు నాయకులు కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీ ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రవికుమార్,సభ్యులు వెంకటయ్య పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి బస్వరాజ్,సంతోష్, స్వప్న,రమాదేవి,శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలను కాదని సంపన్నులకు అప్పగిస్తారా...


**- ఎన్నెస్పి ఆక్రమణలను తొలగించకుంటే ఆందోళన- గ్రీన్బెల్ట్ ఏర్పాటు ఏమైంది...- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్- ఆక్రమణలను పరిశీలించిన సిపిఐ బృందం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: నిలువ నీడ లేక ఎన్నెస్పి కాలువ కట్టలపై గుడిసెలు వేసుకుంటే బలవంతంగా తొలగించిన రెవెన్యూ, పోలీస్ అధికారులు సంపన్నులు అక్రమిస్తే ఎందుకు నోరెత్తడం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రశ్నించారు. పేదలకు ఒక రీతి, సంపన్నులకు మరో రీతిగా చట్టంలో రాసి ఉందా అని అలా ఉంటే అధికారులు వెంటనే స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మంలోని ఎన్నెస్పి స్థలాల ఆక్రమిత ప్రాంతాలలో సిపిఐ బృందం పర్యటించింది. పేదల గుడిసెలను తొలగించి గ్రీన్బెల్ట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రదేశాల్లో యధేచ్ఛగా నిర్మాణాలు జరుగుతుండటాన్ని పరిశీలించారు. అధికారులు, ఉద్యోగ విరమణ చేసిన అధికారులు, రాజకీయ నాయకులే ఈ ఆక్రమణ దారుల్లో ఉన్నారని సురేష్ తెలిపారు. పేదల గుడిసెలను తొలగించేందుకు న్యాయస్థానాలను ఆశ్రయించి నిర్దాక్షిణ్యంగా ఎన్నెస్పి కాలువ కట్టలపై పేదల గుడిసెలను తొలగింపజేసిన రాజకీయ నాయకులే ఇప్పుడు స్థలాలను ఆక్రమించి షెడ్లు వేయడం శోచనీయమన్నారు. ఎన్నెస్పి మేజర్ 2లో 66 అడుగుల వెడల్పున నాగార్జున సాగర్ కాలువ ఉన్నట్లు అధికారులు ధృవీకరించారని 12వ డివిజన్లో అష్టలక్ష్మి దేవాలయం ముందు భాగంలో ఓ వ్యాపారితో మొదలైన ఆక్రమణ గొల్లగూడెం రోడ్డు వెంబడి యధేచ్ఛగా సాగుతుందన్నారు. ఇప్పటికే కొందరు తమ నిర్మాణాలను పూర్తి చేయగా మరి కొందరు గతంలో ప్రభుత్వం వేసిన ఫెన్సింగ్లను తొలగించి ఆక్రమణలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని సురేష్ తెలిపారు. కొందరు రాజకీయ నాయకులు ప్రోద్బలంతోనే ఇది జరుగుతుందని ఇందులో కొందరు కేవలం స్థలాల ఆక్రమణ కోసమే పార్టీలు మారారని సురేష్ ఆరోపించారు. పేదల గుడిసెలను తొలగించి గ్రీన్బెల్ట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన అధికారులు గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయకపోగా ఆక్రమణలను పట్టించుకోవడం లేదన్నారు. ఆక్రమణలను తొలగించకపోతే తిరిగి పేదల చేత ఈ స్థలాలను ఆక్రమించుకుని నివాసాలు ఏర్పాటు చేస్తామని సురేష్ హెచ్చరించారు. అధికార పార్టీకి చెందిన కొందరి ప్రోద్బలమే ఈ ఆక్రమణలకు కారణమని ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ విషయాన్ని గుర్తెరిగి తగు చర్యలు తీసుకోవాలని సురేష్ డిమాండ్ చేశారు. పరిశీలిన బృందంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి , రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, సిపిఐ నాయకులు ఉపేందర్, నర్సింహారావు, సైదులు, మదూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**బీ.ఎల్.ఓ లు ఇంటింటిని సందర్శిస్తూ సమగ్ర పరిశీలన జరపాలి. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి. కలెక్టర్లు,ఈ.ఆర్.ఓలు,ఏ.ఈ.ఆర్.ఓలతో వీడియో కాన్ఫరెన్స్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 29 నేటి శుభోదయ :స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకంగా,పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు.శుక్రవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,ఈ.ఆర్.ఓలు,ఏ.ఈ.ఆర్.ఓ లతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అమలు తీరుపై శిక్షణ,ఓటరు మ్యాపింగ్ పురోగతిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.1950 నుంచి ఇప్పటి వరకు దాదాపు 10 పర్యాయాలు ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సీ.ఈ.ఓ తెలిపారు.ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు,మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు,డబుల్/డూప్లికేట్ ఎంట్రీల తొలగింపు జరుగుతుందని అన్నారు.1అక్టోబర్ 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించబడుతుందని స్పష్టం చేశారు.జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు.ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని,అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని,అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా నిశిత పరిశీలన జరపాలని సూచించారు.ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని,1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ప్రతి బీ.ఎల్.వో వద్ద ఎన్యుమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.బీ.ఎల్.ఓలకు ఎస్.ఐ.ఆర్ అమలు విధి విధానాలు,ఫీల్డ్ వెరిఫికేషన్ గురించి,ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన ఏర్పడేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.డ్రాఫ్ట్ జాబితా విడుదల అనంతరం మ్యాపింగ్‌లో లోపాలు ఉంటే సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.భారత పౌరసత్వ నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.1జూలై 1987కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని,తల్లిదండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు. 1జూలై 1987 నుంచి 2డిసెంబర్ 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రి ఎవరిదైనా ఒకరి ధ్రువపత్రం సమర్పించాలని,2డిసెంబర్ 2004 తర్వాత జన్మించిన వారు తల్లిదండ్రులు ఇద్దరి ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుందని సూచించారు.జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని,ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు,క్లెయిమ్‌లు,దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు.జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు,క్లెయిమ్‌ల స్వీకరణ ఉంటుందని,సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించడం జరుగుతుందని సీ.ఈ.ఓ వెల్లడించారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ భుజంగరావు,ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,నిజామాబాద్ ఆర్.డీ.ఓ రాజేంద్రకుమార్,బాన్సువాడ ఆర్.డీ.ఓ రవీందర్ రెడ్డి,బోధన్ ఆర్డీఓ విజయ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు,ఏ.ఈ.ఆర్.ఓలు పాల్గొన్నారు.




## ఐకేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**- గ్రామ దీపికలను ఏపీయం అసభ్య పదజాలంతో దూషించారని ఆరోపణ**

**- కార్యాలయం గేట్ వద్ద ధర్నాకు దిగిన గ్రామదీపికలు**




నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: గ్రామ దీపికలను ఏపీఎం అసభ్య పదజాలంతో దూషించారని, మండల మధర్ థెరిస్సా (ఐకేపీ) కార్యాలయం వద్ద శుక్రవారం గ్రామ దీపికలు ధర్నా నిర్వహించారు. ఆరుపులు, కేకలతో కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామదీపికలు నిరవదిక సమ్మె చేస్తున్న వారి గురించి స్థానిక ఐకేపీ ఏపీయం కె.సురేందర్ కార్యాలయంలో గ్రామదీపికల గురించి అసభ్యంగా మాట్లాడారని, గ్రామదీపికలకు సమాచారం అందింది. దీంతో వారంతా ఐకేపీ కార్యాలయం వద్ద ఏపీయం ను ప్రశ్నించారు. తాను ఎవరిని కించపరిచే విధంగా అనలేదన్నారు. దీంతో గ్రామదీపికలు నిలదీశారు. ఇరువర్గాల మధ్య 'తీవ్ర స్థాయిలో వివాదం జరుగుతుండగా కార్యాలయం సిబ్బంది కిటికల నుంచి వీడియో లు తీయటంతో మరింత కోపాద్రిక్తులైయ్యారు. ఆరుపులు, కేకల మధ్య కార్యాలయం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కార్యాలయం ప్రధాన గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం కె. సురేందర్ మాట్లాడారు. తాను అలా అనలేదని, ఒకవేళ అన్నట్లుగా భావించి ఉంటే క్షమాపణ చెబుతున్నా అన్నారు. దీంతో ఆందోళనను విరమించారు. ఈ సందర్భంగా గ్రామదీపికల సంఘం జిల్లా నాయకురాలు రాజపుత్ర పార్వతీబాయి మాట్లాడారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.



## బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తే కేసులు తప్పవు : యస్. ఐ








చింతూరు, నేటి శుభోదయ ::: బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తే కేసులు తప్పవని చింతూరు ఎస్ఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేయవద్దని చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామమన్నారు . మే నెలలో 28 పెట్టి కేసులు పెట్టామని తెలిపారు .చింతూరు మండలం ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో డ్రోన్ ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని,అలాగే ఇకపై ఎవరైనా గంజాయి సేవించడం జరిగితే గంజాయి టెస్ట్ కిట్ తో పరీక్షించడం జరుగుతుందని,డ్రగ్ టెస్ట్ పాజిటివ్ వచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

## నేడు పాలేరు మహోత్సవాలలో ముగింపు వేడుకలు

**– హాజరుకానున్న ఉమ్మడి జిల్లా ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: పాలేరులోని అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్ర మహోత్సవాలలో భాగంగా చివరి రోజు శనివారం ముగింపు వేడుకలను నిర్వహిస్తున్నట్లు పాలేరు మేరీ మాత పుణ్యక్షేత్రం విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ తెలిపారు. ముగింపు వేడుకలకు ఉమ్మడిజిల్లా ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలియజేశారు. పాలేరులో సాయంత్రం ఐదు గంటలకు మరియతల్లి తేరుప్రదక్షణ అనంతరం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ఆధ్యాత్మిక ప్రసంగం ఉంటాయని తెలియజేశారు. ప్రత్యేక ప్రార్థన అనంతరం ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు ఉంటాయని పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ తెలియజేశారు.

## వ్యాపారస్తులు సమయం పాటించాలి..!

**పోలీస్ అధికారుల హెచ్చరిక:**



హనుమకొండ జిల్లా ప్రతినిధి:( మౌళి ఆర్షం) :నేటి శుభోదయ :మే 29; ఆత్మకూర్ జాతీయ రహదారి ఇరువైపునున్న అన్ని వ్యాపార దుకాణాలు రాత్రిపూట సమయం పాటించాలని ఆత్మకూరు సిఐ సంతోష్ తెలిపారు. హనుమకొండ ములుగు జాతీయ రహదారి 163 గుడిపాడు సెంటర్ ప్రధాన కూడలిలో నిత్యం రద్దీతో ఉంటుంది. ఈ కూడలిలో చాలాసార్లు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ నిత్యం ప్రయాణికులు రద్దీగా ఉంటారు. అందువల్ల హనుమకొండ వైపు, పరకాల వైపు ,ములుగు వైపు ఉన్న, హోటల్స్ ,పండ్ల వ్యాపార దుకాణాలు, పాన్ షాప్ లు, స్వీట్ దుకాణాలు ఇతర షాపులన్నీ రాత్రి గం 10:30 నిమిషాలకే మూసివేయాలని పోలీసులు హెచ్చరించారు.పోలీసులు అధికారులు శుక్రవారం నాడు ఇక్కడ వ్యాపారస్తులందరికీ నోటీసులు జారీ చేశారు. రోడ్డు నిబంధనలు, శాంతిభద్రతల నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. రాత్రి 10:30 కి షాపులు మూసివేయని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయబడునని నోటీసులో హెచ్చరించారు. గుడిపాడు ప్రధాన కూడలిలో నుండి అనేక సుధీర ప్రాంతాలకు ప్రక్క రాష్ట్రాలు జిల్లాలకు, కాలేశ్వరం ఎటునాగారం కరీంనగర్, విజయవాడ ప్రాంతాలకు భారీ వాహనాలు నిత్యం తిరుగుతుంటాయి. ఈ సెంటర్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో నుండి ఇక్కడ ట్రాఫిక్ ను ఎప్పుడు మానిటరింగ్ చేస్తుంటారని తెలిసింది. అందును బట్టి అన్ని రకాల వ్యాపారస్తులు పోలీసులకు సహకరించి శాంతి భద్రతలు,రోడ్డు ప్రమాదాలు జరగకుండా వ్యాపారస్తులు సహకరించాలని పోలీసులు కోరుతున్నారు.

## శ్రీ భాషిత పాఠశాల 22 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 29 నేటి శుభోదయ :ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాల 22వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలు సంప్రదాయ పద్ధతిలో జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా నిర్వహించిన "పేరెంట్స్ రిల్ కాంటెస్ట్" లో తల్లిదండ్రులు పాఠశాలపై తమ అనుభవాలను,మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమం అందరిలో ఆనందాన్ని,భావోద్వేగాలను కలిగించింది.తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు పలు ఆసక్తికరమైన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ.... శ్రీ భాషిత స్కూల్ ఫౌండేషన్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.మన పాఠశాల స్థాపించబడిన కేవలం ఒక ఆరంభం మాత్రమే కాదు.. ఎన్నో కలల ఆశలు,లక్ష్యాలకు నాంది పలికిన గొప్ప రోజు.ఈ ప్రయాణంలో మాకు అండగా నిలిచిన ప్రతి తల్లిదండ్రులకి,అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు,ప్రతిభతో పాఠశాలకు పేరు తీసుకొస్తున్న విద్యార్థులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.మన పాఠశాల ఎప్పుడు విద్యతో పాటు విలువలు,క్రమశిక్షణ,సంస్కారం,జీవిత నైపుణ్యాలను కూడా పిల్లలకు అందించేందుకు కృషి చేస్తుంది.ప్రతి విద్యార్థి భవిష్యత్తు మన ఆశయం.ఈ ప్రత్యేక సందర్భంగా మన పాఠశాల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ....భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలను కలిసి సాధిద్దాం అని కోరుకుంటున్నాను అని చెప్పారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పోలపల్లి సుందర్,పాఠశాల డైరెక్టర్ కమల,సుమాలిని ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెరిగిన పెట్రోల్ డిజిల్ ధరలను వెంటనే తగించాలి

**: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్**



దమ్మపేట, నేటి శుభోదయ :: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకొని పెంచిన నిత్యావసర సరుకులు ధరలను తగ్గించాలని శుక్రవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు పండూరి వీరబాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక ధరలు నియంత్రించడానికి మెమోరండాన్ని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రామ్ నరేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా పందురి వీరబాబు మాట్లాడుతూ మే 15 తారీకు నుండి 25వ తారీకు వరకు పది రోజుల వ్యవధిలో నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచింది అన్నారు. నాలుగు విడతలుగా పెట్రోల్ 7ఏడు రూపాయలు డీజిల్ పై 7 రూపాయలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాన్ని మోపింది అన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వలన రవాణా చార్జీలు పెరిగి నిత్యవసర సరుకుల ధరలు ఇతర ధరలు పెరికి సామాన్యులు జీవించలేని పరిస్థితి ఏర్పడింది అన్నారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోయం లక్ష్మయ్య, కుంజా పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకంలో జాప్యం తగదు

**రాజకీయ పార్టీలకు కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 29 నేటి శుభోదయ :బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం విషయంలో రాజకీయ పార్టీలు జాప్యం చేయకుండా,బీ.ఎల్.ఏ ల నియామకం జాబితాను నిర్ణీత ఫార్మాట్ లో సత్వరమే అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ అమలులో బీ.ఎల్.ఏ ల పాత్ర ఎంతో క్రియాశీలకం అయినందున వారి నియామకంలో తాత్సారం తగదని హితవు పలికారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఈ.ఆర్.ఓలు,ఏ.ఈ.ఆర్.ఓలతో కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అమలు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.పారదర్శతతో కూడిన ఓటరు జాబితా రూపకల్పన కోసం ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎస్.ఐ.ఆర్ ను అమలు చేస్తోందని,ఈ మేరకు నిర్ణీత షెడ్యూల్ ను కూడా వేలువరించిందని గుర్తు చేశారు.దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సంఘంచే గుర్తింపు కలిగిన అన్ని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకుని,నిర్ణీత ఫార్మాట్ లో వారి వివరాలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఈ.ఆర్.ఓలను ఆదేశించారు.బీ.ఎల్.ఏల నియామకం కోసం ఇప్పటికే రాజకీయ పార్టీలను లిఖిత పూర్వకంగా కోరినప్పటికీ,ఇంకనూ వివరాలు అందించలేదని అన్నారు.కేవలం ఒక పార్టీ మాత్రమే రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన బీ.ఎల్.ఏ ల వివరాలు సమర్పించిందని తెలిపారు.ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అమలుకు సంబంధించి బీ.ఎల్.ఏ లకు శిక్షణ తరగతులు నిర్వహించాల్సి ఉందని,అంతేకాకుండా ముసాయిదా ఓటరు జాబితాలోని అంశాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే,బీ.ఎల్.ఏలు వాటిని ప్రస్తావించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు. బీ.ఎల్.ఏల తక్షణ నియామకం ఆవశ్యకతను గుర్తిస్తూ,ఆయా పార్టీలు వెంటనే నియామక జాబితాను అందించాలని అన్నారు.కాగా ఈ.ఆర్.ఓల స్థాయిలో ప్రతీ వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అమలు తీరు గురించి వారికి వివరాలు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో బీ.ఎల్.ఓలు ప్రతి ఇంటిని సందర్శించి ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు.బీ.ఎల్.ఓ లకు సహకారం అందించేందుకు వీలుగా వాలంటీర్లను సమకూర్చాలని,చనిపోయిన,శాశ్వతంగా వలస వెళ్ళిన,రెండు చోట్ల పేర్లు కలిగిన ఓటర్లను మ్యాపింగ్ సందర్భంగా ఖచ్చితంగా గుర్తించేలా చూడాలన్నారు.తప్పులు లేకుండా ఎన్యుమరేషన్ ఫారం ఎలా నింపాలి అనే దానిపై బీ.ఎల్.ఓలకు సమగ్రంగా అర్థమయ్యే రీతిలో శిక్షణ అందించాలని ఆదేశించారు.అన్ని పోలింగ్ బూత్ ల పరిధిలో వీ.ఐ.పీలు,వీ.వీ.ఐ.పీ ఓటర్లు ఉంటే,వారి మ్యాపింగ్ పూర్తయ్యిందా లేదా అన్నది ఈ.ఆర్.ఓలు స్వయంగా పరిశీలన జరపాలని సూచించారు.ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అమలు తీరు,ప్రగతి గురించి రోజువారీగా ఆన్లైన్ లో వివరాలు పొందుపర్చాల్సి ఉంటుందని,దీనిని దృష్టిలో పెట్టుకుని సాంకేతిక సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు.మ్యాపింగ్ లో పొరపాట్లకు తావులేకుండా పక్కాగా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు,ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,నిజామాబాద్ ఆర్.డీ.ఓ రాజేంద్రకుమార్,బాన్సువాడ ఆర్.డీ.ఓ రవీందర్ రెడ్డి,బోధన్ ఆర్డీఓ విజయ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు,ఏ.ఈ.ఆర్.ఓలు పాల్గొన్నారు.




## బోనకల్ మండల కేంద్రంలో ఐదవ రోజు కొనసాగిన వివోఏ ల సమ్మె...



రాథోడ్, బోనకల్ మే 29 :: సమస్యల పరిష్కారానికై ఐకెపి వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం ఐదవ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా వారు బోనకల్ మండల వివోఏ అధ్యక్షురాలు బోయినపల్లి దివ్య మాట్లాడుతూ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపట్టినట్లు తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం అందుతున్న స్వల్ప వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ వర్తింపు చేయాలని,అర్హులైన వివోఏ లకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని,సాధారణ , ఆరోగ్య భీమా సౌకర్యం రూ. 20 లక్షలు కల్పించాలని, 58వ జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు నిర్వహించిన సమ్మె కార్యక్రమంలో బోనకల్ మండలనికి చెందిన వివోఏలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండలం ఏపిఎం కొట్టే వెంకటేశ్వర్లు, సీసీ నాగమణి, శిరోమణి, వెంకట్ రావమ్మ, అకౌంటెంట్ రత్నకుమారి, కంప్యూటర్ ఆపరేటర్ రవి, హెచ్సిసి సీఈవో సాయి, వివోఏ మండల సంఘం మండల అధ్యక్షులు బోయినపల్లి దివ్య, ఉపాధ్యక్షులు మీరాబి , కార్యదర్శి దారెల్లి దివ్య , కోశాధికారి ఉష,సహయ కార్యదర్శి ప్రమీల,మరియు వివోఏల సంఘం సభ్యులు సజ్జన, కృష్ణవేణి, శ్రావణి, శాంతి, రమాదేవి, వివో ఏ పైడిపల్లి కృష్ణ, వివో ఏ బలగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను మోడీ ప్రభుత్వం విడనాడాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్.**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 29 నేటి శుభోదయ :కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జాతీయ కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ....కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్,డీజిల్,గ్యాస్,నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందన్నారు.అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నా ఇంధన ధరలు పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.వెంటనే పెట్రోల్,డీజిల్,గ్యాస్,నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలన్నారు.ఎస్.ఐ.ఆర్ పేరుతో తమ పార్టీని భిన్నిస్తున్న వారి ఓటు హక్కును కాలరాసే కుట్రలు చేయడం బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం మానుకోవాలన్నారు.వెంటనే ఎస్.ఐ.ఆర్ ను రద్దు చేయాలన్నారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికే భారత ఆర్థిక రంగాన్ని,ప్రజల జీవన స్థితిగతులను చిన్నాభిన్నం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని హితవు పలికారు.లేనిచో ప్రజలు,ప్రజాసంఘాలు,వామపక్ష,ప్రతిపక్ష పార్టీలు కలిసి తగిన బుద్ధి చెప్తాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు




ఎం.నరేందర్,జిల్లా నాయకులు ఎం.వెంకన్న,డి.రాజేశ్వర్,కే.గంగాధర్,ఎం.సుధాకర్ వివిధ ప్రజాసంఘాల బాధ్యులు కే.సంధ్యారాణి,కే.గణేష్,ఎల్.అనిల్ కుమార్,అషర్,సాయిబాబా, ఒడ్డెన్న,సాయరెడ్డి, భాస్కరస్వామి, విఠల్,అమూల్య, రమేష్,చరణ్,సాయిలు, గంగాధర్,సృజన్, మానస, లక్ష్మి,లలిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ఒకేసారి రెండు బోర్లు వేయించి ప్రజలకు కష్టాలు తీర్చిన సర్పంచ్ వినోద్ రాథోడ్



( నేటి శుభోదయ మహేశ్వరం మే 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామ సర్పంచ్.. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా.. ముందుకు దూసుకెల్లడం జరుగుతుంది గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా నీటి కష్టాలతో ప్రజలు ఇబ్బందులు పడడం చూసి ఎన్నికలలో గెలిచిన వెంటనే గ్రామంలో నీటి కష్టాలు లేకుండా చేస్తానని చెప్పడంతో పాటు.. గ్రామ ప్రజలకు రెండు బోర్లు ఒకేసారి వేయించి నీటి సౌకర్యాన్ని కల్పించారు ప్రజలందరూ గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఇలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ప్రత్యేకంగా గ్రామ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు ఎలాంటి సమస్యలైనా గ్రామంలోనే పరిష్కరించే విధంగా సహకరిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలు ఒక్కొక్కటిగా ప్రతి సమస్య తీర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలియజేశారు అలాగే



గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా.. దాదాపు రెండు కిలోమీటర్లు వెళ్లి వృద్ధాప్య పింఛన్లు తీసుకోవడం జరిగింది ఇప్పుడు గ్రామంలోనే స్వయంగా ఇప్పించడం గ్రామస్తులు ఆర్షం వ్యక్తం చేస్తున్నారు యొక్క కార్యక్రమంలో.కాట్రావత్ వినోద్ రాథోడ్ సర్పంచ్ గారు ,ఉప సర్పంచ్ రాజు నాయక్, మాజీ సర్పంచ్ రాములు నాయక్ గారు,వార్డు సభ్యులు శ్రీను,బాబు లాల్,సేవ్య,గ్రామ నాయకులు, , సురేష్,హరిచంద్,రాంసింగ్య నాయక్ భాస్కర్, మోహన్,వెంకటేష్ , బాబు ,శ్రీకాంత్,వెంకటేష్,మధు పాల్గొన్నారు

## తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ జండా పండుగ విజయవంతం చేయండి. బేగరీ రాజు

**టిఆర్ఎస్ పార్టీ నాయకులు బేగరి రాజు**




( నేటి శుభోదయ మహేశ్వరం మే 29:) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగాశ్రీ మే 20 నుండి జూన్ 20 తేది వరకు తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా పండుగ లో భాగంగా శనివారం నాడు మొయినాబాద్ మండలంలో టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగ విజయవంతం చేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు బేగరి రాజు అన్నారు ఈ సందర్భంగా శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి లు మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్, ఆదర్శంగా తీసుకొని వాటిని స్థాపించడం జరిగింది. శనివారం నాడు తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ మొయినాబాద్ కు వస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని జెండా పండుగను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు శనివారం ఉదయం 9.గంటలకు వీసా తిరుపతిగా పేరు పేరుందిన చిలుకూరు బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు, అనంతరం 10.గంటలకు మొయినాబాద్ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తారు, అక్కడి నుండి సురంగల్ గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు గాండ్ల సంతోష్ కుమార్ నూతనంగా బస్టాండ్ నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారని ఈ సందర్భంగా మీడియాకు తెలియజేశారు

## మహేశ్వరం మండలానికి ఉచిత పాఠ్యపుస్తకాలు చేరిక

**జూన్ 1 నుండి పాఠశాలలకు పంపిణీ**

**డాక్టర్ వి . కస్నా నాయక్ ఎంఈఓ .మహేశ్వరం .**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 29:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని విద్యార్థులకు 2026--27 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఉచిత పాఠ్యపుస్తకాలు రామంతాపూర్ బుక్ డిపో నుండి మండలానికి చేరినట్లు మండల విద్యాధికారి వి. కాస్నా నాయక్ తెలిపారు.మొదటి, రెండో, మూడో, ఆరో మరియు పదో తరగతుల పాఠ్యపుస్తకాలు పూర్తిగా అందినట్లు తెలిపారు. మిగిలిన తరగతులలో నాలుగో తరగతి తెలుగు, ఐదో తరగతి తెలుగు, ఏడో తరగతి ఇంగ్లీష్, ఎనిమిదో తరగతి తెలుగు, గణితం, జీవశాస్త్రం, అలాగే తొమ్మిదో తరగతి ఇంగ్లీష్, హిందీ పాఠ్యపుస్తకాలు తప్ప మిగతా అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.ఈ పాఠ్యపుస్తకాలను జూన్ 1, 2026 (సోమవారం) నుండి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.ఇక నోటు పుస్తకాలు ఇప్పటికే పంపిణీ చేసినట్లు, పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఫ్రీ ప్రైమరీ స్కూల్ కింద... రావిరాల గ్రామంలో.. మరియు తుక్కుగూడ గ్రామంలో.. నర్సరీ ఎల్కేజీ యూకేజీ క్లాసులో చెప్పబడును అని తెలిపారు..– డిఆర్ వి . కస్నా నాయక్ ఎంఈఓ .మహేశ్వరం మండల విద్యాధికారి, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా.

## అగ్నికి కాలిపోయిన చెట్లను తొలగించిన అధికారులు



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలం రెబ్బవరం.గొల్లపూడి గ్రామాల మధ్య మధిర జగ్గయ్యపేట వెళ్లే ప్రధాన రహదారిపై ఇటీవల అగ్నికి కాలిపోయిన చెట్లను మండల అధికారుల సమక్షంలో తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఇటీవల గత నాలుగు రోజుల క్రితం గొల్లపూడి గ్రామ సమీపంలో జామాయిల్ తోట పక్కన పంట పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఆ ప్రాంతంలోని జామాయిల్ ప్రధాన రహదారి పక్కన ఉన్న భారీ వృక్షాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. గురువారం ఉదయం కాలిపోయిన చెట్టు ప్రధాన రహదారిపై పడిపోవడంతో అదే సమయంలో కారులో వెళుతున్న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాస్ రావు కుటుంబ సభ్యులు కారుపై చెట్టు పడిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. దీంతో ప్రధాన రహదారిపై ప్రమాదాలను నివారించేందుకు కాలిపోయిన చెట్లను తొలగించేందుకు ప్రణాళిక సిద్ధం చేసి చెట్లను తొలగింపు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ వెంకటప్రసాద్ మాట్లాడుతూ పంట పొలాలలో రైతులు వ్యర్థాలకు నిప్పు పెట్టటం వలన చుట్టుపక్కల ప్రాంతాలలో తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామారావు, తాసిల్దార్ సురేష్ ,ఎంపీడీవో సక్రియ నాయక్,, వ్యవసాయ శాఖ ఏడి కరుణశ్రీ, ఫారెస్ట్ అగ్నిమాపక సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### రెండో రోజు బీజేపీ ప్రశిక్షణా కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్..




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 29 నేటి శుభోదయ :బీజేపీ భావజాలాన్ని కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.నగరంలోని బోర్గాం లో కొనసాగుతున్న బీజేపీ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతులు శుక్రవారం ముగిసాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఎన్నికలు లేనప్పుడు కూడా సమాజంలో పార్టీ పని నిరంతరం జరిగే విధంగా చూడాలన్నారు.అన్ని అనుబంధ సంస్థలతో సమన్వయం ఏర్పరచుకోవాలన్నారు.సంస్థలు వేరువేరు రంగాల్లో పనిచేసిన లక్ష్యం మాత్రం ఒకటేనని చెప్పారు.ప్రపంచంలో భారత్ స్థానం గౌరవం పెరిగిందని,మోడీ నేతృత్వంలో అనేక పథకాలు గ్రామస్థాయి వరకు కూడా చేరుతున్నాయన్నారు.



రాష్ట్ర ఇంచార్జీకి సన్మానం....

తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి,కర్ణాటకలోని బెల్గావి ఎమ్మెల్యే అభయ్ పాటిల్ జిల్లా ప్రశిక్షణా తరగతుల ముగింపు సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ వారిని ఘనంగా సన్మానించారు.

# వరి కొయ్యలు కాల్చవద్దు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### మండల వ్యవసాయ అధికారి అనూష



ముత్తారం:నేటి శుభోదయ-29:వానకాలం సాగుకు భూమిని సిద్ధం చేసే క్రమంలో రైతులు వరి కొయ్యలు కాల్చవద్దని మండల వ్యవసాయ అధికారి అనూష ఒక ప్రకటనలో తెలిపారు.దీని వల్ల భూసారం తగ్గడమే కాకుండా,వాయు కాలుష్యశీ ఏర్పడుతుంది.నేలలో పంటకు అవసరమైన సూక్ష్మ జీవులు చనిపోతాయి.అంతే కాకుండ ప్రాణ,ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉంది.పంట వ్యర్థాలను కాల్చడం వలన నేలలోని సేంద్రియ కర్బన పదార్థం దెబ్బతింటుంది బాస్వ రశీ,పొటాష్ వంటి ప్రధాన పోషకాలతో పాటు సూక్ష్మ పోషకాలు కూడా నశిస్తాయి.కాబట్టి పంట అవశేషాలను నెలలో కలియ దున్నడం ద్వారా సేంద్రియ కార్బన్ పెరిగి భూసారం పెరగడంతో పాటు ఎరువుల వినియోగం కూడా తగ్గుతుంది.పర్యావరణం పరిరక్షణలో భాగంగా వ్యర్థాలు బహిరంగ దహనాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 27 ప్రకారం వ్యర్థాలను కాల్చితే 5000 నుంచి 25 వేల వరకు పర్యావరణ పరిహార రుసుము విధించడం జరుగుతుందని,నేల ఆరోగ్యం కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అనూష అన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌గా ఎన్నికైన కేరగారి శ్రీధర్ కి ఘన సన్మానం!



**( నేటి శుభోదయ మహేశ్వరం మే 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ డివిజన్ క్యారగారి శ్రీధర్ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన శుభ సందర్భంగా శాలువాతో సత్కరించి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు**

## గ్రామంలో ఒకేసారి రెండు బోర్లు వేయించి ప్రజలకు కష్టాలు తీర్చిన సర్పంచ్ వినోద్ రాథోడ్



( నేటి శుభోదయ మహేశ్వరం మే 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామ సర్పంచ్.. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా.. ముందుకు దూసుకెల్లడం జరుగుతుంది గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా నీటి కష్టాలతో ప్రజలు ఇబ్బందులు పడడం చూసి ఎన్నికలలో గెలిచిన వెంటనే గ్రామంలో నీటి కష్టాలు లేకుండా చేస్తానని చెప్పడంతో పాటు.. గ్రామ ప్రజలకు రెండు బోర్లు ఒకేసారి వేయించి నీటి సౌకర్యాన్ని కల్పించారు ప్రజలందరూ గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఇలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ప్రత్యేకంగా గ్రామ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు ఎలాంటి సమస్యలైనా గ్రామంలోనే పరిష్కరించే విధంగా సహకరిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలు ఒక్కొక్కటిగా ప్రతి సమస్య తీర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలియజేశారు అలాగే గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా.. దాదాపు రెండు కిలోమీటర్లు వెళ్లి వృద్ధాప్య పింఛన్లు తీసుకోవడం జరిగింది ఇప్పుడు గ్రామంలోనే స్వయంగా ఇప్పించడం గ్రామస్తులు ఆర్షం వ్యక్తం చేస్తున్నారు యొక్క కార్యక్రమంలో.కాట్రావత్ వినోద్ రాథోడ్ సర్పంచ్ గారు ,ఉప సర్పంచ్ రాజు నాయక్, మాజీ సర్పంచ్ రాములు నాయక్ గారు,వార్డు సభ్యులు శ్రీను,బాబు లాల్,సేవ్య,గ్రామ నాయకులు, , సురేష్,హరిచంద్,రాంసింగ్య నాయక్ భాస్కర్, మోహన్,వెంకటేష్ , బాబు ,శ్రీకాంత్,వెంకటేష్,మధు పాల్గొన్నారు

# ఎరువుల దుకాణాల తనిఖీ



ముత్తారం:నేటి శుభోదయ-29:ముత్తారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి అనూష తనిఖీలు నిర్వహించారు.ఇందులో భాగంగా ఎరువుల యొక్క రిజిస్టర్లు,స్టాక్ వివరాలను తనిఖీ చేశారు.ఎరువుల నిల్వలు గురించి షాపు యజమానులను ఆరా తీశారు.రైతులకు వానకాల సాగు కోసం అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని, ఎరువులను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని,పాత స్టాక్ ను పాత ధరలకే విక్రయించాలని డీలర్లకు సూచించారు.

# చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి.

### బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ.

### డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తూ ఇన్ముల్ నర్వ లో ముఖ్య నాయకుల సమావేశం



( నేటి శుభోదయ మహేశ్వరం మే 29:) సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా శుక్రవారం ఆయన మండలంలోని ఇముల్ నర్వ గ్రామంలో ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనవరి 1న తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమానికి భారీ ఎత్తున



ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. యువకులు, రైతులు, యువజన సంఘాల నాయకులు, మహిళలు భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ ఆర్గనైజర్ యాదగిరి, కన్వీనర్ బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు వడ్డే బాలయ్య, మిట్టు నాయక్, గోపాల్ నాయక్, కడల శ్రీశైలం శ్రీరాములు యాదవ్ తదితరులు ఉన్నారు.

## శ్రీ ఊరడమ్మ గ్రామ దేవత విగ్రహ ప్రతిష్టాపనా మహోత్సవం



**(నిజామాబాద్ రూరల్ ధర్పల్లి నేటి శుభోదయ ప్రతినిధి:ధర్పల్లి మండలం వాడి గ్రామశీ లో గ్రామ దేవత అయినద శ్రీ ఊరడమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు గ్రామ పెద్దలు, మరియు భక్తులు ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు గ్రామస్తుల నమ్మకం ప్రకారం, ఊరడమ్మ తల్లి గ్రామాన్ని వరిశీచే రోగాలు, దిష్టి, మరియు ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షించే శక్తీ స్వరూపిణి. "ఊరడింపజేసే తల్లి" కాబట్టి ఆమెకు ఊరడమ్మ అనే పేరు వచ్చింది. కొత్త విగ్రహ ప్రతిష్టాపన ద్వారా గ్రామానికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు చేకూరుతాయని, పంటలు బాగా పండుతాయని భక్తుల విశ్వాసం.ఈ కార్యక్రమం లో రొండ్ల గంగారెడ్డి, కాటం బాలనర్సయ్య, కర్కా గంగాధర్, కట్ట గంగమోహన్, తెడ్డు సతీష్, బద్ది మహేష్, పాల్గొన్నారు**

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### షాద్‌నగర్‌లో 37 మహిళా సంఘాలకు రూ.4 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 29:99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో మహిళా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బస్వం, మున్సిపల్ కమిషనర్ సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా 37 మహిళా సంఘాలకు రూ.4 కోట్ల వడ్డీ లేని రుణాలను మంజూరు చేసి చెక్కులను పంపిణీ చేశారు. మహిళల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి దిశగా ఎదిగి కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవాలని సూచించారు.ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా మరింత బలపడాలని కోరారు.అలాగే ఆర్పీలకు పలు సూచనలు చేస్తూ గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవాభావంతో పనిచేయాలని అన్నారు. "సృష్టికి మూలం అమ్మ... అధికారం శాశ్వతం కాదు... సేవే గొప్పదంటూ మహిళల పాత్రను కొనియాడారు.మున్సిపల్ కమిషనర్ సునీత పనితీరును ఎమ్మెల్యే అభినందిస్తూ ప్రజల సమస్యలపై వెంటనే స్పందించే మంచి అధికారిణిగా ప్రశంసించారు. అలాగే మున్సిపల్ చైర్మన్ బస్వం, వైస్ చైర్మన్ అందే మోహన్ సమన్వయంతో పట్టణ సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిజామాబాద్ లో విజయవంతంగా ముగిసిన బీజేపీ రెండ్రోజుల శిక్షణ తరగతులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 29 నేటి శుభోదయ :భారతీయ జనతా పార్టీ ఇందూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ముఖ్య కార్యకర్తల శిక్షణ తరగతులు అత్యంత ఉత్సాహభరితంగా ముగిశాయి.పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన విజయవంతంగా జరిగింది.మొదటి రోజు ఈ శిక్షణ తరగతులను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పార్టీ సిద్ధాంతాలను,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని,ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ గల సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొని అంశాన్ని తీసుకొని పార్టీ భవిష్యత్ గురించి సలహాలు,సూచనలు చేయడం జరిగింది.రెండవ రోజు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ అభయ్ పాటిల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.వారు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ భవిష్యత్ కార్యాచరణపై పలు కీలక సూచనలు చేశారు.ఎన్నికల్లో గెలవాలంటే పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు.ప్రతీ బూత్ కమిటీని క్రియాశీలం చేసి,ఓటర్లతో మమేకం కావాలని సూచించారు.ఈ శిక్షణ తరగతులు కేవలం పార్టీని బలోపేతం చేయడానికి మాత్రమే పరిమితం కాదని,కార్యకర్తలలో క్రమశిక్షణను,వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి ఉద్దేశించినవని ఉద్ఘాటించారు."వ్యక్తుల కన్నా పార్టీ మిన్న,పార్టీ కన్నా దేశం మిన్న" అనే సిద్ధాంతాన్ని గుర్తుచేస్తూ.. కార్యకర్తలు ఎల్లప్పుడూ దేశ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేయడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని,ఆ దిశగా క్షేత్రస్థాయి నుంచి ప్రతి కార్యకర్త అలుపెరగకుండా శ్రమించాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి,స్రవంతి రెడ్డి,మోడపాటి ప్రకాష్ రెడ్డి,మోహన్ రెడ్డి,మల్లికార్జున్ రెడ్డి,భారత్ రెడ్డి,జిల్లా పదాదికారులు,మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ లో గ్యాస్టిక్ క్యాన్సర్ కు అరుదైన శస్త్రచికిత్స విజయవంతం




ఖమ్మం, నేటి శుభోదయ ::: హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ లో గ్యాస్టక్ క్యాన్సర్ కు అరుదైన శస్త్రచికిత్స విజయవంతం అయైంది. ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ డాక్టర్ లాపరోస్కోపిక్, రోబోటిక్ సర్జన్ వై శ్రీమన్నారాయణ వివరాలను వెల్లడించారు. ఇటీవలే ఖమ్మం ప్రాంతానికి చెందిన ఒక పేషెంట్ పితాశయం క్యాన్సర్ తో యశోద హాస్పిటల్ ను సంప్రదిస్తే ఆమెకు లివర్ ఫంక్షన్ టెస్ట్ లు చేసి అడ్వాన్సు లాపరోస్కోపిక్ , రోబోటిక్ సర్జరీ తో అరుదైన శస్త్రచికిత్స అందించామని పేర్కొన్నారు. గాలి బ్లాడర్ లో ఎక్కువ రోజులు స్టోన్స్ పెట్టుకున్న ఈ సమస్య వస్తుందని అన్నారు. ఈరోజుల్లో గ్యాస్టిక్ క్యాన్సర్లు చాలా ఎక్కువగా ఉన్నాయని , సమయానికి ఆహారం తీసుకోకపోవడం వల్ల , జంక్ ఫుడ్ , సిగరెట్స్ మద్యపానం, మరి కొంత మందికి వారస్వతంగా ఆడవాళ్లకు, మగవాళ్లకు అందరికీ వస్తుందని తెలిపారు. వారసత్వంగా వచ్చే క్యాన్సర్లు ఈ జనరేషన్ వాళ్ళు కూడా వచ్చే అవకాశలు ఎక్కువ ఉన్నాయి . తక్కువ వయసు వాళ్లకు కూడా వస్తాయి . కొంతమంది ఫాస్టింగ్ చేసి వెయిట్ లాస్ అయ్యే వాళ్లకు, ఫ్యామిలీ హిస్టరీ ఉండేవాళ్లు ఎక్కువ అవకాశలు ఉన్నాయన్నారు. వాళ్ల పేరెంట్స్ కి ఎప్పుడైతే క్యాన్సర్ వచ్చిందో టెన్ ఇయర్స్ ముందే రెగ్యులర్ గా ఫాలోఅప్ చేసుకోవాలి . అయిదు ఇయర్స్ కి ఒకసారి ఎండోస్కోప్ , రెగ్గర్ అల్ట్రా సౌండ్ టెస్టులు చేయించుకుని ఫాలో అప్ చేసుకుంటే సింపుల్ గా కంట్రోల్ చేసుకోవచ్చు అని తెలిపారు. రెగ్యులర్ గా కడుపునొప్పి , బరువు తగ్గటం , ఆకలి లేకపోవడం , వాంతులు అవ్వడం లక్షణాలు ఉంటే అడ్వాన్స్ స్టేజ్ లో ఉన్నట్టు అని చెప్పారు. వెంటనే సంబంధించిన డాక్టర్ ను సంప్రదించాలని అన్నారు . పేగు సర్జరీ చేస్తే మూడు నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ అవుతారు . మోస్ట్ డేంజర్ గాలి బ్లాడర్ క్యాన్సర్ అని తెలిపారు. అవుట్ సైడ్ ఫుడ్ మ్యాగ్జిమం అవాయిడ్ చేయాలి . నిద్ర మంచిగుండాలి , ఎక్కువ స్టెయిన్ పడొద్దు మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉండాలి . మన యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ లో అడ్వాన్స్ కీమోథెరపీ , రేడియోథెరపీ, అన్ని విధాల క్యాన్సర్లకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సదుపాయం అందుబాటులో ఉంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో మిస్టర్ శ్రీధర్ రావు , నాగార్జున , బాల కృష్ణ పాల్గొన్నారు

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# హైదరాబాద్ లో మంత్రి తుమ్మలను కలసిన మాజీ ఎంపిటిసి మన్యం అప్పారావు



దమ్మపేట, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ను మాజీ ఎంపిటిసి రాజకీయ సీనియర్ మన్నెం అప్పారావు శుక్రవారం హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావనేత నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న పలు రాజకీయ సమస్యలను మంత్రి తుమ్మలకు వివరించారు. ఈ క్రమంలోనే తెలంగాణ ఆయిల్ ఫెడ్ కు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ దిశలోనే సొసైటీ చైర్మన్ పదవిని ఇవ్వవలసిందిగా మండలంలోని ఒక నాయకుడి పేరును సూచించినట్లు సమాచారం. అంతేకాకుండా మండలంలోని కొన్ని అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి తుమ్మల తో చర్చించినట్లు తెలిసింది.


# ఉమామహేశ్వర హోటల్లో " జోష్ మారుతున్న సిరికొండ యూత్!



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )సిరికొండ మండల కేంద్రంలోని "ఉమామహేశ్వర హోటల్" యువతలో సానుకూల మార్పునకు వేదికైంది. ప్రస్తుతం జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌ల కోసం హోటల్ యాజమాన్యం ప్రత్యేకంగా ప్రొజెక్టర్ ఏర్పాటు చేసి పెద్ద స్క్రీన్‌పై లైవ్ ప్రసారం చేస్తున్నారు.దీనితో స్థానిక యువత అంతా సాయంత్రం వేళల్లో ఇక్కడకు చేరుకుని, వేడి వేడి టీ తాగుతూ ఎంతో ఉత్సాహంగా మ్యాచ్‌లను ఆస్వాదిస్తున్నారు. ఈ సరికొత్త ఆలోచన వల్ల యువత చెడు తిరుగుళ్లకు, పనికిరాని వ్యాపకాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన వాతావరణంలో గడుపుతున్నారు. వ్యాపారంతో పాటు యువత పక్కదారి పట్టకుండా మంచి మార్గంలో ఉంచేందుకు కృషి చేస్తున్న హోటల్ నిర్వాహకులను సిరికొండ ప్రజలు అభినందిస్తున్నారు.

# "ఎస్ ఐ ఆర్ -పై సుదీర్ఘ దిశా నిర్దేశం"

**కాంగ్రెస్ పార్టీ శిక్షణా సదస్సు ..!! ఎంపీ కావ్య-అధ్యక్షులు ఇనుగాల-ఎమ్మెల్యే రేవూరి:**




హనుమకొండ జిల్లా ప్రతినిధి మౌళి హర్షం నేటి శుభోదయం మే 29;హనుమకొండ జిల్లాపరకాల నియోజకవర్గ పరిధిలోని గుడేప్పాడ్ క్రాస్ రోడ్స్ లో గల ఎన్ఎస్అర్ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ శిక్షణా కార్యక్రమం పరకాల ఎమ్మెల్యే రేవూరిప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అయూబ్ మరియు టిపిసిసి పరకాల నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ పులి అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు హాజరై, బూత్ లెవెల్ ఏజెంట్లకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్.)ప్రక్రియపై సుదీర్ఘంగా దిశా నిర్దేశం చేశారు.ప్రతి ఒక్క అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే కాకుండా, తప్పులు లేని ఓటరు జాబితా తయారీలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం జూన్ 25, 2026 నుండి ప్రారంభించబోయే



'ప్రత్యేక సమగ్ర సవరణ' గడువులను, నిబంధనలను కూలంకషంగా వివరించారు.జూన్ 25, 2026 నుండి జూలై 24, 2026 వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటినీ కనీసం 3 సార్లు సందర్శించాలని.. ఈ సమయంలో బి.ఎల్.ఎ లు స్థానికంగా ఉంటూ ఎన్యూమరేషన్ ఫారమ్ పంపిణీ మరియు సేకరణను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. జూలై 31, 2026న ముసాయిదా జాబితా విడుదలవుతుందని, ఆ జాబితాలో అర్హుల పేర్లు ఉన్నాయా లేదా అనేది బి.ఎల్.ఎలు తనిఖీ చేయాలని సూచించారు. ఈ శిక్

# యూరియా అధికంగా వాడితే నష్టమే

నేలకొండపల్లి , నేటి శుభోదయ ::: వ్యవసాయంలో యూరియాను మోతాదుకు



మించి వాడితే పంటకు మేలు కంటే నష్టమే ఎక్కువ. ఇది మొక్కల ఎదుగుదలను దెబ్బతీయడమే కాకుండా, భూసారాన్ని తగ్గిస్తుంది.యూరియా అధికంగా వాడటం వల్ల కలిగే ప్రధాన నష్టాలను వివరించారు. పురుగుల బెడద ఎక్కువ. యూరియా ఎక్కువగా వేయడం వల్ల మొక్కలు గుబురుగా, లేత ఆకుపచ్చ రంగులోకి మారుతాయి. దీనివల్ల రసం పీల్చే పురుగులు, తెగుళ్లు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మొక్కలు బలహీనపడటం: మొక్కలు వేగంగా, బలహీనంగా పెరిగి పడిపోయే ప్రమాదం ఉంది. కాండం బలహీనపడటం వల్ల దిగుబడి తగ్గుతుంది.- భూసారం క్షీణత యూరియా ఆమ్ల స్వభావం కలిగి ఉండటం వల్ల భూమి క్రమంగా ఆమ్లంగా మారుతుంది. దీనివల్ల భూమిలో ఉండే మేలు చేసే సూక్ష్మజీవులు నశించిపోతాయి.దిగుబడిపై ప్రభావం: పూత, పిందె దశలో యూరియా వాడితే పువ్వులు రాలిపోయి, నాణ్యమైన దిగుబడి రాదు.వ్యవసాయ - యూరియా వాడకం తగ్గించాలి: ఏఓ యం రాధ రైతులు యూరియా వాడకం తగ్గించాలి. ఎకరాకు 45 కిలోల యూరియా బస్తాను మాత్రమే పరిమిత మోతాదులో వాడాలి. దీనికి బదులుగా నేరుగా నానో యూరియా వంటి ద్రావణాలను పిచికారీ చేయడం వల్ల ఖర్చు తగ్గడంతో పాటు అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉంటుంది.

# ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి- ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి- డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అంశంపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఇప్పటివరకు చేపట్టిన మ్యాపింగ్ వివరాలను మండలాల వారీగా పరిశీలించి, పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్‌ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నా రన్నారు. ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఆన్‌లైన్ సేవల ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని, 1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి బీఎల్‌వో వద్ద ఎన్యూమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట...

# దేవుడిపై ప్రమాణం చేసి పాదయాత్ర చేయండి

**ఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ నేతల సవాల్**

**సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ పై బీఆర్ఎస్ తీరును ఖండించిన కాంగ్రెస్ . ఫుడ్ ప్రాసెసింగ్ పేరుతో రైతులకు మాయమాటలు చెప్పి భూములు లాక్కున్నది మీరు.. పరిహారం పంపిణీలో రైతులు నష్టపోతే మీరు ఎక్కడున్నారు.. రైతుల తరపున పోరాటం చేస్తే మాపై తప్పుడు కేసులు బనాయించింది మీరు కాదా..!**

**పరిహారం అవకతవకలపై విజిలెన్స్ కమిషన్ విచారణ కొనసాగుతోంది.. దొంగలెవరో తేలుతుంది..**

**బిఆర్ఎస్ హయాంలోనే 33 ఎకరాలు ఆయిల్ కంపెనీకి కట్టబెట్టారు..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 29 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని సిద్ధాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పేరుతో రైతుల భూములు లాక్కుంటే ముందుండి పోరాడింది కాంగ్రెస్ పార్టీ. భూమిలేని కొందరు పెద్దలు పరిహారం డబ్బులు కాజేసి, నిజమైన రైతులను మోసగిస్తే ప్రశ్నించింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల కోసం విజిలెన్స్ కమిషన్ వేయించింది మేము అధికార పార్టీని ధిక్కరించి డంపు యార్డుపై మొదట గళం విప్పింది మేము.పదవులు ముఖ్యం కాదని, రాజీనామాలకు సైతం సిద్ధపడ్డది మేము.. అఖిలపక్షంతో కలిసి మొదట ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులకు వినతులు సమర్పించింది మేముబి కానీ, ప్రజల కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధపడ్డ తమను బిఆర్ఎస్ పార్టీలోని ఓ నాయకుడు దొంగలని సంబోధించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం మేము వెలుగులోకి తీసుకొచ్చిన 15 రోజుల తర్వాత నిద్రలేచిన బిఆర్ఎస్ నేతలు డంపింగ్ యార్డ్ సమస్యను రాజకీయ లబ్ధి కోసం పార్టీ అజెండాగా మార్చుకొని పాదయాత్రలు చేస్తామని పిలుపునివ్వడం సిగ్గుచేటు.. అనీ.. కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, ఎస్బిపల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఎద్దేవ చేశారు.సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ నేతలు ఏకపక్షంగా కమిటీ ఏర్పాటు చేసి, ప్రజల సమస్యను పార్టీ అజెండాగా మార్చుకొని ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు మండిపడ్డారు. ఈ సందర్భంగా కొత్తూరు పాపిరస్ రిసార్టులో వారు మీడియాతో మాట్లాడారు. ఆలస్యంగానైనా బిఆర్ఎస్ నేతలు స్పందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులు, వారి ప్రయోజనాల కోసం ఒక రైతుగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నాడు స్పందించిన తీరు అభినందనీయం అని కొనియాడారు. కానీ, ఎస్బిపల్లి మాజీ సర్పంచి ఎమ్మె సత్యనారాయణ ఇటీవల మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. టీజీఐఐసీకి భూమి కేటాయింపు సమయంలో రూ.కోట్లు విలువ చేసే రైతుల భూములను కారు చౌకగా లాక్కుంటే అప్పుడు ఆయన ఎక్కడున్నారని ప్రశ్నించారు. అనర్హులకు పరిహారం అందితే ఎందుకు అడ్డుకోలేదో చెప్పాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పేరుతో భూములు తీసుకున్న టిజిఐఐసి, మీ హయాంలోనే ఓ ఆయిల్ కంపెనీకి 33 ఎకరాలు కట్టబెడితే ఎందుకు మౌనంగా ఉన్నారు. అప్పుడే ఆ కాలుష్యకార పరిశ్రమను అడ్డుకొని ఉంటే ఇప్పుడు ఈ చెత్త మనకు ఉండేది కాదని పేర్కొన్నారు. పరిహారం పంపిణీపై నష్టపోయిన రైతుల తరపున పోరాటం చేస్తున్న ఎల్లారం శేఖర్ రెడ్డిపై తప్పుడు కేసులు బనయించారని గుర్తు చేశారు. నాడు రైతుల తరపున మాట్లాడేందుకు బయటకు రాలేని మీకు పోరాటం చేసే అర్హత లేదన్నారు. అధికార పార్టీలో ఉన్న మేము, మా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. పదవుల త్యాగానికి కూడా సిద్ధపడినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా అఖిలపక్షంతో కలిసి నడిచేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, పర్యావరణ పరిరక్షణ సమితికి ఫిర్యాదు చేసేందుకు అడ్వకేట్ ను నియమించినట్లు చెప్పారు. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధపడుతున్నట్లు ప్రకటించారు. ఈ నెల 30న అఖిలపక్ష నేతలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలపై నిజంగా ప్రేమ ఉంటే పార్టీ జెండాలు, కండువాలు పక్కన పెట్టి ప్రజల ఎజెండాకై పనిచేసేందుకు కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, సర్పంచులు బసు నాయక్, సుమిత్ర మల్లారెడ్డి, గోవింద నాయక్, శాంతి విష్ణు నాయక్, మల్లాపూర్ సర్పంచ్ నరసింహారెడ్డి, సర్పంచ్ దయానంద్ గుప్తా, మక్కా కూడా సర్పంచ్ బోకుల శ్రీరాములు, ఉప సర్పంచ్ సిరాజ్, దుబ్బల యాదయ్య, మాజీ ఎంపిటిసి రాశుల జంగయ్య, నేతలు లింగారం సురేష్ గౌడ్, మల్లేష్, ఆయా గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మార్స్ ప్రి స్కూల్ ను ప్రారంభించిన గుండాల కృష్ణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల డి ఆర్ డీ ఏ పాత కార్యాలయం రోడ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మార్స్ ప్రి స్కూల్ ను ఎస్.బి. ఐ.టి., ఆర్జే సి విద్యాసంస్థల అధినేత గుండాల కృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిటెక్ పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన విద్యను అందించేందుకు మంచి ఆలోచనతో పాఠశాలను ప్రారంభించటం అభినందనీయం అన్నారు. పాఠశాల భవిష్యత్ లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మౌనిక, కరస్పాండెంట్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు శీలం శెట్టి వీరభద్రం,జక్కుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెంజర్ల గ్రామం లో ఘనంగా 'పోషణ్ అభియాన్' వారోత్సవాలు

**బిడ్డ ఆరోగ్యానికి 'మొదటి 1000 రోజులు' కీలకం: పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 29 : చిన్నారుల భవిష్యత్తుకు మరియు ఆరోగ్యానికి పునాది అయిన మొదటి 1000 రోజుల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామం (అంగన్‌వాడీ కేంద్రం-2) లో 'పోషణ్ మాసం' వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.పెంజర్ల గ్రామ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎర్రోల జగన్, అంగన్‌వాడీ సూపర్ వైజర్ రేవంతి మేడం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భధారణ సమయం (270 రోజులు) నుండి బిడ్డ పుట్టిన తర్వాత రెండేళ్ల వయసు (730 రోజులు) వరకు ఉండే మొదటి 1000 రోజులు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు. ఈ దశలోనే దాదాపు 80% మేధో వికాసం, రోగనిరోధక శక్తి పెంపొందుతాయని, దీనికి తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో అవసరమని తెలిపారు.ఈ ఉత్సవాల్లో భాగంగా చిన్నారుల సమగ్ర వికాసం కోసం ఐదు ముఖ్య సూత్రాలను వివరించారు:ఉత్తమమైన శారీరక ఎదుగుదల.నేర్చుకునే సామర్థ్యం (మెదడు చురుకుదనం) పెంచడం.దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు నుండి రక్షణ.పోషకాహార లోపం (రక్తహీనత, బరువు లోపం) నివారించడం.పరిశుభ్రతను పాటిస్తూ వ్యాధులకు దూరంగా ఉండటం.కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ఖ. జ్యోతి, ఇందిరమ్మ, సెక్రటరీ గౌస్ పాషా, స్థానిక గర్భిణులు, బాలింతలు, బాలికలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారుల ఆటవస్తువులు, పౌష్టికాహార ప్రదర్శనలతో కూడిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

# వడ్లు కొనుగోలు" లేక- రైతు ఆత్మహత్యయత్నం...!!




హనుమకొండ జిల్లా ప్రతినిధి:( మౌళి ) నేటి శుభోదయ: మే 29;హనుమకొండ జిల్లా హాసన్‌పర్తి మండలంలోని మడిపెల్లి గ్రామంలో ఉన్న (ఐకెపి)వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నాలుగు రోజులుగా రైతులు తీసుకొచ్చిన వడ్లను కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన రైతు ముంజ శ్రీను గౌడ్ (45) శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.స్థానికుల వివరాల ప్రకారం, వడ్ల కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరుగుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో కొనుగోలు కేంద్రం వద్ద నిల్వ ఉంచిన ధాన్యం తడిసిపోతుందనే ఆందోళన రైతుల్లో నెలకొంది.ఈ నేపథ్యంలో ముంజ శ్రీను గౌడ్ తీవ్ర ఆవేదనకు గురై కొనుగోలు కేంద్రం వద్ద తన ఒంటిపై డీజిల్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. అక్కడే ఉన్న ఇతర రైతులు, స్థానికులు వెంటనే అప్రమత్తమై అతడిని అడ్డుకొని కాపాడారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఈ ఘటనతో కొనుగోలు కేంద్రం వద్ద కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రైతులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే వడ్ల కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.రైతులు మాట్లాడుతూ, పంటను కోసి కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి రోజుల తరబడి ఎదురుచూస్తున్నామని, అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని మాస్ లైన్ నిరసన




వైరా, నేటి శుభోదయ ::: కేంద్ర ఎన్ డి ఏ బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ తదితర నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం వైరాలో పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి వై పుల్లయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల నుండి పేద ప్రజల మీద మధ్యతరగతి ప్రజల మీద పెట్రోలు, డీజీలు, గ్యాస్ నిత్యావసర సరుకులు బస్ ఛార్జీలు, రైల్వే చార్జీలు, విమానా చార్జీలు, ఆరోగ్యానికి సంబంధించిన మందులు, కిరాణా,వ్యవసాయ పంటలకు సంబంధించిన ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వంటి ధరలు పెంచే పేదలు మధ్యతరగతి వర్గాల మీద భారాలు మోపటం నరేంద్ర మోడీ దుర్మార్గమైన పరిపాలనకు నిదర్శనమని విమర్శించారు. విశ్వ గురువుగా చెప్పుకుంటూ ప్రజలను హింసించడం, మానసికంగా వేధించటం ప్రజల జీవితాలలో నరకయాతనగా మార్చటం ఏ మేరకు సమంజసమైనదని ఆయన ప్రశ్నించారు. నరేంద్ర మోడీ బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత స్వదేశీ విదేశీ భవన జాతి కంపెనీల ప్రయోజనాల కోసం లాభాల కోసం పాటుపడుతున్నారని, ప్రజలను గాలికి వదిలేసినారని ఆయన విమర్శించారు . ప్రజలు కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేక విధానాల మీద ఉద్యమిస్తుంటే, మతోన్మాదాన్ని, అల్లర్లను రెచ్చగొట్టి ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోకుంటే భవిష్యత్తులో ప్రజల చేత తిరస్కరించబడతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎలదండి బాబు, పార్టీ పట్టణ నాయకులు పరసా బద్రి, కన్నెగంటి అశోక్, సర్వేష్,పాషా, వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాటిగడ్డకు ప్రగతి వెలుగులు తీసుకొస్తా..

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"..**

**గ్రామంలో రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ, రూ. 10 లక్షలతో మహిళ సమాఖ్య భవనాలు ప్రారంభం..**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 29 : షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని పాటి గడ్డకు ప్రగతి వెలుగులు తీసుకువచ్చేందుకు అంకితభావంతో కృషి చేస్తున్నానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పాటిగడ్డ గ్రామంలో రూ. 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, రూ. 10 లక్షలతో మహిళా సమాఖ్య భవనాలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. ఈ భవనాలను స్థానిక యువ సర్పంచ్ అఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో ఎప్పటినుంచో ప్రజలు కోరుతున్న వంతెన పనులను కూడా త్వరలోనే పూర్తి అవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పథంలో ముందుకు నడపాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని వెల్లడించారు. తాను కూడా గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు వెల్లడించారు. ఇందులో భాగంగానే పాటిగడ్డ గ్రామంలో మహిళా సమాఖ్య భవనం, గ్రామపంచాయతీ భవనాలు నిర్మించడం జరిగింది అన్నారు. వంతెన పనులు కూడా మొదలయ్యాయని త్వరలోనే పూర్తి చేసి సమస్య నివారిస్తామని స్పష్టం చేశారు. పాటిగడ్డ గ్రామానికి మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలబెడతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పాటిగడ్డ యువ సర్పంచ్ అఖిల్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో పెద్ద ఎత్తున గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని భవిష్యత్తులో కూడా గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామ ప్రజల సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిలకు రూ. 5వేల చొప్పున నగదు ప్రోత్సాహకాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్పంచ్ అఖిల్ రెడ్డి అందజేశారు. గ్రామ సర్పంచ్ అఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల, కొత్తపేట జగదీష్, పల్లె ఆనంద్, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వీరేష్ తదితరులు పాల్గొన్నారు..

# రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యహరించండి

**: వరంగల్ సిపి సన్‌ప్రీత్ సింగ్**




వరంగల్ ప్రతినిధి, మే 29 టనేటి శుభోదయ)సాధారణ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని, వారిని అణిచివేసే ధోరణిని అవలంబించాలని,వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. నెల నేర సమీక్షా సమావేశంలో భాగంగా కిట్స్ కళాశాలలో శుక్రవారం వరంగల్ పోలీస్ కమషనర్ అధ్వర్యంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా శాంతి భద్రతలకు సంబంధించి అంశాలను ప్రస్తావిస్తూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించే రౌడీ షీటర్లకు నిర్వహించే కౌన్సిలింగ్‌లో వంద శాతం రౌడీ షీటర్లు అందరు హజరు కావాలని, ప్రతి నెల ఒకమారు స్టేషన్ అధికారులు వ్యక్తిగతంగా రౌడీ షీటర్ల ఇండ్లను సందర్శించి వారిని తనఖీ చేయాల్సి వుంటుంది. ఇదే సందర్బంగా వారి స్థితిగతులపై కుడా ఆరా తీయాలని, తనిఖీ సమయాల్లో లేని రౌడీ షీటర్ల కదలికలపై వివరాలను సేకరించాలని. నేరాల నియంత్రణలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రాత్రి సమయాల్లో బెల్ట్ షాపులను మూయించాలని, అలా చేయకుంటే వారిపై కేసులు నమోదు చేయడం లేదా బైండోర్ చేయాలని, ముఖ్యంగా నిర్ణీత సమయాల్లో షాపులను మూయించాల్సిన బాధ్యత సంబంధిత స్టేషన్ అధికారిపై వుందని, రాత్రి సమయాల్లో అధికంగా రద్దీ ఉండే ప్రాంతాలను గుర్తించి అక్కడ ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, ఇకపై రాత్రి సమయాల్లో ఎవరైన రోడ్లపై జన్మదిన వేడుకలు జరుపుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చోరీల కట్టడికై ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇండ్లతో పాటు ఇతర వ్యాపార సంస్థల్లో పనులు చేసే వారి వివరాలతో పాటు హస్టల్స్ నిర్వహణకు సంబందించిన వివరాలు సైతం స్థానిక పోలీసులు సేకరించాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించాను. అధికారుల పనతీరుపై పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి తప్పని సరిగా ఉదయం 9 గంటల నుండి ప్రజలకు అందుబాటులో వుండాలని, నేరస్థుల అరెస్టు విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని, ద్విచక్ర వాహనాల చోరీ అయితే వెంటనే దానిపై కేసు నమోదు చేయాలని, క్షేత్ర స్థాయిలో పెట్రొలింగ్ వాహనాల పనితీరును అధికారులు సమీక్షా జరపాలని, మీ ఉద్యోగానికి మీరు న్యాయం చేస్తే ప్రజలకు న్యాయం చేసినట్లని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పెండింగ్ కేసులు, నేరస్తుల అరెస్టు, కేసుల్లో కోనసాగుతున్న దర్యాప్తు తీరుతెన్నులు, నేర నియంత్రణకై స్టేషన్ పరిధిలో తీసుకుంటున్న చర్యలతో పాటు, ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకుగా అధికారులు చేట్టిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అకింత్ కుమార్, దార కవిత, రాజమహేంద్ర నాయక్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్ రావు, బాల స్వామి,సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.



# ఉచిత కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్, మైనార్టీ సంక్షేమ శాఖ వారి ద్వారా యుపిఎస్ సి- సిఎస్ఏటి 2027 పరీక్ష కొరకు మైనార్టీ అభ్యర్థులకు హైద్రాబాద్ నందు ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎండి ముజాహిద్ తెలిపారు. ప్రవేశ పరీక్ష నందు మెరిట్ ద్వారా ఎంపిక చేయబడునని, దరఖాస్తులు ఈనెల 31 తేదీలో ఆన్లైన్ ద్వారా తమ దరఖాస్తులు సమర్పించాలని, ప్రవేశ పరీక్ష జూన్ 14 నాడు నిర్వహించబడునని తెలిపారు.

# చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి

**బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ.**

**డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తూ ఇమ్మల్ నర్వ లో ముఖ్య నాయకుల సమావేశం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 29 : సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా శు క్రవారం ఆయన మండలంలోని ఇముల్ నర్వ గ్రామంలో ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనవరి 1న తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. యువకులు, రైతులు, యువజన సంఘాల నాయకులు, మహిళలు భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ ఆర్గనైజర్ యాదగిరి, కన్వీనర్ బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు వడ్డే బాలయ్య, మిట్టు నాయక్, గోపాల్ నాయక్, కడల శ్రీశైలం శ్రీరాములు యాదవ్ తదితరులు ఉన్నారు.

# మెడికల్ అకాడమీలు, కోచింగ్ సెంటర్ల పేర్లతో రెగ్యులర్ ఇంటర్ అడ్మిషన్లు చేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలి


**- అడ్డగోలుగా నగరవ్యాప్తంగా మెడికల్ అకాడమీలు పట్టించుకోని జిల్లా విద్యాశాఖ అధికారులు - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: మెడికల్ అకాడమీలు , కోచింగ్ సెంటర్ల పేరుతో రెగ్యులర్ ఇంటర్ అడ్మిషన్లు చేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ కోరారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం నగర ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కేంద్రంలోని సుందరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ ఖమ్మం నగర వ్యాప్తంగా వివిధ మెడికల్ అకాడమీలు కోచింగ్ సెంటర్ల పేరుతో అడ్డగోలుగా అనేక బోర్డులు తెరిచారని అయినా విద్య శాఖకు సంబంధించిన అధికారులు చోద్యం చూస్తున్నారని వాటి గురించి పట్టించుకునే వారే లేరని గుర్తింపు లేకపోయినా రెగ్యులర్ ఇంటర్ అడ్మిషన్లు చేస్తూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షల రూపాయలను దండుకుంటున్నారని ఆయన అన్నారు. అదే విధంగా 2019 వ సంవత్సరం నుండి ఇప్పటివరకు కొత్తగా ఎలాంటి జూనియర్ కాలేజీలకు కూడా పర్మిషన్ రాలేదని ఓ పక్క డిఐఈఓ చెబుతున్నారు. కానీ పర్మిషన్ లేకుండా అడ్మిషన్లు చేస్తున్న సంస్థలపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఇవాళ వివిధ రకాల మెడికల్ అకాడమీలు మేము ఆ కాలేజీ పర్మిషన్ కొనుక్కున్నాం మేము ఈ కాలేజీ పర్మిషన్ కొనుక్కున్నాం అని మాటలు చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి ఎవరైతే ఇలాంటి అకాడమీ నడుపుతున్నారో వారి పైన క్రిమినల్ కేసులను పెట్టాలని సంస్థలను మూసివేయాలని హెచ్చరించారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలకు దిగి ఆ యొక్క సంస్థలను మూసివేసే వరకు కూడా ఆందోళనను విరమించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు జిల్లా ఉపాధ్యక్షురాలు సాత్విక ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్ జిల్లా కమిటీ సభ్యులు సుశాంత్ నాయకులు లోకేష్,లోహిత్ కుమార్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యూర్ పరిధిలో పేదలు సంతృప్తి చెందేలా ఇళ్ల డిజైన్

**--- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు**



హైదరాబాద్, నేటి శు భోదయ ::: పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు సౌకర్యవంతమైన, భద్రమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఇళ్లను నిర్మించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పట్టణాల్లో జీవించే పేదవాడికి తన జీవనోపాధికి ఇబ్బంది లేకుండా గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌కు అనుగుణంగా అర్బన్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రూపొందించిన పలు నమూనా డిజైన్లను పరిశీలించి పలు కీలక మార్పులు, సూచనలు చేశారు. రానున్న 40 నుండి 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. కేవలం ఇళ్లు కట్టడం మాత్రమే కాదు. భవిష్యత్ తరాలకు అనుకూలంగా ఉండే విధంగా డ్రైనేజీ వ్యవస్థ, పార్కింగ్, వాణిజ్య అవసరాలు, ప్రజల జీవనశైలిని దృష్టిలో పెట్టుకొని సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. స్థానిక పరిస్థితులను బట్టి అవసరమైతే 10 అంతస్తుల వరకు భవనాలు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. హాల్, బెడ్‌రూమ్, కిచెన్, బాత్‌రూమ్ వంటి విభాగాల పరిమాణాల రూపకల్పనలో వాస్తు అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పార్కింగ్‌తో పాటు షాపుల ఏర్పాటుకు కూడా అవకాశం కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని, ఆ నియోజకవర్గ ప్రజలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ ఉపాధి, జీవన విధానాలకు దూరం కాకుండా నివాసాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించిన అనంతరం తుది డిజైన్లను ఖరారు చేసి, యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించేలా రోజువారీ కార్యాచరణ రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి పేద కుటుంబానికి సొంతింటి భద్రత కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచే అర్బన్ హౌసింగ్ మోడల్‌ను తీసుకొస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

# తుమ్మలూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో

**నూతన వృద్ధాప్య, వితంతువు ఒంటరి మహిళా పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 29:) మహేశ్వరం నియోజకవర్గం తుమ్మలూరు గ్రామంలో నూతన వృద్ధాప్య పెన్షన్ వితంతు పెన్షన్ ఒంటరి మహిళ పెన్షన్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్ స్వయంగా పరిశీలించి విజయవంతంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలిస్తూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రజల సేవే ధ్యేయంగా నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సర్పంచ్ సేవలను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు మద్ది సునీత రెడ్డి,గుమ్మల పాపిరెడ్డి గ్రామ పెద్దలు నారాయణ, గోల్కొండ రఘువీర్,శ్రీశైలం, రాంచేంద్రారెడ్డి,శ్రీను,గట్టగల శ్రీకాంత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు. తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్ సర్పంచ్, తుమ్మలూర్

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం

ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలో కొత్త కోర్సుల అనుమతుల విషయంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కళాశాలల విద్యా కమిషనర్ తలెత్తిన వివాదాల వల్ల విద్యార్థులు కళాశాల యాజమాన్యం వారు తీవ్రంగా నష్టపోతున్నారు. డిమాండ్ ఉన్న కోర్సులకు అనుమతి కాలయాపన చేస్తున్నారని మూడో విడత దోస్త్ ప్రవేశాలకు అడ్మిషన్లు జరుగుతున్న ఇంతవరకు కొత్త కోర్సులను దోస్తులు చేర్చకుండా జాప్యం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు విమర్శలు ఎదురవుతున్నాయి. రెండు శాఖల మధ్య సమన్వయం సఖ్యత లేకపోవడం వల్ల దోస్తు లో చేర్చక పోవడం వల్ల కొత్త కోర్సులు వస్తాయని, పాత కోర్సులను వదులుకున్న కళాశాలలు చాలా ఉన్నాయని చెప్పవచ్చు. రెండిటికీ చెడ్డ రేవడిలా కళాశాలలా పరిస్థితి ఏర్పడింది. ఈ విద్యా సంవత్సరం లో కొత్త కోర్చిన అనుమతి ఉందా లేదా అని సందీప్త పరిస్థితుల్లో కళాశాల యాజమాన్యం ఉన్నాయి. దానిపట్ల స్పష్టత ను ఇచ్చి మరో విడత దోస్త్ కు అవకాశం ఇచ్చి గతంలో పెట్టుకుని ఆప్షన్స్ ఒకవేళ కొత్త కోర్సులు అనుమతి వస్తే వారికి తిరిగి ఆప్షన్ పెట్టుకునేందుకు విద్యార్థులకు అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. కొత్త కోర్సులు పెట్టదల్చుకుంటే దోస్తు లో ఆ కోర్సులు ఆప్షన్స్ పెట్టవలసిన అవసరం. ఏది ఏమైనా కొత్త కోర్సులు అనుమతిస్తామని ఆశ చూపి ఇవ్వకుండా కాలయాపన చేసి నీ విద్యా సంవత్సరం ప్రవేశాల ముగింపు కు కు వచ్చిన స్పష్టత రాకపోవడం విచారకరం. అసలే మందకొడిగా సాగుతున్న ప్రవేశాలు కొత్త కోర్సులు ఆశ చూపి వాటి అనుమతులు విషయంలో జాప్యం వల్ల చేరే వారి సంఖ్య గణనీయంగా తగ్గింది అని చెప్పవచ్చు. దీనిపై ప్రభుత్వం విద్యా మండలి. విద్యా కమిషనర్ స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. వేచి చూడాల్సిన అవసరం ఉంది.


# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాధ పాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామపంచాయతీ నందు శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ నిర్వాహకులు భాస్కర్ రావు, కోఆర్డినేటర్ కే. గాంధీ రెడ్డి ఆధ్వర్యంలో వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధిహామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా శుక్రవారం మజ్జిగను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాపా ఆదినారాయణ, ఏఎంసీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , ఉప సర్పంచ్ గూగులోతు ప్రవీణ్ కుమార్, పాలకవర్గ సభ్యులు, తగరం ఆదాం, పాలకుర్తి ఉమా, గూగులోతు సుశీల, గ్రామ పెద్దలు కిలారు రమణ, కార్యదర్శి బి.కృష్ణ , ఫీల్డ్ అసిస్టెంట్ శారద,గ్రామ పెద్దల,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కుట్రలను క్షేత్ర స్థాయిలో తిప్పికొట్టాలి

**-కాంగ్రెస్ పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



వరంగల్ ప్రతినిధి : మే 29 (నేటి శుభోదయ)ఇతర రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులుగా పనిచేసిన నాయకులే తమ సొంత నియోజకవర్గాల్లో గెలవలేని ప్రమాదకర పరిస్థితులను బీజేపీ తీసుకొచ్చిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆరోపించారు. ఓటర్ల జాబితాల నిర్వహణలో నిర్లక్ష్యం, ఓటు చోరీ వంటి అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని, ప్రతి ఓటును కాపాడుకునే బాధ్యత బూత్ స్థాయి నాయకులపై ఉందని ఎంపీ పేర్కొన్నారు. పరకాల ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన సదస్సుకు శాసన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,మహ్మద్ అయూబ్ తో కలిసి వరంగల్ ఎంపీ



డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సార్ ప్రక్రియ, ఓటర్ల జాబితా నిర్వహణ, బూత్ స్థాయి బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,.. ప్రతి బూత్ ఏజెంట్ పార్టీకి సైనికుడిలా పనిచేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు, ఓటర్ల వివరాలు, ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజలు తరచూ నివాస ప్రాంతాలు మార్చడం, అద్దె ఇళ్లలో నివసించడం, ఉద్యోగాల కారణంగా చిరునామాలు మారడం వల్ల ఓటర్ల జాబితాలో ఖచ్చితత్వం నిలుపుకోవడం సవాల్‌గా మారుతోందని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో సార్ ప్రక్రియ అత్యంత కీలకమని పేర్కొన్నారు. గతంలో 2002లో నిర్వహించిన సార్ ప్రక్రియ మళ్లీ 2026లో చేపడుతున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, బూత్ ఏజెంట్లు దీన్ని అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబాన్ని మ్యాపింగ్ చేయడం, కొత్త ఓటర్ల గుర్తింపు, మారిన ఓటర్ల వివరాల సవరణ, అనుమానాస్పద నమోదుల పరిశీలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో సార్ పేరుతో ఓటర్ల జాబితాల్లో జరుగుతున్న మార్పులను గమనించాలని, తెలంగాణలో ఇలాంటి పరిస్థితులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఓటు చోరీ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాడుతున్నారని పేర్కొన్నారు. "మన ఓటును మనమే కాపాడుకోవాలి. ప్రతి బిఎల్ఏలు ఒక సైనికుడిలా పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. బూత్ లెవల్ ఏజెంట్లు, బిఎల్ ఓలతో కలిసి వచ్చే మూడు నెలలు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, ఓటర్ల జాబితానే ఎన్నికల్లో గెలుపుకు తొలి అడుగు అని అన్నారు. ఇప్పటికే డివిజన్‌ల వారీగా ఇన్‌చార్జిలను నియమించామని, రేపటి నుంచి బూత్ స్థాయి కన్వీనర్లు, ఏజెంట్లు, ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రూపొందించిన "బూత్ లెవల్ ఏజెంట్స్ సంక్షిప్త సమాచారం హ్యాండ్‌బుక్"ను ఆవిష్కరించి బిఎల్ఏలు, డివిజన్ ఇన్‌చార్జ్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ బియ్యం వెరైటీలు ఇవే.. ఎంతో రుచికరం, ఆరోగ్యకరం..

భారతీయుల ఆహార సంస్కృతిలో బియ్యానికి ప్రత్యేక స్థానం ఉంది. బియ్యంతో వండిన అన్నాన్ని చాలా మంది ఆహారంగా తీసుకుంటూ ఉంటారు. అయితే ప్రస్తుతం ఎక్కువమంది బాస్మతి లేదా పాలిష్ చేసిన తెల్ల బియ్యాన్నే ప్రధానంగా ఉపయోగిస్తున్నారు. కానీ శతాబ్దాల క్రితమే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో వేల సంఖ్యలో స్వదేశీ బియ్యం రకాలు సాగు చేయబడేవి. వీటిలో కొన్ని సహజ సువాసనతో, మరికొన్ని ఎరుపు లేదా నలుపు రంగులతో ప్రత్యేకతను సంపాదించాయి. రుచులు, వాసనలు, పోషక విలువలు ఒక్కో రకానికి ఒక్కో విధంగా ఉండటం వీటి ప్రత్యేకత. వివిధ రాష్ట్రాల్లో పండే స్వదేశీ బియ్యం రకాల గురించి నిపుణులు వివరిస్తున్నారు. అస్సాంలో ప్రసిద్ధి చెందిన జోహా బియ్యం చిన్నగా, గుండ్రంగా ఉండే గింజలతో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఇది ఉడుకుతున్నప్పుడు ఇల్లంతా తీయని పూల వాసనలా పరిమళిస్తుంది. వండిన తర్వాత మెత్తగా ఉండే ఈ బియ్యం అతుక్కుపోకుండా ఉంటుంది. పులావ్, పండుగల భోజనాలు, ఖీర్ వంటి తీపి వంటకాల్లో దీనిని విరివిగా ఉపయోగిస్తారు. అస్సాంలో శతాబ్దాలుగా సాగు చేస్తున్న ఈ బియ్యానికి జీఐ ట్యాగ్ కూడా లభించింది.

## పశ్చిమ బెంగాల్, మణిపూర్..

పశ్చిమ బెంగాల్‌కు చెందిన గోబిందోభోగ్ బియ్యం అక్కడి సంప్రదాయాలతో ముడిపడి ఉంది. చిన్న తెల్లని గింజలతో ఉండే ఈ బియ్యం వెన్నలాంటి మృదువైన వాసనను ఇస్తుంది. ఖిచిడి, పాయేష్, పులావ్ వంటి బెంగాలీ వంటకాల్లో దీన్ని ప్రధానంగా ఉపయోగిస్తారు. ముఖ్యంగా దుర్గాపూజ సమయంలో ఈ బియ్యం లేకుండా సంప్రదాయ వంటలు పూర్తి కావని భావిస్తారు.



2017లో ఈ బియ్యానికి జీఐ గుర్తింపు లభించింది. అలాగే మణిపూర్‌కు చెందిన చక్-హావో అనే నల్ల బియ్యం దేశంలో అత్యంత ప్రత్యేకమైన రకాలలో ఒకటి. వండకముందు నల్లగా కనిపించే గింజలు ఉడికిన తర్వాత గాఢ ఊదా రంగులోకి మారుతాయి. కొద్దిగా తీయని, నట్స్ రుచిని కలిగిన ఈ బియ్యం పురాతన కాలంలో రాజవంశీయులకే పరిమితమై ఉండేదని చెబుతారు. చక్-హావో ఖీర్ ఈ బియ్యంతో చేసే ప్రసిద్ధ వంటకం. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టేవారు కూడా దీనిని ఇష్టపడుతున్నారు.

## తమిళనాడు, ఉత్తర ప్రదేశ్..

తమిళనాడులో ప్రసిద్ధి చెందిన మప్పిళ్లై సంబా ఎర్ర బియ్యం వెనుక ఆసక్తికరమైన చరిత్ర ఉంది. వరుడి బియ్యం అని అర్థమయ్యే ఈ రకం శక్తి, స్టామినా పెంచుతుందని నమ్మకం. గట్టిగా ఉండే ఈ బియ్యాన్ని దోశలు, ఇడ్లీలు, గంజి వంటి సంప్రదాయ వంటల్లో ఉపయోగిస్తారు. ఒకప్పుడు కనుమరుగవుతున్న ఈ రకం ఇప్పుడు ఆరోగ్యకరమైన ధాన్యాలపై పెరుగుతున్న ఆసక్తితో మళ్లీ ప్రాచుర్యం పొందుతోంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన కాలానమక్ బియ్యానికి బౌద్ధకాలం నాటి చరిత్ర ఉందని చెబుతారు. దీని పేరుకు కారణం గింజలపై ఉండే నలుపు రంగు పొట్టు. ఉడికినప్పుడు పాప్‌కార్న్ వాసనలా ప్రత్యేకమైన పరిమళం వస్తుంది. కొద్దిగా తీపి రుచితో ఉండే ఈ బియ్యం పులావ్ వంటి వంటకాలకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. సాగు తగ్గిపోవడంతో అంతరించిపోతున్న ఈ రకానికి ప్రభుత్వం జీఐ ట్యాగ్ ఇచ్చి ప్రోత్సాహం కల్పించింది.

## కేరళ, మహారాష్ట్ర..

కేరళలోని నజావర బియ్యం ఆయుర్వేదంలో ప్రత్యేక స్థానం సంపాదించింది. ఎర్రని గింజలతో ఉండే ఈ బియ్యం సాధారణ బియ్యంతో పోలిస్తే కొద్దిగా చేదు, మట్టి వాసన కలిగిన రుచిని ఇస్తుంది. ఆరోగ్య ప్రయోజనాల కోసం దీన్ని ఆయుర్వేద గంజి, ప్రత్యేక ఆహారాల్లో ఉపయోగిస్తారు. మధుమేహం, ఎముకల బలహీనత వంటి సమస్యల్లో ఇది ఉపయోగకరమని భావిస్తారు. మహారాష్ట్రకు చెందిన అంబెమోహర్ బియ్యం మామిడి పూల పరిమళాన్ని సూచిస్తుంది. వండినప్పుడు వచ్చే సువాసన మామిడి పూల వాసనను తలపిస్తుంది. మసాలే భాత్ వంటి మహారాష్ట్ర సంప్రదాయ వంటల్లో దీనిని ఎక్కువగా ఉపయోగిస్తారు. జీఐ ట్యాగ్ పొందిన ఈ బియ్యం అక్కడి ప్రజలకు ఎంతో ప్రీతిపాత్రమైనది. తమిళనాడులో ప్రసిద్ధి చెందిన కావుని బియ్యం కూడా ఒకప్పుడు రాజ కుటుంబాలకు మాత్రమే పరిమితమై ఉండేదని చెబుతారు. నల్లని రంగు, తీయని నట్స్ రుచి, నమిలే గుణం దీనికి ప్రత్యేకత. బెల్లం, కొబ్బరితో చేసే కావుని అరిసి స్వీట్ అనే తీపి వంటకం ఎంతో ప్రసిద్ధి చెందింది. సాధారణ బియ్యంలా తేలికగా కాకుండా గట్టిగా ఉండే ఈ బియ్యం ప్రత్యేక అనుభూతిని ఇస్తుంది. దేశంలోని ఈ స్వదేశీ బియ్యం రకాలు కేవలం ఆహారం మాత్రమే కాదు, ప్రాంతీయ సంస్కృతి, సంప్రదాయం, ఆరోగ్య జ్ఞానానికి కూడా ప్రతీకలుగా నిలుస్తున్నాయి.

# ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఇష్టపడే పానీయం టీ.. అసలు ఎక్కడ ఎవరు తయారు చేశారు..



ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది రోజును ఒక కప్పు టీతో ప్రారంభిస్తారు. భారతీయుల జీవితంలో చాయ్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ఉదయం నిద్రలేచింది మొదలు సాయంత్రపు చిట్‌చాట్‌ల వరకు టీ దైనందిన జీవితంలో భాగమైపోయింది. అయితే ఇప్పుడు భారతీయుల అభిమాన పానీయంగా మారిన టీ అసలు పుట్టింది మాత్రం భారత్‌లో కాదు. వేల సంవత్సరాల క్రితమే చైనాలో టీ చరిత్ర ప్రారంభమైంది. టీ ఆవిష్కరణకు సంబంధించిన కథ దాదాపు 5 వేల సంవత్సరాల క్రితం చైనాలోని యున్నాన్ ప్రాంతంతో ముడిపడి ఉంది. చారిత్రక కథనాల ప్రకారం చైనా చక్రవర్తి షెన్ నాంగ్ ఒక చెట్టు కింద కూర్చుని ఉండగా పక్కనే నీరు మరుగుతుండేది. ఆ సమయంలో చెట్టు ఆకులు కొన్ని ఆ వేడి నీటిలో పడిపోయాయి. ఆ నీటిని రుచి చూసిన చక్రవర్తి దాని ప్రత్యేక రుచి, ఉల్లాసాన్ని చూసి ఆశ్చర్యపోయాడట. దాన్నే ప్రపంచంలో తొలి టీ కప్పుగా భావిస్తారు.

## చైనాలో అలాగే తాగుతారు..

తర్వాత అనేక శతాబ్దాల పాటు చైనాలో టీని కేవలం పానీయంగా మాత్రమే కాకుండా ఔషధంగా కూడా భావించేవారు. టీ తాగితే మెదడు చురుకుగా పనిచేస్తుందని, జీర్ణక్రియ మెరుగుపడుతుందని, శరీరానికి శక్తి వస్తుందని అక్కడి ప్రజలు నమ్మేవారు. క్రమంగా టీ వారి దైనందిన జీవితంలో భాగమై, ఆ తర్వాత ప్రత్యేక కళారూపంగా కూడా మారింది. చైనాలో సాధారణంగా టీని పాలు, చక్కెర లేకుండా స్వచ్ఛమైన రూపంలోనే తాగుతారు. అలా తాగితే టీ ఆకుల సహజ రుచి పూర్తిగా ఆస్వాదించవచ్చని భావిస్తారు. చైనా వ్యాపారుల ద్వారా టీ యూరప్‌కు చేరింది. 17వ శతాబ్దానికి బ్రిటిష్ ప్రజలు టీకి బాగా అలవాటు పడ్డారు. అయితే టీ వ్యాపారంపై పూర్తిగా చైనాకే ఆధిపత్యం ఉండటంతో బ్రిటన్ కొత్త మార్గాలను వెతకడం ప్రారంభించింది. అదే సమయంలో భారత్‌లో టీ సాగు ప్రారంభమైంది.

## 20వ శతాబ్దంలో భారత్‌లోకి..

మొదట బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ చైనా టీ విత్తనాలను భారత్‌లో నాటే ప్రయత్నం చేసింది. కానీ అసలు మలుపు అస్సాంలో సహజంగా పెరుగుతున్న అడవి టీ మొక్కలను గుర్తించిన తర్వాత వచ్చింది. ఈ టీ రకం చైనా టీ మొక్కలకంటే భిన్నంగా ఉండేది. దీని ఆకులు పెద్దగా ఉండటంతో పాటు చక్కని రుచిని ఇస్తుండేవి. బ్లాక్ టీ తయారికి ఇది ఎంతో అనుకూలంగా మారింది. ఆ తర్వాత అస్సాం, డార్జిలింగ్, నీలగిరి వంటి ప్రాంతాల్లో భారీ స్థాయిలో టీ తోటలు ఏర్పడ్డాయి. అయితే ప్రారంభంలో భారత్‌లో పండించిన టీ ఆకులను ఎక్కువగా విదేశాలకు ఎగుమతి చేసేవారు. భారతీయులు అప్పట్లో పెద్దగా టీ తాగేవారు కాదు. 20వ శతాబ్దంలో జరిగిన ప్రచార కార్యక్రమాల తర్వాతే టీ భారతీయ ఇళ్లలో సాధారణ పానీయంగా మారింది. టీని భారత్ పూర్తిగా కొత్త రూపంలో మార్చింది. చైనాలో స్వచ్ఛమైన టీకి ప్రాధాన్యం ఇస్తే, భారతీయులు అందులో పాలు, చక్కెర, అల్లం, యాలకులు, లవంగాలు వంటి మసాలాలు కలిపారు. అలా మసాలా చాయ్ అనే ప్రత్యేక రుచికరమైన పానీయం రూపుదిద్దుకుంది.


## భిన్న రకాల రుచులు..

చైనా టీ సాధారణంగా మృదువైన, సున్నితమైన రుచితో ఉండి నెమ్మదిగా ఆస్వాదించేందుకు అనుకూలంగా ఉంటుంది. భారతీయ టీ మాత్రం ఘాటుగా, బలమైన రుచితో వెంటనే ఉత్సాహాన్ని ఇచ్చేలా ఉంటుంది. టీ తాగే విధానంలో కూడా రెండు దేశాల మధ్య తేడా కనిపిస్తుంది. చైనాలో టీ తాగడం ప్రశాంతత, ధ్యానంతో ముడిపడి ఉంటే, భారత్‌లో టీ అనేది సంభాషణలతో ముడిపడి ఉంటుంది. కుటుంబ చర్చలు, ఆఫీస్ విరామాలు, రైలు ప్రయాణాలు, స్నేహితుల కబుర్లు అన్నింటిలోనూ చాయ్ ప్రత్యేక భాగంగా మారిపోయింది. టీ చైనాలో పుట్టినా, దానికి కొత్త వ్యక్తిత్వాన్ని ఇచ్చింది మాత్రం భారత్ అనే చెప్పాలి. వేల సంవత్సరాల క్రితం చైనా పర్వతాల్లో ప్రారంభమైన ఈ ప్రయాణం నేడు భారతీయుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది.

# చర్మం, గోర్ల సమస్యలకు అనేక కారణాలు ఉంటాయి.. అందరూ అవగాహన కలిగి ఉండాల్సిందే..

చర్మం పొడిబారడం, గోర్లు త్వరగా విరిగిపోవడం వంటి సమస్యలను చాలా మంది సాధారణ సౌందర్య సమస్యలుగా తీసుకుంటారు. చలి వాతావరణం, ఎక్కువసార్లు చేతులు కడగడం, వయస్సు పెరగడం లేదా నీరు తక్కువగా తాగడం వల్ల ఇలా జరుగుతుందని భావిస్తారు. అయితే కొన్ని సందర్భాల్లో ఇవి శరీరంలో జరుగుతున్న హార్మోన్ల మార్పులకు సంకేతాలు అయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. చర్మం తేమ, చర్మంలోని ఆయిల్ ఉత్పత్తి, రక్తప్రసరణ, గోర్ల బలం వంటి అనేక అంశాలను హార్మోన్లు నియంత్రిస్తాయి. అందువల్ల హార్మోన్ల అసమతుల్యత వచ్చినప్పుడు దాని ప్రభావం బయటకు కూడా కనిపిస్తుంది.

## థైరాయిడ్ గ్రంథి ప్రభావం..



థైరాయిడ్ గ్రంథి పనితీరు తగ్గిపోవడం వల్ల వచ్చే హైపోథైరాయిడిజం ఈ సమస్యలకు ప్రధాన కారణాల్లో ఒకటిగా భావిస్తున్నారు. థైరాయిడ్ హార్మోన్లు తగ్గిపోతే శరీరంలోని సహజ ప్రక్రియలు మందగిస్తాయి. దీని ప్రభావంగా చర్మం పొడిగా, గరుకుగా, పొలుసులా మారుతుంది. గోర్లు పలుచగా మారి సులభంగా విరిగిపోతాయి. అలసట, అకస్మాత్తుగా బరువు పెరగడం, మలబద్ధకం, జుట్టు రాలడం, ముఖం ఉబ్బినట్టుగా కనిపించడం, చలికి ఎక్కువగా ఇబ్బంది పడటం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఇవి నెమ్మదిగా అభివృద్ధి చెందడం వల్ల చాలామంది మొదట్లో గుర్తించలేకపోతారు. గర్భధారణ సమయంలో లేదా మెనోపాజ్ దశలో కూడా హార్మోన్ల మార్పులు చర్మం, గోర్లపై ప్రభావం చూపిస్తుంది. ఈ సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ స్థాయిల్లో మార్పుల వల్ల చర్మ తేమ తగ్గడం, గోర్లు బలహీనపడడం జరుగుతుంది. అయితే చాలా సందర్భాల్లో హార్మోన్లు మళ్లీ సమతుల్యంలోకి వచ్చిన తర్వాత ఈ సమస్యలు తగ్గిపోతాయి.

## పోషకాహార లోపాలు..


హార్మోన్ల సమస్యలతోపాటు పోషకాహార లోపాలు కూడా చర్మం, గోర్ల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. శరీరంలో ఐరన్, విటమిన్ బి12, జింక్ లేదా ప్రోటీన్ లోపం ఉంటే గోర్లు బలహీనపడటం, చర్మం నిర్జీవంగా మారటం జరుగుతాయి. ముఖ్యంగా పరిమిత ఆహారం తీసుకునే వారు లేదా సరైన ఆహారపు అలవాట్లు లేని వారిలో ఈ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. జీవనశైలి, పర్యావరణ పరిస్థితులు కూడా ప్రభావం చూపుతాయి. గట్టిగా ఉండే సబ్బులు, శానిటైజర్లు, డిటర్జెంట్లు ఎక్కువగా వాడటం, ఎక్కువసేపు నీటిలో పని చేయడం, డీహైడ్రేషన్, ఎగ్జిమా, సోరియాసిస్ వంటి చర్మవ్యాధులు చర్మ రక్షణ పొరను దెబ్బతీసి గోర్లను బలహీనపరుస్తాయి. ఎయిర్ కండిషనర్లు, వేడి నీటితో స్నానం, పొడి వాతావరణం సమస్యను మరింత పెంచుతాయి. చర్మం పొడిబారడం, గోర్లు విరిగిపోవడం వంటి లక్షణాలు ఎక్కువకాలం కొనసాగితే లేదా జుట్టు రాలడం, అలసట, నెలసరి సమస్యలు, బరువు మార్పులు, మూడ్ స్వింగ్స్ వంటి ఇతర లక్షణాలు కూడా కనిపిస్తే వైద్యులను సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. థైరాయిడ్ పరీక్షలు, ఐరన్ స్థాయిలు, విటమిన్ పరీక్షలు, హార్మోన్ టెస్టులు చేయించుకోవడం ద్వారా అసలు కారణాన్ని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది.

## రోజువారీ జాగ్రత్తలు..

రోజువారీ జాగ్రత్తలు కూడా చర్మం, గోర్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. సెరమైడ్ ఆధారిత మాయిశ్చరైజర్లు వాడటం, తగినంత నీరు తాగటం, ప్రోటీన్ ఎక్కువగా ఉండే సమతుల ఆహారం తీసుకోవడం, చేతులను రసాయనాల నుంచి రక్షించుకోవడం, గోర్లకు అధిక ఒత్తిడి రాకుండా చూసుకోవడం వంటి అలవాట్లు ప్రయోజనకరంగా ఉంటాయి. ఆరోగ్యవంతమైన చర్మం, బలమైన గోర్లు కేవలం అందానికి సంబంధించినవి మాత్రమే కాకుండా శరీరంలోని అంతర్గత ఆరోగ్య పరిస్థితులను ప్రతిబింబించే సూచికలుగా కూడా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# క్యాన్సర్ అంతానికి నాంది.. సార్వజనీన వ్యూహాన్ని సిద్ధం చేసిన ఫ్లోరిడా వర్సిటీ పరిశోధకులు!

**న్యూఢిల్లీ : క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన అభివృద్ధి ఎంత జరుగుతున్నప్పటికీ, ఏటా లక్షలాది కొత్త కేసులు నమోదవుతున్నాయి. శాస్త్రవేత్తలు ఓ సార్వజనీన వ్యూహం కోసం ప్రయత్నిస్తున్నారు. ఫ్లోరిడా విశ్వవిద్యాలయ పరిశోధకులు నిర్వహించిన అధ్యయనం భరోసానిచ్చే అవకాశం కనిపిస్తున్నది. పరిశోధకులు డాక్టర్ ఎలియాస్ సాయౌర్, డాక్టర్ డువానే మిషెల్ నిర్వహించిన అధ్యయనంలో, ఒక కణితి రకాన్ని లక్ష్యంగా చేసుకోకుండా మెసెంజర్ ఆర్ఎన్ఏ ను ఏ విధంగా నియంత్రించాలో**





**తెలుసుకున్నారు. ఇది ఒరిజినల్ ట్యూమర్ సైట్‌కు అతీతంగా విస్తరిస్తుంది. ఎలుకలపై చేసిన ప్రయోగాలను బట్టి రోగ నిరోధక వ్యవస్థ కొత్త ట్యూమర్ స్పెసిఫిక్ మార్కర్స్‌ను చికిత్స కొనసాగుతున్న కొద్దీ సమగ్రంగా గుర్తించడం నేర్చుకున్నట్లు స్పష్టమవుతున్నది. ఈ విధంగా యాంటీజెన్ రికగ్నిషన్ వ్యాపించడం దీర్ఘకాలంలో క్యాన్సర్ నియంత్రణకు చాలా ముఖ్యం. కణుతులు చికిత్సను నిరోధించడానికి జన్యుపరమైన పరివర్తనలు ఒకటే కారణం కాదని, లోపించిన డ్యామేజ్-రెస్పాన్స్ సిగ్నల్‌కు కూడా సంబంధం ఉంటుందని వెల్లడైంది. దీనిని ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్ పునరుద్ధరించగలదని తెలిసింది. ప్రారంభంలో కణాల నుంచి ప్రొటీన్లు విడుదలయ్యే ఇంటర్‌ఫెరాన్ చర్యలను పునరుద్ధరించడం ద్వారా, రోగనిరోధక చెక్‌పాయింట్ డ్రగ్స్ అంతకుముందు పైకి కనిపించకుండా దాక్కున్న క్యాన్సర్ సెల్స్‌ను చూసి, దాడి చేయడంలో మెరుగ్గా పని చేస్తాయి. ప్రతి రకం క్యాన్సర్‌కు ప్రత్యేకంగా వ్యాక్సిన్‌ను డిజైన్ చేయవలసిన అవసరం లేకుండా అన్నీ క్యాన్సర్లకు ఉపయోగపడే విధంగా జనరలైజ్డ్ ఎంఆర్ఎన్ఏ ఫార్ములేషన్‌ను స్టాండర్డ్ ఇమ్యునోథెరపీస్‌కు జోడించవచ్చునని పరిశోధకులు చెప్పారు.**

# ఉచితంగా ఏఐ సర్వీసులు ఇస్తే లాభమేంటి?

భారతదేశ సాంకేతిక పర్యావరణ వ్యవస్థలో ఉచితంగా ఏఐ (కృత్రిమ మేధస్సు) సేవలు అందుబాటులో ఉండటం అనేది రెండు వైపులా పదునున్న కత్తితో సమానమని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు ఇది వినియోగదారులకు, సాంకేతిక అభివృద్ధికి గొప్ప అవకాశాలను అందిస్తుంది. మరోవైపు, దేశీయ జనరేటివ్ ఏఐ ఆవిష్కరణ, స్థానిక డెవలపర్‌ల దీర్ఘకాలిక పోటీతత్వానికి ఇది తీవ్రమైన సవాళ్లను సృష్టిస్తుంది.

## ఉచిత ఏఐ సర్వీసులు



ఖర్చు లేకుండా ఏఐ సాధనాలను ఉపయోగించే అవకాశం లభించడం వల్ల సామాన్య ప్రజలకు కూడా అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి వస్తుంది. చిన్న వ్యాపారాలు, విద్యార్థులు, కంటెంట్ సృష్టికర్తలు తమ పనులను మెరుగుపరచుకోవడానికి, సృజనాత్మకతను పెంచుకోవడానికి దీనిని ఉపయోగించుకుంటున్నారు. ఉచిత ప్లాట్‌ఫామ్‌లు విద్యార్థులకు, ఔత్సాహిక డెవలపర్‌లకు ఏఐ మోడల్‌లతో ప్రయోగాలు చేయడానికి, నేర్చుకోవడానికి, కొత్త పరిష్కారాలను ఆవిష్కరించడానికి ఒక పరీక్షా వేదికలా పనిచేస్తున్నాయి. ఉదాహరణకు, ఉచిత జనరేటివ్ ఏఐ టూల్స్ ద్వారా నివేదికలు రాయడం, ఈమెయిల్‌లకు సమాధానాలు ఇవ్వడం లేదా కోడింగ్‌లో సహాయం పొందడం వంటివి పనిలో వేగం, సామర్థ్యాన్ని పెంచుతాయి.

## లాభాలు ఉన్నప్పటికీ..

ఉచిత సేవలను ఉపయోగించేటప్పుడు వినియోగదారులు తమ వ్యక్తిగత, వృత్తిపరమైన డేటాను ఆయా కంపెనీలకు తెలియకుండానే ఏఐకి ఇస్తున్నారు. ఈ డేటాను ఏఐ మోడల్ శిక్షణకు లేదా ఇతర వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగించవచ్చు. ఉచిత సంస్కరణలు తరచుగా పరిమిత ఫీచర్‌లు, తక్కువ వేగాన్ని కలిగి ఉంటాయి. క్లిష్టమైన పనులకు లేదా మెరుగైన ఫలితాల కోసం వినియోగదారులు తరచుగా పెయిడ్ (చెల్లింపు) సేవలకు మారవలసి వస్తుంది. ఉచితంగా లభించే కొన్ని ఏఐ మోడళ్లు ట్రెయినింగ్ డేటాలోని అంశాలను కూడా యూజర్లకు అందించే అవకాశం ఉంది. దీని వల్ల వినియోగదారులు తప్పుడు ఫలితాలను పొందవచ్చు.

## కంపెనీలపై ప్రభావం

భారతదేశంలో కొత్తగా జనరేటివ్ ఏఐ మోడళ్లను లేదా ఉత్పత్తులను సృష్టిస్తున్న స్థానిక స్టార్టప్‌లు, డెవలపర్‌లకు ఇది సవాలుగా మారవచ్చు. గ్లోబల్ టెక్ దిగ్గజాలు (ఉదాహరణకు మైక్రోసాఫ్ట్, గూగుల్) తమ ఏఐ సేవలను ఉచితంగా లేదా చాలా తక్కువ ధరకు అందించినప్పుడు స్థానిక స్టార్టప్‌లు తమ సర్వీసులకు ధర నిర్ణయించలేవు. అధిక పెట్టుబడి, వనరులు, మెరుగైన మోడళ్లను కలిగి ఉన్న అంతర్జాతీయ సంస్థలతో పోటీపడటం అసాధ్యం. కొత్త కంపెనీ ఉత్పత్తుల ద్వారా లాభాలు సంపాదించడం కష్టమని పెట్టుబడిదారులు గ్రహించినప్పుడు స్థానిక ఏఐ స్టార్టప్‌లకు నిధులు సమకూర్చడం తగ్గిపోతుంది. లాభదాయకత లేకపోవడం వల్ల స్థానిక కంపెనీలు ఆర్ అండ్ డీపై తగినంత పెట్టుబడి పెట్టలేక దేశీయ ఆవిష్కరణకు, ప్రపంచ స్థాయి ఏఐ మోడళ్లను నిర్మించడానికి ఆటంకం ఏర్పడుతుంది.

## ఏఐ సేవలు వాడేటప్పుడు యూజర్లు అనుసరించాల్సినవి..

ఉచిత ఏఐ సాధనాలు తరచుగా వినియోగదారుల డేటాను శిక్షణ కోసం లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగిస్తాయి. కాబట్టి బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, సున్నితమైన వ్యక్తిగత లేదా వృత్తిపరమైన సమాచారం వంటి అత్యంత గోప్యమైన డేటాను ఎప్పుడూ ఏఐ సిస్టమ్‌లలో నమోదు చేయకూడదు. ఏఐ సేవలను ఉపయోగించే ముందు ఆ టూల్స్ డేటా వినియోగ విధానాలు తెలుసుకోవాలి. వారు మీ డేటాను ఎలా నిల్వ చేస్తారు, ఎక్కడ ఉపయోగిస్తారు, ఎవరితో పంచుకుంటారు అనే దానిపై అవగాహన కలిగి ఉండాలి. కీలకమైన నిర్ణయాలు తీసుకునే ముందు లేదా ముఖ్యమైన పత్రాల్లో ఈ సమాచారాన్ని ఉపయోగించే ముందు ఏఐ డేటాను విశ్వసనీయ మూలాల ద్వారా ధ్రువీకరించాలి.



# రూటు మార్చిన మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా....





తమన్నా భాటియా. ముందు చిన్న హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మిల్కీ బ్యూటీ చాలా తక్కువ టైమ్ లోనే స్టార్ హీరోలందరి సరసన జత కట్టి స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగారు. అయితే గత కొన్నాళ్లుగా తమన్నా బాలీవుడ్ లో బాగా బిజీ అయిపోయిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ బిగ్ బడ్జెట్ సినిమాల్లో ఎక్కువగా ఐటెం సాంగ్స్ చేస్తూ అలరిస్తున్నారు తమన్నా. బాలీవుడ్ బయోపిక్ లో తమన్నా గత కొన్నాళ్లుగా తమన్నాను ఎక్కువగా ఐటెం సాంగ్స్ లోనే ఆడియన్స్ చూస్తూ వచ్చారు. అలాంటి తమన్నా ఇప్పుడు తన రూట్ ను మార్చి ఓ బాలీవుడ్ బయోపిక్ లో కీలక పాత్ర చేస్తున్నారు. లెజెండరీ డైరెక్టర్ వి. శాంతారామ్ జీవిత చరిత్ర ఆధారంగా బాలీవుడ్ లో ఓ సినిమా తెరకెక్కుతుండగా అందులో శాంతారామ్ రెండో భార్య, ఒకప్పటి నటి అయిన జయశ్రీ గద్కర్ పాత్రలో తమన్నా కనిపించనున్నారు. వింటేజ్ వైబ్ ను తీసుకొచ్చిన మిల్కీ బ్యూటీ రీసెంట్ గా మేకర్స్ ఆ సినిమా నుంచి తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేయగా, అందులో తమన్నా వింటేజ్ సెటప్ లో చీర కట్టులో ఎంతో అందంగా మెరిశారు. ఇంకా చెప్పాలంటే తమన్నా ఆ పోస్టర్ లో ఒక వింటేజ్ నటి యొక్క వైబ్ ను తీసుకొచ్చారు. కెరీర్లో ఇప్పటివరకు ఎక్కువగా గ్లామరస్ రోల్స్ చేసిన తమన్నా రీసెంట్ గా ఎక్కువగా ఐటెం సాంగ్స్ చేస్తూ వచ్చి, ఇప్పుడు సడెన్ గా ఓ బయోపిక్ లో కీలక పాత్ర కు ఎంపికవడం విశేషమనే చెప్పాలి. మరి రెగ్యులర్ గా తమన్నాను గ్లామరస్ లుక్స్ లో చూడటం అలవాటు చేసుకున్న ఆడియన్స్ ను తమన్నా ఈ సినిమాతో ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి. అయితే నటిగా తమన్నా ఇప్పటివరకు ఎప్పుడూ ఫెయిలైంది లేదు. తన వద్దకు వచ్చిన పాత్రకు 100% న్యాయం చేసే తమన్నా మరి ఈ బయోపిక్ తో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటారో చూడాలి. అభిజీత్ శిరీష్ దేశ్ పాండే దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.

# దేశీ నైట్స్.. లుక్స్ తో చంపేస్తున్న బాలయ్య బ్యూటీ!



సమయం దొరికితే చాలు వెకేషన్స్ అంటూ ఎంజాయ్ చేస్తున్న హీరోయిన్స్ అటు డే టైం లోనే కాకుండా ఇటు నైట్ టైమ్స్ లో కూడా నగర అందాలను చూస్తూ.. ఆస్వాదిస్తూ గ్లామర్ తో అభిమానులను కూడా అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే బాల్కనీలో పౌర్ణమి వెన్నెలలో చల్లని గాలులకు మరింత హీట్ పుట్టించేలా అందంగా ముస్తాబయి అందరి మనసులు దోచుకుంటోంది ప్రముఖ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్. మెరూన్ రెడ్ కలర్ చీర కట్టి అందాలు ఆరబోస్తూ.. బాల్కనీలో నగర అందాలను ఆస్వాదిస్తూ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. పైగా ఈ ఫోటోలకు దేశీ లుక్స్ అంటూ జోడించిన క్యాప్షన్ విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇక ఈ మధ్యకాలంలో ఎక్కువగా గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రగ్యా జైస్వాల్ మరొకసారి మేడ మీద నుంచి అందాలు ఆరబోయడంతో అభిమానులు ఈమె అందానికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. ప్రగ్యా జైస్వాల్ అందం చూసి అభిమానులు ఒక్కొక్కరు ఒక్కో విధంగా కామెంట్ చేస్తూ ఆమెపై తమ ప్రేమను పంచుకుంటున్నారు. మొత్తానికైతే ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రగ్యా జైస్వాల్ మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జన్మించింది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్ లో చదివింది. అలాగే సింబయాసిస్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న రోజుల్లోనే వివిధ రకాల అందాల పోటీలలో పాల్గొని విజయవంతమైన మోడల్గా ఎదిగింది. కళా, సంస్కృతి రంగంలో ఈమె సాధించిన విజయానికి గానూ 2014 జనవరి 22న సింబయాసిస్ సాంస్కృతిక పురస్కారం కూడా లభించింది. 2008లో సెమినా మిస్ ఇండియా అందాల పోటీల్లో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ ఫ్రెండ్ ఆఫ్ ఎర్త్ టైటిల్స్ ను సొంతం చేసుకుంది . అంతేకాదు డాబర్ వాటిక , మిలీనియం హైపర్ మార్కెట్ ఫర్ దుబాయ్, రిలయన్స్ డిజిటల్ ఎక్స్పిబి వంటి ఎన్నో పాపులర్ బ్రాండ్స్ కి అంబాసిడర్ గా కూడా చేసింది. అలా పాపులారిటీ సొంతం చేసుకున్న ప్రగ్యా జైస్వాల్ తొలిసారి 2014లో తెలుగు, తమిళ్ ద్విభాష చిత్రమైన దేగాలో అవకాశం అందుకుంది. ఆ తర్వాత టిట్టు ఎంబీఏ అనే హిందీ సినిమాతో బాలీవుడ్లోకి అడుగుపెట్టిన ఈమె 2015లో తెలుగులో వచ్చిన మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాతో ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోకపోయినా ఆ తర్వాత క్రిష్ దర్శకత్వంలో వచ్చిన కంచె సినిమాలో నటించింది. ఈ సినిమాతో మంచి పేరు కూడా సొంతం చేసుకుంది. నిజానికి క్రిష్ గతంలో తీసిన గబ్బర్ ఈజ్ బ్యాక్ అనే సినిమాలో పాత్ర కోసం ఆడిషన్ ఇచ్చింది. కానీ ఆ పాత్ర ఆమెకు లభించలేదు. అందుకే క్రిష్ తన తదుపరి చిత్రంలో ఈమెకు అవకాశం కల్పించారు. ఇక అఖండ, డాకు మహారాజ్ సినిమాలతో భారీ పాపులారిటీ అందుకున్న ఈమె.. ఇప్పుడు మళ్లీ స్టార్ హోదాను దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది.

# అంతర్జాతీయ వేదికపై మరోసారి.. అరుదైన ఘనత సాధించిన రష్మిక!



పేరుకే కన్నడ బ్యూటీ.. నేడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. అందం అభినయంతో కాదు నటనతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది ఈ చిన్నది.. నేడు పాన్ ఇండియా స్టార్ హీరోయిన్గా చలామణి అవుతున్న ఈమె.. గత మూడు సంవత్సరాలుగా వరుస చిత్రాలతో.. ఊహించని విజయాలతో.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో స్టార్ హీరోల రికార్డులను కూడా బ్రేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు.

### అంతర్జాతీయ వేదికపై రెండవసారి..

పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, సికందర్ , ది గర్ల్ ఫ్రెండ్, కుబేర ఇలా వరుస పెట్టి సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ వసూలు చేస్తూ.. బాక్సాఫీస్ క్వీన్ గా పేరు సొంతం చేసుకుంది రష్మిక మందన్న . ఇదిలా ఉండగా అటు కెరియర్ పరంగా బిజీగా మారిన ఈమె.. ఇటు వ్యక్తిగతంగా తన ప్రాణ స్నేహితుడైన విజయ్ దేవరకొండ తో ఏడడుగులు కూడా వేసింది. ఇక ఇప్పుడు వివాహితగా మారిన తర్వాత తన భర్త విజయ్ దేవరకొండ తో కలిసి చేస్తున్న తొలి చిత్రం రణబాలి. ఇప్పటికే ఈ సినిమాలోని రాయలసీమ ప్రాంతానికి సంబంధించి షూటింగ్ షెడ్యూల్ ను పూర్తి చేసుకున్నారు. మరొకవైపు మైసా అనే సినిమాలో కూడా నటిస్తోంది రష్మిక . ఇలా కెరియర్ పరంగా వరుస చిత్రాలతో బిజీగా మారిన ఈమె తాజాగా మరోసారి అంతర్జాతీయ వేదికపై కనిపించనుంది. అంతేకాదు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న మొట్టమొదటి భారతీయ సినీ నటిగా పేరు కూడా సొంతం చేసుకుంది రష్మిక.

### ఇండియా స్వీట్ హార్ట్ గా రష్మిక..

పూర్తి వివరాల్లోకి వెళితే.. జపాన్ లోని టోక్యోలో మే 23వ తేదీన జరగనున్న “ క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 2026”లో రష్మిక ప్రజెంటర్ గా వ్యవహరించబోతోంది. ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈమె రెండవసారి కనిపించడం గమనార్హం.. 2024 లోనే ఈమె ఈ అవార్డ్స్ వేడుకల్లో ప్రజెంటర్ గా సందడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకసారి ఈ అవకాశం అందుకోవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ఈ ప్రతిష్టాత్మక వేదికపై వరుసగా రెండుసార్లు అవార్డులు అందజేస్తున్న తొలి భారతీయ నటిగా రష్మిక చరిత్ర సృష్టించింది. పైగా పుష్ప సినిమాతో జపాన్ లో భారీ క్రేజ్ సంపాదించుకున్న ఈమెను క్రంచీరోల్ సంస్థ “ఇండియా స్వీట్ హార్ట్” గా అభివర్ణించింది.

### పుష్ప మూవీ తోనే సాధ్యం..

ఇకపోతే ఈ క్రెడిట్ మొత్తం పుష్ప సినిమాకే లభిస్తుందని అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఎందుకంటే పుష్ప సినిమాలో శ్రీవల్లి పాత్రతో అందరినీ ఆకట్టుకుంది రష్మిక. జపాన్లో ఈ సినిమా విడుదల చేసినప్పుడు శ్రీవల్లి పాత్రకు అక్కడి జపాన్ ఆడియన్స్ ఫిదా అయిపోయారు. ఆమెకు విపరీతమైన ఫాలోయింగ్ కూడా వచ్చేసింది. ఈ నేపథ్యంలోనే అక్కడి సోషల్ మీడియా ఫాలోయింగ్ చూసి నిర్వాహకులు ఈమెను వరుసగా మళ్లీ ఆహ్వానించినట్లు తెలుస్తోంది . ఏది ఏమైనా భారతీయ నటీమణులు ఇలా గ్లోబల్ స్టార్లుగా ఎదుగుతున్నారు అనడానికి రష్మిక మరో ఉదాహరణగా నిలిచింది అని చెప్పవచ్చు. ఇప్పటికే ఆస్కార్ వేదికపై ప్రియాంక చోప్రా రెండవసారి కనిపించి సంచలనం సృష్టించింది.

# సమంత స్టన్నింగ్ లుక్‌కి ఫ్యాషన్ ప్రపంచం ఫిదా!





టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సమంత తాజాగా ఓ స్టన్నింగ్ లుక్‌తో సోషల్ మీడియాను షేక్ చేసింది. జీక్యూ పవర్ లిస్ట్ 2025 ఈవెంట్‌కు హాజరైన సందర్భంలో ఆమె ధరించిన నెట్ డిజైన్ హై స్లిట్ గౌన్ లుక్‌కి నెటిజన్లు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. బ్లాక్ కాంబినేషన్‌లో మెరిసిన ఈ డ్రెస్‌కు మ్యాచింగ్ మేకప్, స్ట్రెయిట్ హెయిర్ స్టైల్ తో తన యాటిట్యూడ్‌ను మరింతగా హైలైట్ చేసింది. ఈ ఫొటోషూట్‌లో సమంత అటిట్యూడ్, కాన్ఫిడెన్స్, స్టైల్ అన్నీ కలిపి ఫ్యాషన్ మ్యాగజైన్ కవర్‌కి సూట్ అయ్యేలా ఉన్నాయి. ఆమె ఈ లుక్‌లో కేవలం గ్లామర్‌తోనే కాదు, తనలో ఉన్న స్ట్రాంగ్ వైబ్ ని చూపించగలిగింది. నెట్ మెష్ డిజైన్‌తో ఉన్న ఈ డ్రస్సుకు స్లిట్ కట్ ఆకర్షణీయంగా ఉండి, సామంత యొక్క బోల్డ్ లుక్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది. ఈ ఫొటోలు చూసిన అభిమానులు “ఈ లుక్‌తోనే మళ్లీ ట్రెండ్ లోకి వచ్చేసింది” అంటూ కామెంట్లు పెడుతున్నారు. కెరీర్ పరంగా చూస్తే... తాజాగా ఆమె ‘బంగారం’ అనే సినిమాలో నటిస్తోంది. ఇది ఆమె కామ్‌బ్యాక్ మూవీగా ట్రీట్ అవుతోంది. అంతేకాదు, ఓ ఇంటర్నేషనల్ వెబ్ సిరీస్ అయిన ‘రక్త బ్రహ్మాండ’లో కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఇటీవల మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడిన సామ్ కొంతకాలం విరామం తీసుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టింది. తన ఫిట్‌నెస్ ప్రయాణంలో భాగంగా వ్యాయామం, ధ్యానం, వైద్య చికిత్సలను పక్కాగా అనుసరిస్తూ, ఇప్పుడు మళ్లీ షూటింగ్‌కి సిద్ధమవుతోంది. “ఆరోగ్యం కోల్పోయినప్పుడే మన అసలు బలాన్ని గుర్తించగలం” అంటూ గతంలో చెప్పిన సామ్ ఇప్పుడు మళ్లీ తన పని పట్ల కమిట్‌మెంట్ చూపిస్తూ, అన్ని ఫ్రంట్‌లలో ముందుకు వెళ్తోంది. ఈ తాజా లుక్‌ద్వారా ఆమె ఇప్పటికీ ఫ్యాషన్ ఐకాన్‌గా నిలిచినట్టు మరోసారి ప్రూవ్ చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫొటోలు ఇప్పటికే లక్షల్లో లైక్స్ సంపాదించాయి. కామెంట్లలో అభిమానులు ఆమె స్టైల్, గ్లామర్, గ్రేస్‌పై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు.

# నభా నటేష్ అందాల తుఫాన్.. ఈసారి హాట్‌నెస్ పీక్‌లో!



తెలుగు తెరపై తనదైన ముద్ర వేసిన అందాల భామ నభా నటేష్, తాజాగా సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది. బ్లాక్ కలర్ శారీలో తన హాట్ అందాలను ఆరబోస్తూ ఆమె ఇచ్చిన స్టిల్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. కొన్ని రోజుల తర్వాత రీ-ఎంట్రీ ఇచ్చిన ఈ ‘ఇస్మార్ట్’ పిల్లా, వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండటమే కాకుండా.. గ్లామర్ డోస్ పెంచి అభిమానుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. అసలు ఆ ఫోటోల విశేషాలేంటో చూద్దాం.

### బ్లాక్ శారీలో నభా మెరుపులు.. వైరల్ అవుతున్న ఫోటోలు:

నభా నటేష్ అంటేనే ఒక ఎనర్జీ. సినిమాల్లోనే కాదు, సోషల్ మీడియాలో కూడా ఆమె చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ కలర్ శారీలో అదిరిపోయే ఫోటోషూట్ చేసింది. తన నడుము ఒంపులు, ఎద అందాలు హైలెట్ అయ్యేలా ఆమె ఇచ్చిన బోల్డ్ స్టిల్స్ చూసి నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. “బ్లాక్ బ్యూటీ అంటే నీవే నభా” అంటూ కామెంట్స్ సెక్షన్‌ను నింపేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.

### నన్ను దోచుకుందువటే నుండి ఇస్మార్ట్ శంకర్ వరకు:

కన్నడ సోయగం అయిన నభా, 2018లో ‘నన్ను దోచుకుందువటే’ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ‘ఇస్మార్ట్ శంకర్’ ఆమె దశను మార్చేసింది. ఆ సినిమాలో తెలంగాణ యాసలో మాట్లాడుతూ, మాస్ లుక్‌లో నభా చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఇక ఆ ఒక్క సినిమాతో ఓవర్‌నైట్ స్టార్ అయిపోయిన ఈ బ్యూటీ, వరుసగా క్రేజీ ఆఫర్లను దక్కించుకుని తెలుగు ప్రేక్షకుల ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయింది.

### ప్రమాదం నుంచి కోలుకుని.. అదిరిపోయే రీ-ఎంట్రీ:


కెరీర్ ఫుల్ స్వింగ్‌లో ఉన్న సమయంలోనే నభాకు ఒక చిన్న యాక్సిడెంట్ జరిగింది. దీనివల్ల ఆమె కొంతకాలం పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చి బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. ఆ గ్యాప్ తర్వాత మళ్ళీ ఫుల్ ఎనర్జీతో రీ-ఎంట్రీ ఇచ్చింది. ఇక ఇటీవల ప్రియదర్శి సరసన ‘డార్లింగ్’ చిత్రంతో పలకరించినప్పటికీ, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిలబడలేకపోయింది. అయినప్పటికీ నభా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు భారీ ప్రాజెక్టులు ఉండటం విశేషం.

### స్వయంభు, నాగబంధంతో మళ్ళీ ఫామ్‌లోకి:



ప్రస్తుతం నభా నటేష్ ‘స్వయంభు’, ‘నాగబంధం’ మరియు ‘ట్రైసన్ నాయుడు’ వంటి విభిన్నమైన చిత్రాల్లో నటిస్తోంది. ఈ సినిమాలు ఆమె కెరీర్‌కు చాలా కీలకం కానున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్ డ్రామాగా వస్తున్న స్వయంభుపై భారీ అంచనాలు ఉన్నాయి.ఇక ఈ సినిమాల్లో కనీసం రెండు హిట్టయినా నభా రేంజ్ మళ్ళీ టాప్ ప్లేస్‌కు వెళ్లడం ఖాయం. అటు గ్లామర్ పరంగా, ఇటు నటన పరంగా తనను తాను నిరూపించుకోవడానికి నభా గట్టిగానే ప్రయత్నిస్తోంది.

### ముగింపు: ఇస్మార్ట్ పిల్లా ఈజ్ బ్యాక్:



యాక్సిడెంట్ వంటి కష్టాలను దాటుకుని మళ్ళీ వెండితెరపై మెరవడానికి నభా చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తన గ్లామర్‌తో కుర్రాళ్ల మనసు గెలుచుకుంటూనే, మరోవైపు వైవిధ్యమైన పాత్రలతో మెప్పించడానికి సిద్ధమవుతోంది. మరి రాబోయే సినిమాలతో ఈ అందాల భామ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో వేచి చూడాలి. ఏది ఏమైనా, తన హాట్ ఫోటోలతో నభా మరోసారి సోషల్ మీడియా క్వీన్ అని నిరూపించుకుంది.